శనివారం
గత వారంలో వెలిచిన పుస్తకాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam


25-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 174 పేజీలు: 10+4 వెల: 6.50



ముంబయి పేలుళ్ల కేసుపై సుప్రీం స్టే

లోయలో పడిన బస్సు: ఏడుగురి మృతి

5లో

గురువారం లండన్‌లో బ్రిటన్ ప్రధాని కీర్‌స్టార్మర్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

**ఉభయ దేశాల మధ్య ఐదేళ్లలో 120 బిలియన్ డాలర్ల వాణిజ్యం**

**సుంకాల తగ్గింపుతో చౌకగా వివిధ వస్తువులు**

**వస్త్రాలు, తోలు, రత్నాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ వస్తువుల ధరలు బాగా తగ్గే అవకాశం**

**లండన్,జూలై 24:** భారత్‌బ్రిటన్‌లమధ్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వల్ల ఇరుదేశాలకు పరస్పరం ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా ఇరుదేశాల ఎగుమతులు, దిగుమతులపై భారీగా విధిస్తున్న సుంకాలను తొలగించడం లేదా తగ్గించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంవల్ల యుకెలో భారతీయ ఉత్పత్తులు, భారత్‌లో యూకే ఉత్పత్తులు చౌక ధరకు లభించే అవకాశం ఏర్పడుతుంది. అందుకే 2030 నాటికి ఇరుదేశాలు తమ వాణిజ్యాన్ని 120 బిలియన్ యూఎస్ డాలర్లమేర పెంచుకోవాలని కోరుకుంటున్నాయి. ఈ డీల్ వల్ల భారత్ నుంచి యుకెకు జరిగే దాదాపు 99 శాతం ఎగుమతులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం జరుగుతుంది. దీని వల్ల భారత్‌కు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యగా వస్త్రాలు, తోలు, పాదరక్షలు, క్రీడా వస్తువులు, బొమ్మలు, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ వస్తువులు, ఆటో విడిభాగాలు, ఇంజిన్లు, సేంద్రీయ రసాయ >>2

# రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు

## ప్రాజెక్టులు ప్రారంభమైతే లక్ష ఉద్యోగాలు

### ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి కేబినెట్ ఆమోదం

### 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటు

### విశాఖలో సిఫి భారీ డేటా సెంటర్

### పరదేశిపాలెంలో సిఫికి 50 ఎకరాలు కేటాయింపు

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం



గురువారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు, మంత్రులు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి జగన్,వైఎస్సార్సీ నేతలు ఎన్ని అడ్డంకులు పెట్టినా పెట్టుబడులు రాకుండా అడ్డుకోలేక పోయారని సిఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సిఎం చర్చించారు.వాటితో పాటు తన సింగపూర్ పర్యాటనంశాల గురించి మాట్లాడారు. మంత్రి మండలి భేటీలో దగ్గరదగ్గర 50 వరకు అజెండా అంశాలపై చర్చించారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఎక్కువ పెట్టుబడులు వచ్చేలాచూడాలని సిఎం చంద్రబాబు సూచించారు. తిరుపతి తొక్కిసలాట ఘటనలో విశ్రాంత న్యాయ మూర్తి నివేదిక ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. నాలా ఫీజు అంశంపైనా చర్చించారు. రెవెన్యూతో పాటు పంచాయతీ శాఖ అంశాలు నాలాతో ముడిపడి ఉండటంతో వచ్చే కేబినెట్‌లో మరోసారి చర్చించాలని నిర్ణయించారు. ఎపిలో మొత్తం రూ.70 వేల కోట్లు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో, లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సిఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటి, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సిఎం చంద్రబాబు. క్వాంటం వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని, దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తోసంబంధాలపై సిఎం >>2

# ఏవియేషన్ హబ్‌గా ఎపి

## రూ. 600 కోట్లు పెట్టుబడులకు 'స్కైబర్డ్' సుముఖత

## హెలీటాక్సీ సంస్థ నుంచి రూ. 210 కోట్ల పెట్టుబడులు: మంత్రి జనార్దన్ రెడ్డి



**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాబోయే రోజుల్లో 'ఏవియేషన్ హాబ్' గా మారబోతుందని.. రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖా కార్యాలయంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని పలువురు పెట్టుబడి దారులు, పారిశ్రామికవేత్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 3 సంస్థలు తమ ఆసక్తిని మంత్రికి తెలియజేయడం జరిగింది.

రాష్ట్రంలో గతేడాది కాలంలో విజనరీ లీడర్ సిఎం చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం ఏర్పడిందని.. దీంతో రాబోయే రోజుల్లో ఎపి పెట్టుబడులకు స్వర్గధామంగా మారబోతుందని మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ముఖ్యంగా నేడు దేశంలో ప్రముఖ ఏవియేషన్ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సానుకూలత వ్యక్తం చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తలమానికమని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. నేడు ఆయా ఏవియేషన్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జనార్ధన్ రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో, రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఏవియేషన్ సంస్థలు సుముఖత తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా సంస్థల ఆలోచనలు, దీర్ఘకాలిక వ్యూహాలతో కూడిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు వస్తే, రాష్ట్రంలో ఆయా సంస్థల ఏర్పాటుకు త్వరిత గతిన అనుమతులు మంజూరు చేస్తామని ఆ సంస్థ ప్రతినిధులకు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.

**రూ. 600 కోట్ల పెట్టుబడులకు స్కై బర్డ్ ఏవియేషన్ ప్రవేట్ లిమిటెడ్ సుముఖత**

మంత్రి జనార్ధన్ రెడ్డితో జరిగిన సమావేశంలో స్కై బర్డ్ ఏవియేషన్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 600 కోట్లతో ఫుల్ ఫ్లైట్ సిమ్యులేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆసక్తిని కనబర్చింది. రూ. 210 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎఫ్‌టీఓ హెలీ టాక్సీ సర్వీసెస్ సంస్థ సుముఖత వ్యక్తం చేసింది.

రాష్ట్రంలో ఔత్సాహిక యువతకు పైలెట్‌లుగా శిక్షణ ఇవ్వడానికి ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడానికి పెలిక్సీ ఏవియేషన్ అకాడమీ తమ ఆసక్తిని వ్యక్తం చేయడం జరిగింది.

ఏవియేషన్‌రంగంలో అపారఅనుభవం ఉన్న ఇటువంటి జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం నిజంగానే ఆంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమన్నారు. ఇప్పటికే ఈప్లేన్ కంపెనీ బ్లూజే ఏవియేషన్, మాగ్నమ్‌వింగ్స్, సరళ ఏవియేషన్ సంస్థ, గోల్డెన్ ఎప్యూలెట్స్ ఏవియేషన్ అకాడమీ సంస్థ హారిబన్ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చడమే కాదు, గతంలో మంత్రిని స్వయంగా కలిసి వారి ఆలోచనలు, కార్యాచరణ ప్రణాళికలు తెలియజేయడం జరిగింది. మొత్తంగా రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో 9 ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్ సంస్థలు, 2 ఫ్లైట్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు, >>2

# ముగ్గురు పిల్లల్ని కంటే ఆస్తిపన్ను మినహాయింపు

## మాతృత్వ సెలవులు 12కు పెంపు

**విజయవాడ.జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ముగ్గురు పిల్లల్ని కంటే ఆస్తిపన్ను మినహాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐవిఎఫ్ చికిత్స ఖర్చును భరించి మాతృత్వ సెలవులను 6 నుంచి 12 నెలలకు పెంచాలని, తల్లులకు వర్క్ ఫ్రం హోం సౌకర్యంకల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఎక్కువ మంది పిల్లలను కన్నవారే నిజమైన దేశభక్తులు అన్న సిఎం చంద్రబాబు మాటలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర జనాభాను పెంచేందుకు పలు ప్రతిపాదనలతో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ముసాయిదా సిద్ధమవుతుంది.రాష్ట్రంలో సంతానోత్పత్తి తగ్గుదల, వృద్ధ జనాభా పెరుగుదల వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. స్వల్ప, మధ్య, దీర్ఘకాలాల్లో అనుసరించాల్సిన వ్యూహాలను అధికారులు రూపొందిస్తున్నారు. సంతానోత్పత్తి రేటునుపెంచే చర్యల్లో భాగంగామేధావులు, నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని పలు ప్రోత్సాహకాలను ముసాయిదాలో ప్రతిపాదించారు. రాష్ట్రంలో రెండుపాయింట్ ఒకటిగాఉండాల్సిన సంతానోత్పత్తిరేటు ఒకటి పాయింట్ ఐదుకు తగ్గింది. ఈపరిణామం ఆందోళన >>2

# విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నేడు టెండర్లు

## మొత్తం రూ. 21,616 కోట్ల వ్యయం, రెండు దశల్లో నిర్మాణం

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు శుక్రవారం టెండర్లు పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం పనులకు తొలుత టెండర్లు పిలవనుంది. మొత్తం రూ.21,616కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులకు టెండర్లు ఆహ్వానించనున్నారు.

విశాఖ మెట్రోరైలుకు రూ.11,498కోట్లతో, విజయవాడ మెట్రోకు రూ.10,118 కోట్లతో టెండర్లు పిలవనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50:50 భాగస్వామ్యంతో ఈప్రాజెక్టుల నిర్మాణాలు జరగనున్నాయి. విశాఖ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద విఎంఆర్డీఎనుంచి రూ.4,101 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. విజయవాడ మెట్రోకు సిఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు కేటాయించనున్నారు. విశాఖ, విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టుల తొలిదశ డిపిఆర్‌కు ఇప్పటికే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విశాఖ తొలిదశలో 46కిలోమీటర్ల మేర 3 కారిడార్లను నిర్మించనున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34 కిలోమీటర్లు ఒకటో కారిడార్, గురుద్వారనుంచి పాతపోస్టాఫీస్ వరకు 5 కిలోమీటర్లు 2వకారిడార్, తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్‌వరకు 6 కిలోమీటర్లు 3వ కారిడార్ నిర్మించనున్నారు. రెండోదశలో కొమ్మాదినుంచి భోగాపురం వరకు 30 కి.మీ మరో కారిడార్ నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో రైల్ రెండు దశలుగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి దశలో రెండు కారిడార్‌లు, రెండో దశలో మరో కారిడార్ నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. మొదటి దశలో కారిడార్ 1ఏగా గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకూ, కారిడార్ 1 బిగా పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ మెట్రోరైల్ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఇక రెండో దశలో కారిడార్ 3గా పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి వరకూ ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశ కారిడార్ 1ఏ, 1బి లను 38.4 కిలోమీటర్ల మేర నిర్మించాలని డిపిఆర్‌లో ప్రతిపాదించారు.

# రాష్ట్రంలో వెయ్యి కోట్లతో కొత్త రోడ్లు

**• మరో రూ. 500 కోట్లతో రహదారులకు మరమ్మతులు • ప్రతి 50 కి.మీకి సిసి కెమెరా: సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు**

జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏకాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

**పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా.. ఇందులో 20కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పిపిపి విధానంలో అభివృద్ధిచేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలి >>2



# చైనా సరిహద్దుల్లో కూలిన రష్యా విమానం

## 49 మంది మృత్యువాత!

**మాస్కో, జూలై 24:** రష్యాకు చెందిన ఎఎన్-24 విమానం రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి చైనా సరిహద్దుల్లోని తూర్పు ప్రాంతంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 49 మంది వరకు ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. తొలుత విమానం అదృశ్యమైనట్లు వార్తలు రాగా, కాసేపటి క్రితమే కూలిపోయిందని అధికారులు నిర్ధరించారు. రష్యన్ వార్తా కథనాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున 49 మంది ప్రయాణికులతో వెళ్తున్న రష్యా విమానం తొలుత అదృశ్యమైంది. సైబీరియాకు చెందిన అంగారా ఎయిర్‌లైన్స్ ఎఎన్-24 విమానం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపటికి ల్యాండింగ్ అయ్యే సమయానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లతో విమానానికి సంబంధాలు తెగిపోయాయి.

దీంతో అప్రమత్తమైన యంత్రాంగం వెంటనే ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది. అదృశ్యమైన కొద్దిసేపలికే రష్యా అత్యవసర పరిస్థితుల మంత్రిత్వ శాఖ విమానం 'కూలిపోతున్న ఫ్యూజ్‌లేజ్' కనుగొన్నట్లుతెలిపింది. అయితే ఆ విమానం ల్యాండ్ అయ్యేందుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉండగా కూలిపోయినట్లు >>2

# సిట్ విచారణకు శ్రావణ్ కుమార్

## స్కాంలో తెలంగాణ కీలక వ్యక్తుల పాత్ర

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెలుగు చూసిన లిక్కర్ స్కామ్ అనేక మలుపులు చోటు చేసుకుంది.తెలంగాణలోని కీలక వ్యక్తుల పాత్రకూడా ఈ స్కామ్‌లో వెలుగు చూస్తోంది. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు లిక్కర్ స్కామ్‌లో కూడా జోక్యం చేసుకున్నట్టు తేలింది. దీంతో ఆయనకు నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు విచారణకు పిలిచారు. సిట్ పిలుపు మేరకు శ్రవణ్‌రావు విజయవాడలో విచారణకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో వెలుగు చూసిన లిక్కర్ స్కామ్‌లో డబ్బులను హవాలా రూపంలో చేతులు మారినట్టు సిట్ తేల్చింది. ఇలాంటి డబ్బులను మార్చేందుకు చాలా పెద్ద నెట్‌వర్క్ పని చేసిందని మొన్న కోర్టుకు సమర్పించిన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఇలాంటి నెట్‌వర్క్‌లోని కీలకవ్యక్తులకు ఈ >>2

# బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతం

## మరో 48 గంటలు వర్షాలు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో మరింత బలపడేం >>2

# క్వాంటం వ్యాలీలో క్యుపిఐఎఐ భాగస్వామ్యం

## సిఎం చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ భేటీ



గురువారం సిఎం చంద్రబాబుతో క్యూపిఐఎఐసంస్థ వ్యవస్థాపకులు భేటీ దృశ్యం

**విజయవాడ జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీలో క్యూపిఐఎఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటుచేస్తున్న క్వాంటంవ్యాలీలో క్యూపీఐఎఐకూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఎఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఎఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు,స్టార్టప్‌లు, క్వాంటంఅల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొం >>2



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన పలువురు కళాకారులు

# కూలిన రష్యా విమానం

>> అధికార వర్గాలు తెలిపాయి.

**సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ సిబ్బంది**

చైనా సరిహద్దుల్లోని టిండా విమానాశ్రయానికి చేరువలోనే విమానప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో విమానంలో ఐదుగురు పిల్లలు, ఆరుగురు సిబ్బందితోపాటు 34 మంది ప్రయాణికులు ఉన్నారని రష్యన్ మీడియా కథనాలు తెలిపాయి. సహాయ చర్యల కోసం ప్రత్యేక దళాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కాగా, ఘటనా స్థలంలో భారీగా మంటలు చెలరేగాయి. రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా అది విఫలం కాగా, మరోసారి ల్యాండింగ్ చేసేటపుడు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. కాగా, ఈ ప్రమాదంలో ఎవరూ బతికే అవకాశం లేదని రష్యా వార్త కథనం ఒకటి ప్రకటించింది. ఘటనాస్థలిలో విమాన శకలాలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. పైలట్ తప్పిదం, ల్యాండింగ్ సమయంలో వాతావరణం అనుకూలించకపోవడమే ప్రమాదానికి కారణం కావచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత సంవత్సరం సెప్టెంబరులో, ముగ్గురు వ్యక్తులతో వెళ్తున్న రాబిన్సన్ ఆర్66 హెలికాప్టర్ ఇదే అమూర్ ప్రాంతంలో అదృశ్యమైంది. ఈ ప్రాంతంలో మాస్కోకు తూర్పున దాదాపు 6,600 కి.మీ దూరంలో ఉంది.



గురువారం సండ్రింగ్‌హామ్ ప్యాలెస్‌లో కింగ్ ఛార్లెస్-3ని కలుసుకున్న ప్రధాని మోడీ

# రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు

>> చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మనం చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి మనకు సహాయం చేసిందని గుర్తుచేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సిఎం చంద్రబాబు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సిఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఎపిపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సిఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రి మండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డిఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏక సభ్య కమిషన్. భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే ఒక స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

16వేల 466 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిఫీ సంస్థ అంగీకారం, సిఫీకి భూకేటాయింపు, ప్రభుత్వ సహకారం, పలు కంపెనీలకు భూకేటాయింపులు విశాఖను ఐటీ హబ్ గా మార్చేలా కార్యాచరణ, ఏపీలో సిద్ధమవుతోన్న పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ.. వీరికి ఆస్తి పన్ను మినహాయింపు, ఐవీఎఫ్ చికిత్స, తల్లులకు వర్క్ ఫ్రం హోం. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి ఆమోదం, ఏపీలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారం లక్ష్యంగా పాలసీ, 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటుకు ఆమోదం పీనం సంస్థ ద్వారా 207 కోట్ల రూపాయల పెట్టుబడులు, విశాఖలో సిఫి సంస్థ రూ.16వేల 466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు, పరదేశిపాలెంలో సిఫి సంస్థకు 50 ఎకరాలు కేటాయింపు, మధురవాడలో సిఫి సంస్థకు 3.6 ఎకరాలు ఇవ్వడానికి ఆమోదం, మధురవాడలో సత్వ నిర్మాణ సంస్థకు 30 ఎకరాలు ఆమోదం. మంత్రిమండలి భేటీలో నాలా ఫీజు అంశంపై చర్చించారు. రెవెన్యూతో పాటు పంచాయతీ శాఖ అంశాలు నాలాతో ముడిపడి ఉన్నాయి. దీంతో వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై లోతుగా చర్చించి కీలక నిర్ణయం తీసుకుందామన్నారు.. తిరుపతి తొక్కిసలాటపై విశ్రాంత న్యాయమూర్తి నివేదిక ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు డిఎస్పీ, గోసంరక్షణాధికారిని విచారణ కమిటీ బాధ్యుల్ని చేసింది. ఈ నివేదిక ఆధారంగా వారిపై క్రిమినల్ చర్యలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో ఐటీ సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయన్నారు. ఎస్ఐపీబీ పెట్టుబడులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది 4.45 ఎకరాల్లో పీనం పీపుల్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ సమ్మతించినట్లు వివరించారు. ఈ సంస్థ ద్వారా రూ.207 కోట్ల పెట్టుబడులు, 2500 మందికి ఉపాధి లభించనుందని పార్థసారథి వెల్లడించారు.

# కొత్త రోడ్లు

>> పారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీపొడవైన రాష్ట్ర హైవేలను పిపిపి విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1, ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1, బీ కింద..., అలాగే, 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి గాజువాక, గాజుల మండ్యం శ్రీసిటీ(సెజ్)రోడ్లు కూడా పిపిపి విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

## అల్పపీడనం కేంద్రీకృతం

>> దుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇది ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా తీరాల వైపు కదులేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు నమోదయ్యేందుకు ఛాన్స్ ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోపలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు.

# ఏవియేషన్ హబ్‌గా ఎపి

>> 5 ఈవీ టోల్స్ కంపెనీలు, 2 ఎమ్ ఆర్ ఓ, 3 సిమ్యులేషన్స్ సెంటర్లు రానున్నాయి.

**మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో పెట్టుబడుల వరద..**

రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనతో సుస్థిరమైన, నమ్మకమైన కంపెనీలు సంస్థలు, పరిశ్రమలు, భారీగా పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి క్యూ కట్టడం, తద్వారా స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా నిరుద్యోగానికి అడ్డుకట్ట వేయగలమనేది మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విశ్వాసం. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యంగా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన సంస్థలతో అనునిత్యం ప్రత్యేకంగా చర్చలు జరపడం జరుగుతోంది.. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పూర్తిగా దిగజార్చిన క్రమంలో.. నేడు పెట్టుబడిదారుల్లో సడలిన నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి, వారికి భరోసా కల్పించాల్సిన అవసరం కూటమి ప్రభుత్వంపై పడింది.

# ఆస్తిపన్ను మినహాయింపు

>> కలిగిస్తోందని నిపుణులు తెలుపుతున్నారు. 2047 నాటికి రాష్ట్రంలో వృద్ధులు 23 శాతంకి చేరే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ప్రస్తుతం 13-15 శాతం మధ్య ఉన్నట్లు నిర్ధారించారు. రాష్ట్రంలో 12 శాతం మంది దంపతులకు పిల్లలు పుట్టే విషయంలో లోపాలున్నాయి. వీరిలో కొందరు సమస్య పరిష్కారానికి ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ ఐవిఎఫ్ చికిత్స కోసం వైద్యులను సంప్రదిస్తున్నారు. ఈ చికిత్స ఖర్చుతో కూడుకున్నది. సాధారణంగా మూడు సైకిల్స్‌లో చికిత్సను చేస్తారు. ఒక్కో సైకిల్‌కు రూ.85వేలు వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఐవిఎఫ్ తర్వాత కొందరికి పిల్లలు పుడుతున్నారు. ఈ చికిత్సకు ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించాలని ముసాయిదాలో చేర్చారు. ముగ్గురు లేదా నలుగురు పిల్లలు కలిగిన వారికి ఆస్తి పన్ను మినహాయించాలని, మూడో బిడ్డను కన్న తల్లులకు ప్రోత్సాహకంగా రూ.50 వేల చొప్పున ఇవ్వాలని నాలుగోబిడ్డకూ ఈవిధానాన్ని కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం!

# రేపటినుంచి సిఎం సింగపూర్ పర్యటన

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్‌కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే తెలుగు డయాస్పోరా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టుబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు.

# భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

>> నాలు వంటి రంగాలకు ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు యుకెకు కూడా ఈ ఎఫ్‌టీఏ వల్ల ప్రయోజనం చేకూరుతుంది. ఎలా అంటే, యూకే నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే దాదాపు 90 శాతం ఉత్పత్తులపై దశల వారీగా సుంకాలను తగ్గిస్తారు. అయితే తక్షణమే 64 శాతం సుంకాల కోత ఉంటుంది. ఈ డీల్ వల్ల బ్రిటీష్ వారికి చెందిన ఆహార, పానీయాల రంగం తక్షణమే లబ్ధి పొందనుంది. ముఖ్యంగా యుకె నుంచి భారత్‌కు వచ్చే స్కాచ్, విస్కీలపై సుంకాలు తగ్గనున్నాయి. ప్రస్తుతం యుకె స్కాచ్, విస్కీలపై భారత్ 150 శాతం మేర టారిఫ్‌లు వసూలు చేస్తోంది. కానీ కొత్త ఒప్పందం ప్రకారం, విస్కీ, జిన్‌పై సుంకాలు 75 శాతం మేర తగ్గుతాయి. రానున్న పదేళ్ల కాలంలో ఈ సుంకాలు 40శాతానికి తగ్గుతాయి.

అంతేకాదు ఈ ఒప్పందంలో ఐటి, ఆర్థిక, వృత్తిపరమైన సేవలు (ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్‌తో సహా), విద్యా సేవలపై కూడా సుంకాలు తగ్గనున్నాయి. ఈ డీల్ వల్ల భారతీయ నిపుణులు యుకెకు వెళ్లే అవకాశం సులభతరం అవుతుంది. తాత్కాలిక ప్రాతిపదిన యూకేకు వెళ్లే భారతీయ కార్మికులకు, వారి యజమానులకు సామాజిక భద్రతా సహకారాల నుంచి 3 సంవత్సరాల మినహాయింపును ఇస్తుంది. మరీ ముఖ్యంగా ఎఫ్‌టిఎ తర్వాత సోషల్ సెక్యూరిటీ కంట్రిబ్యూషన్స్ చెల్లింపు రెండు చోట్ల కాకుండా కేవలం భారతదేశంలో మాత్రమే జరుగుతుంది. టారిఫ్ రేటు కోటా వ్యవస్థ కింద ఆటోమోటివ్ సుంకాలను కూడా 100 శాతం నుంచి 10 శాతానికి తగ్గించనున్నారు. దీని వల్ల భారత ఆటోమొబైల్ రంగానికి పెద్ద సవాల్ ఏర్పడుతుంది. కచ్చితంగా చెప్పాలంటే ఇది మేక్ ఇన్ ఇండియాకు విరుద్ధంగా ఉండనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

భారత్ 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా యూకేతో ఇప్పుడు ఎఫ్‌టీఏ చేసుకుంది. అయితే ఆటో కోటా వివరాలు, కార్బన్ సరిహద్దు పన్నుల లాంటి సమస్యలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం (బీఐటీ)పై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఇరుదేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ప్రధాని మోడీ యూకేకు వెళ్లే ముందే చెప్పారు. "మా సహకారం వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతికత, ఆవిష్కరణ, రక్షణ, విద్య, పరిశోధన, స్థిరత్వం, ఆరోగ్యం, ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధా లతో సహహా విస్తృత శ్రేణి రంగాలకు విస్తరించిందని అన్నారు. ఇరుదేశాల శ్రేయస్సు, వృద్ధి, ఉద్యోగాల సృష్టిని పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. యూకే పర్యటన తరువాత మోడీ మాల్దీవులను సందర్శించనున్నారు.

# ఎఫ్‌టిఎపై సంతకాలు చేసిన బ్రిటన్, భారత్ వాణిజ్య మంత్రులు

**లండన్,జూలై 24:** భారత్ బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో రెండు దేశాల వాణిజ్య మంత్రులు పీయూష్ గోయల్, జోనాథన్ రేనాల్డ్స్ ఎఫ్‌టిఎపై సంతకాలు చేశారు. ఒప్పందంతో రెండు దేశాల మధ్య వాణిజ్యం 34బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం మాట్లాడిన ప్రధాని మోడీ, భారత్ బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్ 2035 లక్ష్యంగా సాగుతున్నామని అన్నారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంతో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోందని తెలిపారు. రక్షణ, భద్రత, ఏఐ, విద్య తదితర రంగాల్లో బ్రిటన్, భారత్ కొత్తపుంతలు తొక్కనుందని అభిప్రాయపడ్డారు. ఆరు బ్రిటన్ వర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని వెల్లడించారు. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలు ఉండే అవకాశం లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నా. ఎన్నారైలు భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అనేది కేవలం ఆట కాదు. క్రికెట్ అంటే ఓ పాషన్. క్రికెట్ తరహాలో భారత్‌బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యం మేం కోరుతున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నానని నరేంద్ర మోడీ అన్నారు. ఇరుదేశాల సంబంధాల్లో ఇది చారిత్రాత్మక రోజు. నాకు సంతోషంగా ఉంది. కొన్నేళ్ల తర్వాత ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం కేవలం ఆర్థికపరమైనదే కాదు. సహజ సమృద్ధి పథకం కూడా అని నరేంద్రమోడీ అన్నారు.

## ఊర్లు, మండలాల పేర్లు మార్పులపై కీలక నిర్ణయం

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఊర్లు, మండలాల పేర్లు మార్పులపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ప్రజలనుంచి వచ్చే వినతులను పరిశీలించి, తగు సిఫార్సులు చేసేందుకు ఈ మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఊరి పేరు చివర పెంట అని కానీ, ముందు పంది అనికానీ ఉంటే వాటినిపలకడానికి ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. ఈ విధమైన పేర్లను మార్చాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వం పరిష్కరించనుంది. కాగా రాష్ట్రంలోని పలు గ్రామాలు, మండలాలు, జిల్లాలపేర్లు, సరిహద్దుల్ని మార్చాలంటూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నుంచి ఏప్పటి నుంచో విజ్ఞప్తులు వస్తున్న విషయం తెలిసిందే. వీటిని పరిశీలించి తగు సిఫారసులు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని నియమించింది. ఈ కమిటీలో పి.నారాయణ, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్‌లను సభ్యులుగా నియమించింది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయతో దశాబ్దాలుగా తమ గ్రామాల పేర్లు మార్చా లని డిమాండ్‌చేస్తున్నవారి ఆకాంక్ష నెరవేరనుంది.

# అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు ఆరు నెలల్లో ప్రారంభం!

**భూమి కోసం 5,200 కోట్లు...మొత్తం అంచనా వ్యయం 21వేల కోట్లు**

**అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ,అటవీ శాఖలకు లేఖలు**

**విజయవాడ,జూలై24.ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అవుటర్ రింగ్ రోడ్డును (ఓఆర్ఆర్)140 మీటర్లకు విస్తరించి, గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా పట్టాలెక్కించడానికి జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్)శరవేగంగా అడుగులు వేస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన తొలి అడుగు ఆర్థిక ప్రతిపాదనల రూపకల్పనకు సిద్ధమవుతుంది. సాధారణంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రహదారి ప్రాజెక్టును పట్టాలెక్కించాలంటే కనిష్టంగా ఏడాది కాలం పడుతుంది. అయితే అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణ పనులను ఆరు నెలల్లో ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. టెండర్ల దశకు ప్రాజెక్టును వీలైనంత త్వరగా తీసుకొని వెళ్లాలని భావిస్తున్నారు. టెండర్లు పిలిచిన తర్వాత ఆలస్యం కాకుండా పనులు ప్రారంభం కావాలంటే భూములు సిద్ధంగాఉండాలి. అందుకనే భూ సేకరణలో భాగంగా నోటిఫికేషన్ ఇవ్వాల్సిందిగా ఎన్‌హెచ్ అధికారులు ఐదు జిల్లాల జాయింట కలెక్టర్లను ఇప్పటికే కోరారు.. అందులో భాగంగా కన్సల్టెన్సీ సంస్థ ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే చేస్తోంది. అమరావతి డివిజన్ ఎన్‌హెచ్ అధికారులు గతంలో 70 మీటర్ల వెడ్ప్పాతో ఓఆర్ఆర్ నిర్మాణానికి ఆర్థిక ప్రతిపాదనలు రూపొందించారు. వాటిలో ప్రధానంగా భూ సేకరణ, నిర్మాణ వ్యయం అంతర్భాగంగా ఉంటాయి.

ప్రాజెక్టుకు మొత్తంగా రూ.16,200 కోట్లు ఖర్చవుతుందని, అందులో భూసకరణకు రూ.2600 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ఓఆర్ఆర్ వెడల్పును 140 మీటర్లకు విస్తరించడానికి కేంద్రం ఆమోదన తెలిపిన నేపథ్యంలో తిరిగి ఆర్థిక ప్రతిపాదనలను రూపొందించాల్సి వచ్చింది. రెట్టింపు భూసేకరణ చేయాల్సి ఉండటంతో అందుకు గతంలో కేటాయించిన దానికంటే రెట్టింపు.. అంటే సుమారుగా రూ.5,200 కోట్లు వ్యయం అవుతుందని భావిస్తున్నారు. దీనితో పాటు సహజంగానే నిర్మాణ ఖర్చు కూడా పెరుగుతుంది. మొత్తం మీద 140 మీటర్ల వెడల్పున ఓఆర్ఆర్‌ను విస్తరించాలంటే సుమారుగా రూ.21 వేల కోట్లు వ్యయాన్ని ఎన్‌హెచ్ వర్గాలు అంచనా వేస్తునానయి. కన్సల్టెన్సీ సంస్థ సర్వే రిపోర్టులను క్రోడీకిరించి, రెండు నెలల్లోగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిచాలని ఎన్‌హెచ్ అధికారులు బావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే క్షేత్రస్థాయిలో పనులకు శ్రీకారం చుడతారు. ఓఆర్ఆర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు, దీనిని పట్టాలెక్కించడానికి ప్రభుత్వాల లోని పలు శాఖలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది.

## వారం - వర్జ్యం

25-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పాడ్యమి రా.11.27
పుష్యమి సా.4.05
వర్జ్యం : తె.4.48-6.24
దు.ఉ.8.22-9.14, 2) మ.12.41-1.33
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** చర్చలు మందకొడిగా సాగుతాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. అందరిలోనూ గుర్తింపు పొందుతారు.

**వృషభం:** ఉద్యోగులలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**మిథునం:** కాంట్రాక్టులు దక్కించు కొంటారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటాబయటా అనుకూలం.

**కర్కాటకం :** జీవిత భాగస్వామ్య సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుతుంది.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు కొంత నిరాశ పరుస్తాయి. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆదాయమార్గాలు మెరుగు పడును. ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృశ్చికం:** కళాకారులు, రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మకరం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తు వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకొంటారు. ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మంత్రి నిమ్మలపై దాడి కేసు సిఐడికి అప్పగింత

**పాలకొల్లు, జూలై 24, ప్రభాతవార్త :** గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడికి సంబందించిన కేసును సిఐడికి అప్పగించారు. అప్పట్లో దాడి ఘటనపై పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, వైఎస్సార్సీ రాజకీయ ప్రమేయంతో కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022లో చేసిన ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. నర్సాపురం డిఎస్పి విచారణనేపథ్యంలో తాజాగా దీనిపై లోతుగాదర్యాప్తు జరిపేందుకు సిఐడికి బదలాయిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ సిఐడి డిఎస్పీ మోహన్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసుకు సంబందించి పూర్తి వివరాల్లోకి వెళ్తే 2022 లో వైసిపి ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీ వద్ద జరిగిన గృహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అప్పటి మంత్రులు ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యన్నారాయణ, మరియు అప్పటి నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు గార్లు పాల్గొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం నాటి అధికారిక ఇళ్ళ పంపిణీ సభకు స్దానిక శాసన సభ్యుడు డాక్టర్. నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించవలసి ఉండగా, అధికారుల పిలుపు మేరకు సభాకార్యక్రమంలో పాల్గొనడానికి, సభావేదికపైకి అప్పటి స్దానిక ఎమ్మెల్యేగా ఉన్న నిమ్మల రామానాయుడు, అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ వేదిక పైకి ఎక్కుచుండగా, ప్రొటోకాల్ లేకుండా సభావేదిక కు సంబందం లేని, వైసిపి కార్యకర్తలు మరికొంతమంది కిరాయి మూకలను కుట్రపూరితంగా వేదికపై ఉంచి స్దానిక శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను, వేదిక పైకి వస్తుండగా, వారిని రాకుండా నిరోధించి వారిపై భౌతిక దాడికి పాల్పడ్డారు.


# క్యూపిఐఎఐ భాగస్వామ్యం

>> దించు కునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలనుకల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్ధిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్‌టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే ఉద్దేశంగా క్యూపిఐఎఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# సిట్ విచారణకు శ్రావణ్ కుమార్

>> శ్రవణ్‌కుమార్ షెల్టర్ ఇచ్చినట్టు స్పష్టమైంది. దుబయ్‌లో తనకు ఉన్న ఫ్లాట్‌లోనే నిందితులుగా ఉన్న చాణక్య, కిరణ్‌కు ఆశ్రయం ఇచ్చారని తేల్చారు. ప్రస్తుతం శ్రవణ్ రావు తెలంగాణలో దర్యాప్తు జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్‌లో కేసులో కీలక నిందితుడిగా ఉన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఐటి సలహాదారుగా పని చేసిన శ్రవణ్‌రావు ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కామ్‌లో జోక్యం చేసుకున్నారని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆయనకు రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చారు. గురువారం విచారణకు రావాలని ఆదేశించారు. దీంతో ఆయన ఇవాళ విచారణకు హాజరయ్యారు. లిక్కర్ ద్వారా వచ్చిన సొమ్మును దుబయ్ చేరవేయడంలో కిరణ్‌కుమార్ కీలక పాత్ర పోషించారని సిట్ ఇప్పటికే ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. కిరణ్‌తోపాటు చాణక్య కొరియర్లుగా వ్యవహరించాలని తెలిపింది. కిరణ్ అనేవ్యక్తి ఇప్పటి వరకు 29 సార్లు దుబయ్ వెళ్లినట్టు కూడా తెలిపింది. వెళ్లినప్పుడల్లా శ్రవణ్ ఫ్లాట్‌లోనే ఉన్నట్టు నిర్దారించారు. దాన్ని షెల్టర్‌గా లిక్కర్ స్కామ్ నిందితులు వాడుతున్నట్టు తేల్చారు. వీళ్లంతా ఆ ఫ్లాట్‌లో ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్నట్టే శ్రవణ్ చూపించారని స్పష్టమైంది. దీంతో ఆయన్ని పిలిచి ఈ విషయాలపై ప్రశ్నిస్తున్నారు.

శ్రవణ్ కేవలం ఫ్లాట్ అద్దెకు ఇచ్చారా లేకుంటే హవాలలో కూడా ఆయన పాత్ర ఉందా అనే కోణంలో ప్రశ్నిస్తున్నారు. అక్కడకు వచ్చిన తర్వాత కిరణ్, చాణక్య ఏం చేసేవాళ్లు. వీళ్లతో ఆయనకు ఏమైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఆ ఫ్లాట్‌లో వీళ్లు ఉన్నట్టు సాంకేతిక ఆధారాలు సేకరించిన అధికారులు వాటిని ఆయన ముందు పెట్టి ప్రశ్నించనున్నారు. బ్యాంకు అకౌంట్ వివరాలు కూడా చెక్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డికి కూడా శ్రవణ్‌కుమార్‌కు సాన్నిహిత్యం ఉందని తేలింది. ఆ వివరాలపై కూడా కూపీ లాగుతున్నారు.



పవన్ కల్యాణ్‌కు కరచాలనం చేస్తున్న సిఎం చంద్రబాబు

## హరిహర వీరమల్లు సూపర్‌హిట్ కావాలి

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్‌కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు' సూపర్‌హిట్ కావాలని సిఎం చంద్రబాబు ఆకాంక్షించారు. చిత్రం విడుదల సందర్బంగా ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'పవన్ అభిమా నులు, ప్రేక్షకులు ఎన్నాళ్ళుగానో ఎదరుచూస్తున్న హారిహారి వీరమల్లు వారి ముందుకు వచ్చింది. డిప్యూటీ సిఎంగా కీలక భాధ్యతలు నిర్వర్తిస్తూనే...సమయాన్ని సర్ధుబాటు చేసుకొని పవన్ నటించిన ఈ సినిమా అన్ని వర్గాలనూ ఆకట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని చంద్రబాబు పేర్కొన్నారు. చంద్రబాబ మాటలు విజయ సంకేతాలు -డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ గత పదేళ్ళలో సిఎం చంద్రబాబుతో పలుసార్లు సమావేశమైనా ఎప్పుడూ సినిమాల ప్రస్తావన రాలేదు. ఈ రోజు హరిహర వీరమల్లు చిత్ర విజయాన్ని కాంక్షించినందుకు ఆయనకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఆ మాటలు విజయ సంకేతాలు. నా భాధ్యతలు నిర్వ ర్తిస్తూనే...సినిమాలో నటించే వెసులుబాటు కల్పించారు'అని హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సిఎం చంద్రబాబు పెట్టిన పోస్టుపై పవన్ కళ్యాణ్ స్పదించించారు. ఇక మంత్రి మండలి సమావేశం సందర్భంగా ఎదురుపడ్డ సీఎం చంద్ర బాబు,డీసీఎం పవన్ కల్యాణ్‌ను ఆప్యాయంగా పలకరించారు.కరచాలనం చేసారు.

## జనాభా పెరుగుదల మేరకు ఆహార ఉత్పత్తులు పెంచాలి

### - వ్యవసాయ అనుబంధరంగాలలో 8.8 శాతంవృద్ధిరేటుతో అగ్రస్థానంలో రాష్ట్రం : గవర్నర్ అబ్దుల్ నజీర్

**గన్నవరం, ఉంగుటూరు, జులై 24, ప్రభాతవార్త :** శరవేగంగా పెరుగుతున్న దేశ జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్రగవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవాన్ని గురువారం ఉదయం కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గవర్నర్ వ్యవసాయపరిశోధనలో ప్రతిభ కనపరచిన శాస్త్రవేత్తలకు బహుమతులు అందించారు. 46 మందికి డాక్టరేట్‌లు, 196మందికి పోస్టుగ్రాడ్యుయేట్, 1420మంది గ్రాడ్యుయేట్‌లకు పట్టాలు ప్రధానం చేసారు. ఈసందర్బంగా గవర్నర్ మాట్లాడుతూ 2050 నాటికి దేశజనాభా 1.6 బిలియన్‌లకు పెరిగే అవకాశం ఉందని, ఈమేరకు ఆహార ఉత్పత్తులకు డిమాండ్ 400 మిలియన్ టన్నులకు చేరుకుంటుందన్నారు. పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహారధాన్యాలు, పప్పుదినుసులు తదితర ఆహార ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తక్కువ స్థలంలో అధిక దిగుబడులిచ్చే నూతన వంగడాలను సృష్టించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు సూచించారు. 2024-25 సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో మన రాష్ట్రం 8.8శాతం వార్షిక వృద్దిరేటు సాధించి దేశంలోనే ప్రథమస్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దేశ జిడిపికి వ్యవసాయ రంగం 16శాతం వరకు దోహదపడిందని, ఈరంగంలో దేశవ్యాప్తంగా 46.1శాతం మందికి ఉపాధినిస్తున్నట్లు వివరించారు. మనదేశం తృణధాన్యాల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధిని సాధించిందని, పోషకాహారలోప సమస్యల నివారణకు పప్పుధాన్యాల ఉత్పత్తిపై దృష్టిసారించాల్సిన అసవరం ఉందని తెలిపారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మన ఒక్కరాష్ట్రానికే కాకుండా దేశ వ్యాప్తంగా సేవలు అందిస్తుందన్నట్లు గవర్నర్ పేర్కొన్నారు.



విద్యార్థినికి పట్టా ప్రధానం చేస్తున్న గవర్నర్

ఈవిశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితంగా 2023-24లో జాతీయస్థాయిలో అధికదిగుబడినిచ్చే 25 రకాల మేలైన వంగడాలను విడుదల చేసినట్లు చెప్పారు. తద్వారా రైతుల ఆదాయం పెంపొందించటంలో సహాయపడినట్లు తెలిపారు. ఈవిశ్వవిద్యాలయం వివిధ పంటలలో 10,215 క్వింటాళ్ళ బ్రీడర్ విత్తనాలు, 17,240 క్వింటాళ్ళ ఫౌండేషన్ ధృవీకరణ విత్తనాలు ఉత్పత్తి చేయటంతోపాటు వాటిని ప్రభుత్వ ప్రయివేటు సంస్థల ద్వారా రైతులకు అందించినట్లు గవర్నర్ తెలిపారు. కృషివిజ్ఞాన కేంద్రాలు, ఏరువాక కేంద్రాలు, క్షేత్రపరిశీలనలు, చీడపీడల నిర్ధారణ సర్వేల ద్వారా అధిక ఉత్పాదకతను, ఆహార భద్రతను సాధించటానికి ఈవిశ్వవిద్యాలయం చేసిన కృషి మరువలేనిదన్నారు.

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగుచేసుకుని రైతులు లాభాల బాట పట్టాలని రైతులకు సూచించారు.

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

### అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**మంగళగిరి,జులై 24, ప్రభాతవార్త :** దేశంలో అత్యుత్తమ మోడల్ లో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజిజె) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సిఇఒ గణేష్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

## నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువాకు వైఎస్ జగన్ నివాళులు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** నవ యుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా వర్థంతి సందర్భంగా వైఎస్సార్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆయనకు ఘన నివాళు లర్పించారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా జాషువాను జగన్‌ను స్మరించుకున్నారు. కవిత్వం ద్వారా సామాజిక విప్లవానికి బీజం వేసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అన్నారు.జఅన్యాయానికి వ్యతిరేకంగా,దళితుల హక్కుల కోసం ధైర్యంగా నిలబడి రచనలు చేసిన గొప్ప వ్యక్తి ఆయన'అని నివాళు లర్పించారు. తెలుగు సాహిత్యానికి విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకుని వచ్చిన మహానీయుడు జాషువా అన్నారు.ఆయన ప్రతి రచన జీవితానుభవాలనుంచి వచ్చిందన్నారు.

## మద్యం ముడుపుల కేసులో శర్వాణి డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి నోటీసులు

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం ముడుపుల కేసులో శర్వాణీ డిస్టిలరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు పంపింది. అక్రమ నగదు లావాదేవీల నిరోధక చట్టానికి (పీఎంఎ్‌ప) చట్టం క్రింద ఈడీ కేసు దర్యాప్తు చేసోస్తుంది. ఈ నెల 28న విచారణకు హాజరుకావాలని చంద్రారెడ్డికి నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే సిట్ అధికారుల నుంచి పూర్తి సమాచారం సేకరించిన ఈడీ...సిట్ ప్రిలిమినరీ ఛార్జిషీటు వేయడంతో దర్యాప్తు ప్రారంభించింది.ఆంధ్రా బ్రాండ్ పేరిట భారీగా మద్యం తయారీ అయింది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన నుంచి ఈ బ్రాండ్ భారీగా కొనుగోళ్ళు జరిగాయి. ఇపపటికే సిట్ అధికారుల నుంచి మద్యం కేసుకు సంబంధించి పూర్తి సమాచారం ఈడీ సేకరించింది. ఇక వరుసగా దర్యాప్తు ప్రారంభించాలని ఈడీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సిట్ ప్రిలిమినరీ ఛార్జిషీటు వేయడంతో దర్యాప్తు ప్రారంభించింది.

## ఆందోళన వద్దు.. త్వరలోనే మిగిలిన సొమ్ము జమచేస్తాం

### సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్


**విజయవాడ,జూలై24.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు/కళాశాలల్లో 9, 10 తరగతులు, ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న షెడ్యూల్డ్ కుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజ్ఞప్తి చేసారు.ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ ఒక ప్రకటనను విడుదల చేసింది.

రాష్ట్రంలో 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ 1,2 సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 3.93 లక్షల మంది ఉన్నారు. తల్లికి వందనం పథకంలో వీరికి సంబంధించి కొంత వాటాను కేంద్రం భరిస్తుంది. ఆ సొమ్ము బ్యాంక్ లింకేజి అయిన విద్యార్థులు/ తల్లి దండ్రుల అకౌంట్ లో మరో 20రోజుల్లో జమ అవుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వారికి ఆర్థిక వెసలుబాటు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ కేటగిరీలోని విద్యార్థులకు తమ వాటా నిధులు రూ.382.66 కోట్లు జమ చేసింది. ఈ కారణంగా 9, 10 తరగతులు చదివే ఎస్సీ డే స్కాలర్ విద్యార్థులకు సంబంధించి వారి తల్లి బ్యాంకు ఖాతాకు రూ.10,900/ , హాస్టల్ విద్యార్థుల తల్లి బ్యాంకు ఖాతాకు రూ.8,800/ చొప్పున జమ చేయడం జరిగింది.

అదేవిధంగా ఇంటర్మీడియట్ 1, 2వ సంవత్సరం చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు రూ.5,200/ నుండి రూ.10,972/ వరకు నేరుగా విద్యార్థుల సొంత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడింది.

## 120కిలోల గంజాయితో 8మంది అరెస్ట్

### - నిందితుల నుండి మూడు కార్లు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం - పరారైన మరో నిందితుడిని అరెస్టు చేసేందుకు చర్యలు - విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్



**విజయనగరం, జూలై 24 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా భోగాపురం మండలం రాజాపులోవ వద్ద భోగాపురం పోలీసులు మరియు ఈగల్ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు విజయనగరం నుండి మూడు కార్లలో వస్తున్న 8మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 47 ప్యాకెట్లలోగల 120కిలోల గంజాయిని, తొమ్మిది సెల్ ఫోన్లను సీజ్ చేసినట్లు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జూలై 24న భోగాపురం పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో రాజాపులోవ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, విజయనగరం నుండి మూడు కార్లలో వస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 47 ప్యాకెట్లులో గల 120కిలోల గంజాయి, 9 సెల్ ఫోన్లు, ఒడి 05 హెచ్ 8352 నంబరుగల ఆల్టో కారు, ఓఆర్ 15ఎం 7782 నంబరు గల సాంత్రో కారు, యుపి 24 బిఎల్ 0902 నంబరు గల షిఫ్ట్ కారును సీజ్ చేసామన్నారు. పట్టుబడిన నిందితుల్లో కొర్రా కిరణ్ (21), మనోజ్ బిసాయ్ (20), బిజేంద్ర (46), పాజిల్ (30), ముఖ్తర్ అహ్మద్ (43), రామ్మోహన్ (21), సోను (34), శిల్పి (30)లుగా విచారణలో గుర్తించామన్నారు. నిందితులు గంజాయిని ఉత్తర ప్రదేశ్, ఢిల్లీలకు రవాణా చేయాలనే ఉద్దేశ్యంతో ఒడిస్సా రాష్ట్రంకు చెందిన గంజాయి వ్యాపారులతో సంబధాలున్నాయన్నారు. అజిత దడక అలియాస్ ఒజి అలియాస్ మహేష్ దడక అనే నిందితుడు పరారయ్యారని, అతడిని త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నిందితులకు ఒడిస్సాలో గంజాయి వ్యాపారులతో ఉన్న పరిచయాలతో గంజాయిని ఒడిస్సాలో కొనుగోలు చేసి, ట్రెయిన్, కార్లలో ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు తరలించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నట్లుగా తెలిపారు.

## తిరుమల సమాచారం

## వేంకటేశ్వరస్వామి సేవలో జీవితం అంకితం

### - హైదరాబాద్ వనస్థలిపురంలోని 'ఆనందనిలయం' టిటిడికి విరాళం - విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు భక్తిభావం



**తిరుమల,జూలై 24ప్రభాత వార్తప్రతినిధి:** తన జీవితం దేవదేవుడు తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి సేవలో అంకితం కావాలని ఆకాంక్షించిన విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ వైవిఎస్ఎస్ భాస్కర్‌రావు తనకు చెందిన 3కోట్ల రూపాయలు విలువైన నివాసగృహాన్ని, 66లక్షలు రూపాయలు నగదు విరాళంగా వీలునామాతో ప్రకటించారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని 3,500 చదరపు అడుగులు గల "ఆనందనిలయం"భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశ్యంతో ఆయన టిటిడికి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామారాశారు. అంతేగాక ఆయన ఫెన్షన్ బ్యాంకు ఖాతాలో ఉన్న 66లక్షలు రూపాయలు నగదును వివిధ పథకాలకు అందేలా చూసుకున్నారు. ఈ మొత్తాన్ని గురువారం మధ్యాహ్నం ఆయన కోరిక మేరకు ట్రస్టీలు ఎం.దేవరాజ్‌రెడ్డి,వి.సత్యనారాయణ, బి.లోకనాథ్‌లు వీలునామా ప్రకారం టిటిడికి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను శ్రీవారి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. తన ఖాతాలో బ్యాంకులో దాచుకున్న నగదును టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 36లక్షలు, ఎస్వీ సర్వశ్రేయస్‌ట్రస్ట్‌కు 6లక్షలు, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్‌కు 6లక్షలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు 6లక్షలు, ఎస్వీ విద్యాదానట్రస్ట్‌కు 6లక్షలు, శ్రీవాణిట్రస్ట్‌కు 6లక్షలు విరాళంగా అందించాలని ఆయన వీలునామాలో కోరారు. ఈమేరకు ట్రస్టీలు ఈ మొత్తాన్ని టిటిడికి అందించారు. ఈ సందర్భంగా తిరుమలలో భాస్కర్‌రావు ట్రస్టీలను టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆలయ గోపురాలు, ప్రాంగణం అలంకరణలు



**తిరుమల,జూలై 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడాదిలో తొమ్మిదిరోజులు వరుసగా జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు కలియుగవైకుంఠంగానే టిటిడి అలంకరణలతో తీర్చిదిద్దుతుంది. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 23నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమలలో ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. తొమ్మిదిరోజులు పాటు జరిగే దేవుని ఉత్సవాలకు దేశవిదేశాల ఉండి అశేషంగా భక్తులు తరలివస్తారనే ముందుచూపుతో అన్ని విధాలా అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు,గ్యాలరీలు నిర్మాణం, ఆలయానికి ఎదురుగా చలువపందిళ్ళు, జర్మన్‌షెడ్లు,ఆస్థాన మండపం వద్ద భక్తులు వానకు తడవకుండా ఉండేలా షెడ్లు నిర్మాణం జరుగుతోంది. ఆలయం పై బాగంలో విద్యుత్అలంకరణలు, ఆలయ ప్రాంగణం ప్రహారీగోడలపై ఆధ్యాత్మికత ఉట్టిపడేలా విద్యుద్దీపాల చిన్నపాటి కటౌట్లు ఏర్పాటుచేసే పనులు మొదలయ్యాయి.

## అన్నప్రసాదం ట్రస్ట్‌కు భూరి విరాళం - రూ.2కోట్లు అందజేత

తిరుమల, జూలై 24ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు భక్తులైన దాతలు తమ వంతుగా విరాళాలందించి అవసర మైన వారికి సేవ లందించేందుకు ముం దుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలిఅనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఓ దాత భూరిగా 2కోట్ల రూపాయలు విరాళం అందించారు. గురువారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన ట్రినిటి కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు వేర్వేరుగా చెక్కుల రూపంలో ఆ సంస్థ ప్రతినిధులు 2కోట్లు విరాళాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన రైల్వే కాలనీలు

### - కాలనీలను సందర్శించిన డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, జూలై 24,ప్రభాతవార్త** అసాంఘిక శక్తులకు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రమైన గుంతకల్లు రైల్వే కాలనీలు అడ్డాగా మారింది. పట్టణంలో అధికభాగం రైల్వే ప్రాంతాలతోనే ఉంది. ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గం దక్షిణాదిన పోర్టర్ లైన్, శాంతినగర్, అరవింద్ నగర్,రైల్వే కోర్టు, ట్విన్‌లైన్,రైల్వే గ్రౌండ్,కమ్యూనిటీహాల్, డివిజనల్ రైల్వే ఆసుపత్రి, విద్యుత్ లోకోషెడ్,డీజిల్ షెడ్,డిటిటిసి,ఇంజనీరింగ్ ట్రైనింగ్ సెంటర్,డిఇఎన్ సెంట్రల్ తదితర కార్యాలయాలు వందలాది రైల్వే సిబ్బంది,క్వార్టర్సులు ఉన్నాయి. అలాగే ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గం ఉత్తరాదిన డిఆర్ఎం కార్యాలయం, రైల్వే ఎస్పీ కార్యాలయం,వివి నగర్,ప్రభాత్ నగర్,మోహిద్దీనాబాద్,హనుమాన్ నగర్‌లలో వివిధ రైల్వే కార్యాలయాలు,రైల్వే సిబ్బంది నివాసగృహాలు,అతిథి గృహాలున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సంబంధిత రైల్వే అధికారులు ఇటీవల కాలంలో రైల్వే ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రహారీగోడలను సైతం నిర్మిస్తున్నారు. అర్బన్ సిఐ మనోహర్ పర్యవేక్షణలో వన్‌టౌన్ పోలీసులు,రోజుకు రెండు పర్యాయాలు రైల్వేకాలనీలలో గస్తీ తిరుగుతున్నారు. ముఖ్యంగా డీజిల్ షెడ్ రోడ్డులోని అంబేద్కర్ పార్క్, సమీప ప్రాంతాల్లో శాంతినగర్ వాటర్ ట్యాంకుల వద్ద పట్టపగలు బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సేవించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. సమయం చూసి కాపుకాసి ఇళ్లలో చొరబడటం దొరికింది. దొరికినకాటికి చోరీలకు పాల్పడటం సర్వసాధారణమైంది. ఇటీవల ఓ లోకోపైలెట్ ఇంటిలో చొరబడిన వ్యక్తులను ఇంటి యజమాని పట్టుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

## కామన్‌వేడినీళ్ల స్నానపుగదులు క్లోజ్

**తిరుమల,జూలై 24ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమ లలో సామాన్య భక్తులకు వేడినీళ్ళు అందించే కామన్‌స్నానపుగదుల ు మూతబడ్డాయి.ఈ గదులు గత నెల రోజులుగా తెరచు కోలేదు. వినియోగం లోకి తీసుకురాక మూతబడినవి.

## తిరుమలలో మరో మినీసచివాలయం!

### - పాత అన్నపూర్ణ క్యాంటీన్ స్థానంలో అధునాతన సిఆర్ఓ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రప్రభుత్వం తరహాలో అనేక శాఖలతో పాలనసాగించే సచివాలయం తరహాలో హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో మినీసచివాలయం(తిరుపతిలోని పరిపాలనభవనం)లాగే తిరుమలలో కూడా మరో మినీసచివాలయం నిర్మాణానికి అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే తిరుమలలో ఉన్న కేంద్రీయ విచారణ కార్యాలయం (సిఆర్ఓ)భవనం పాతది కావడం ,భక్తుల సేవలకు తగ్గట్లు సౌకర్యాలు లేకపోవడంతో నూతన సిఆర్ఓ భవనాన్ని అత్యాధునిక హంగులతో అన్ని విభాగాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా నిర్మాణం చేయనున్నారు. దీనిపై తాజాగా టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆమోదముద్ర వేశారు. తిరుమలలో ప్రధానంగా వసతి కల్పన, దర్శనం, పరకామణి పర్యవేక్షణ, అదనపు ఇఒ కార్యాలయం, జెఇఒ కార్యాలయం ,డిప్యూటీ ఇఒలు, రెవెన్యూ,పంచాయతి విభాగాలు,కీలకమైన విజిలెన్స్ విభాగం, కమాండ్ కంట్రోల్ రూమ్ ఇతరత్రా విభాగాలు ఒక్కోచోట ఉన్నాయి. వీటన్నిటినీ ఒకే గొడుగుక్రిందకు తీసుకువచ్చేలా అందరు అధికారులు ఒకేప్రాంగణంలో అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించడంలో సమన్వ యంగా పనిచేసేలా చూడాలనేది ప్రస్తుత బోర్డు ,అధికారుల ఆలోచన. దీనిపై ఇప్పటికే తీసుకున్న నిర్ణయం మేరకు డిఎంబి రోడ్డులోని పాత అన్నపూర్ణక్యాంటీన్ భవనాన్ని సిఆర్ఓగా అధునాతనంగా నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారుచేశారు. ఈభవనం చుట్టూ సరైన పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించేదిశగా అడుగులు వేయనున్నారు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు.. టిటిడిలో ప్రస్తుతం 7,300మంది వరకు వివిధ హోదాల్లో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో 2వేలమంది వరకు తిరుమలలోనే ఉన్నారు. టిటిడి పరిపాలనలో మినీసెక్రటేరియట్ పరిపాలన కార్యాలయం సముదాయం ఉండాలనే ముందుచూపుతో అధికారులు ఆలోచన ఉంది.

## బిసి హాస్టళ్లలో క్రీడలను ప్రోత్సహించే ప్రణాళిక : మంత్రి సవిత

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E PROCUREMENT TENDER NOTICE**

| NIT No. | Name of work | Estimate Cost |
|---|---|---|
| 59/MAU61-USI0TT(RRW)/5/2025-TT | Providing BT Hot mix Road and central divider with Street lighting for Extension of Mahanadu Road from Ballemvari Street to Poranki – Nidamanuru main Road. | Rs.3355.00 Lakhs |
| 60/MAU61-USI0TT(RRW)/6/2025-TT | Widening & Providing BT Hot mix Road with central divider lighting at Ballemvari Street Road from Bandar Road to HT Line Road Junction. | Rs.2980.00 Lakhs |
| 61/ MAU61-USI0TT(RRW)/7/2025-TT | Widening & Providing BT Hot mix Road, Central Divider and Street Lighting to HT Line Road from Ballemvari Street Junction to Nidamanuru Main Road Junction. | Rs.3495.00 Lakhs |

APCRDA invites tenders for the following works for which the bids can be downloaded on AP e-procurement portal from **25.07.2025 to 11.08.2025 upto 14:00 Hrs.** Due date for submission of Bid **11.08.2025 up to 15.00 Hrs,** Technical bid opening **11.08.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

**టు, ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ విజయ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ చక్కా కౌశిక్,** తండ్రి : సిహెచ్. రాజశేఖర్, డి.నెం.23/బి-3-48, ఫ్లాట్ నెం.203, కూనపల్లి వారి వీధి, క్రిష్ రెసిడెన్సీ, రామ మహల్ లేడీస్ గేట్ రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.బి-4, నాల్గవ అంతస్తు, శ్రీ సాయి దుర్గ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, 7వ రోడ్డు, శ్రీ భారతి స్కూల్ దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ చక్కా కౌశిక్,** తండ్రి : సిహెచ్. రాజశేఖర్, డి.నెం.23/బి-3-48, ఫ్లాట్ నెం.203, కూనపల్లి వారి వీధి, క్రిష్ రెసిడెన్సీ, రామ మహల్ లేడీస్ గేట్ రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.బి-4, నాల్గవ అంతస్తు, శ్రీ సాయి దుర్గ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, 7వ రోడ్డు, శ్రీ భారతి స్కూల్ దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి చక్కా విజయ గౌరి,** భర్త : సిహెచ్. రాజశేఖర్, డి.నెం.23/బి-3-48, ఫ్లాట్ నెం.203, కూనపల్లి వారి వీధి, క్రిష్ రెసిడెన్సీ, రామ మహల్ లేడీస్ గేట్ రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.బి-4, నాల్గవ అంతస్తు, శ్రీ సాయి దుర్గ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, 7వ రోడ్డు, శ్రీ భారతి స్కూల్ దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ చక్కా కౌశిక్ (శ్రీ చక్కా రాజశేఖర్ గారి చట్టరీత్యా వారసుడు),** తండ్రి : సిహెచ్. రాజశేఖర్, డి.నెం.23/బి-3-48, ఫ్లాట్ నెం.203, కూనపల్లి వారి వీధి, క్రిష్ రెసిడెన్సీ, రామ మహల్ లేడీస్ గేట్ రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.బి-4, నాల్గవ అంతస్తు, శ్రీ సాయి దుర్గ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, 7వ రోడ్డు, శ్రీ భారతి స్కూల్ దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి చక్కా విజయ గౌరి (శ్రీ చక్కా రాజశేఖర్ గారి చట్టరీత్యా వారసురాలు),** భర్త : సిహెచ్. రాజశేఖర్, డి.నెం.23/బి-3-48, ఫ్లాట్ నెం.203, కూనపల్లి వారి వీధి, క్రిష్ రెసిడెన్సీ, రామ మహల్ లేడీస్ గేట్ రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా:** ఫ్లాట్ నెం.బి-4, నాల్గవ అంతస్తు, శ్రీ సాయి దుర్గ అపార్ట్‌మెంట్స్, శాంతి నగర్, 7వ రోడ్డు, శ్రీ భారతి స్కూల్ దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.19-08-2024**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.19-08-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.57,94,935/-** (అక్షరాల యాభై ఏడు లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.20.08.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.25.10.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 29-10-2024**న **(సాక్షి : ఏలూరు ఎడిషన్ (తెలుగు)** మరియు **హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది.19-08-2024** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

ఏలూరు జిల్లా, ఏలూరు ఎస్ఆర్ఓ, ఏలూరు మండలం, ఏలూరు, డబ్ల్యు.పి. వార్డు, 7వ రోడ్డు, శాంతి నగర్, సమీప డోర్ నెం.28-1-54 వద్ద, టి.ఎస్.నెం.87/5, 6 లోని 1188.0 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 59-4-0 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల " శ్రీ సాయి దుర్గ రెసిడెన్సీ" లోని నాల్గవ అంతస్తు నందు 1710 చ॥అ॥లు (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా & కార్ పార్కింగ్ ఏరియాతో సహా) విస్తీర్ణంతో గల ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.బి4 యావత్తు ఆస్తి శ్రీమతి సిహెచ్. విజయ గౌరి, భర్త : రాజశేఖర్ & శ్రీ సిహెచ్. కౌశిక్, తండ్రి: సిహెచ్. రాజశేఖర్ వారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.8818/2017, తేది.22.09.2017 ప్రకారం). **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం** : పాతూరి ప్రసాద్ గారి స్థలం, **పడమర** : ఆర్.కె. ఎన్‌క్లేవ్ స్థలం, **ఉత్తరం** : కార్పొరేషన్స్ రోడ్డు. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : కామన్ కారిడార్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై

తేది: 23-07-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

విచారణకు భయపడి పారిపోయే వ్యక్తి, తన నేరాన్ని తనకు తానుగా అంగీకరించినట్టే!

-వైరస్

# యువతలో రాజకీయ స్పృహ పెరగాలి

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని గ్రహించాలి. రాజకీయాలు అంటే డబ్బులు సంపాదించడం కాదు అని తెలిపాలి. సమాజం సర్వతో ముఖాభివృద్ధి చెందాలని నడుం బిగించాలి. గత చరిత్ర తిరగేయాలి. స్ఫూర్తి పొందాలి. అమెరికా సహకారం తో ఇజ్రాయెల్, పాలస్తీనా, గాజా పై చేస్తున్న అమానుష దాడులకు వ్యతిరేకంగా ఒక విద్యార్థి చేసిన ప్రసంగం యావత్ ప్రపంచాన్ని ఆలోచింప చేసింది. ఆ విధంగా నేటి మన యువత దేశంలో ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో అప్రజాస్వామిక విధానాలపై కలం, గళంవిప్పాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాప్రతినిధులుగా రావాలి. భారత రాజ్యాంగ నిర్మాతలు, సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్యసమర యోధులు ఆశించిన సమసమాజ నిర్మాణానికి, అభ్యుదయ భావాలతో పారదర్శకంగా పరిపాలన ప్రజలకు అందించడానికి యువత రాజకీయాల్లోకి రావాలిసిన అవసరం ఉంది.

ఐ.ప్రసాద రావు

ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశంగా భారత్ ప్రస్తుతం కొనసాగుతుంది. ముఖ్యంగా నేటి యువత అకడమిక్ సామర్థ్యాలు సాధించడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం దేశ విదేశాలకు పయనం అవుతున్నారు. గత మూడు దశాబ్దాలుగా సాఫ్ట్‌వేర్ రంగంలో యువత ఆరితేరి, అత్యధిక జీతభత్యాలు అందిపుచ్చుకుని 'స్వయం' అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోంది. అంతేకానీ, రాష్ట్ర రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాడానికి కనీసం ఆసక్తి చూపకపోవడం శోచనీయం. దీంతో రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో వృద్ధ నేతలు, రాజకీయ వారసులే ఈ రాజకీయ వ్యవస్థను నడుపుతున్న పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులను అందరూ పరిశీలించవలసిన అవసరం, విశ్లేషణ చేసి భారత్ భవిష్యత్తు రాజకీయ వ్యవస్థను పటిష్టం చేయడానికి, అభివృద్ధి అందరికీ అందుబాటులోకి తెచ్చే విధంగా సమున్నత రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు, వ్యవస్థ, పార్టీలు దాదాపు అన్ని వృద్ధ నేతలు, వారసత్వ నేతలతో నిండుపోయింది. దీనికితోడు అవినీతి కంపు కొడుతోంది. హత్యా రాజకీయాలు, అక్రమ సంపాదన దారులు, అఘాయిత్యానికి పాల్పడిన వారితో నిండుకుండలా పార్లమెంటు, శాసనసభలు, శాసనమండలి నిండిపోతున్న పరిస్థితి. పార్లమెంటు సమావేశాలు కానీ, శాసనసభ సమావేశాలు కానీ దాదాపు అన్ని అధికార,ప్రతిపక్ష పార్టీలు,నేతలు ఒకరు మీద ఒకరు బురద రాజకీయాలు, ఆరోపణలు చేసుకోవడం పరిపాటిగా మారింది. ప్రజా సమస్యలపై చర్చలు దాదాపు కనుమరుగవుతున్నాయి. తరచూ 'వాయిదాల పర్వం' కొనసాగుతోంది. చాలా చట్టాలు ముఖ్యంగా ఆర్థిక, సంస్కరణల బిల్లులు, అర్థవంతమైన చర్చలు లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం పొందడం జరుగుతుంది. ఇటువంటి పరిణామాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం శ్రేయోష్కరం కాదు. మెజారిటీ ఉందని అధికార పక్షం, వారు అనుకున్న బిల్లులను ఏదో ఒక రూపంలో ఆమోదం పొందడం జరుగుతుంది.కనీసం మేధావులు, ప్రతిపక్ష పార్టీల సీనియర్ నేతలు అభిప్రాయాలు సలహాలుతీసుకోకుండా ఏకపక్షంగా ఇటీవల కాలంలో అనేక ముఖ్యమైన బిల్లులు చట్టాలుగా మారుతున్న పరిస్థితి. ఉదాహరణకు యన్.ఈ.పి 2020, వక్ఫ్ బోర్డు చట్టం వంటివి ఉన్నాయి. గతంలో వ్యవసాయ చట్టాలు, రైతుల నిరవధిక పోరాటం ద్వారా రద్దు చేయవలసి వచ్చింది. అంతేకానీ పార్లమెంటు చర్చలు ద్వారా కాలేదు అని గ్రహించాలి. భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం, బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అనేక మంది యువకులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో యువకులు పోరుబాట పట్టారు. దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. స్వామి వివేకానంద కూడా తన ప్రసంగాలు ద్వారా యువతలో చైతన్యం నింపారు. శ్రీశ్రీ వంటి రచయితలు యవ్వన కాలంలోనే కలంతో సమాజాన్ని చైతన్యవంతం చేసారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఆరితేరినవారే. మరి నేటి యువత కేవలం తమ వ్యక్తిగత జీవితం, అభివృద్ధికే పరిమితం అవుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. యువత రాజకీయ రంగ ప్రవేశం చేయాలి. దీనికి ప్రధాన




కారణం ప్రస్తుత రాజకీయాలు 'ఖరీదుగా' మారిపోయా యి. పంచాయతీ వార్డు మెంబర్ ఎన్నిక నుంచి దేశ పార్లమెంట్ సభ్యులు ఎన్నిక వరకు లక్షలు నుంచి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో సామాన్య, పేద మధ్యతరగతి యువత నేటి ఎన్నికలరంగం నుంచి దూరంగా నిలబడి ఉంది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిపోయింది. దీనికి తోడు 'రాజకీయ నేతలు వారి కుటుంబ సభ్యులను వారసత్వంగా' ముందుగా ప్లాన్ ప్రకారం ఎస్టాబ్లిష్ చేయడం జరుగుతుంది. అన్నిటికీమించి, తల్లిదండ్రులు తమ పిల్లలను ఉద్యోగస్తులుగా, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లుగా, డాక్టర్లుగా చూడాలనుకుంటున్నారు తప్పా, ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలో లేరు. దీనికి కుటుంబ నేపథ్యం, రాజకీయ అవగాహన లేకపోవడం, ఇతర రాజకీయ ఆర్థిక సామాజిక అంతరాలు కారణాలుగా కనపడుతుంది. గత కాలంలో ఉన్నత చదువులు చదివే కళాశాలల్లో, యునివర్సిటీల్లో విద్యార్థులకుసంఘాలు ఉండేవి. ఎన్నికల్లో పోటీ చేయడం, రాజకీయ అవగాహన కలిగి ఉండటం, చర్చలు, సేవలు అందించే అంశాలను తెలియజేయడం జరిగేది. విద్యార్థి దశలోనే లోకల్ సమస్యలు, జాతీయ అంతర్జాతీయ ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉండే పరిస్థితి. ముఖ్యంగా సోషల్ సైన్సెస్ వంటి సబ్జెక్ట్స్ ఎక్కువగా చదివే పరిస్థితి. దేశం కోసం, సమాజ కోసం మంచి చేయాలనే తపన, సేవాభావం కలిగి ఉండే విధంగా తర్ఫీదు ఉండే పరిస్థితి. నేడు కేవలం 'స్టెమ్' వంటి సబ్జెక్ట్‌లకే ఎక్కువ మంది పరిమితం అవుతున్నారు. దీంతో యువత రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన, ఆసక్తి చూపకపోవడం గమనించవలసిన విషయం. కొన్ని చోట్ల ఓటు వేయడానికి కూడా బద్ధకంగా ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. మరి ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో ఉన్న అనేక ఆర్థిక, సామాజిక రాజకీయ అంతరాలు తగ్గించాలంటే, రాజ్యాంగ ఆశయాలు నెరవేరాలంటే ప్రతీ పౌరుడు ఆలోచన చేసే సమయం ఆసన్నమైంది.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు సేవా భావం కలిగించే విధంగా తర్ఫీదు ఇవ్వాలి. రాజకీయ వ్యవస్థను పటిష్టం చేయడానికి, పారదర్శకంగా పరిపాలన ప్రజలకు అందించాడానికి తమ పిల్లలను ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించాలి. విద్యార్థులు కూడా కేవలం తమ అకడమిక్ చదువులకే పరి మితం కాకుండా, జాతీయ అంతర్జాతీయ ఆర్థిక రాజకీయ పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలి. గతంలో అనేక మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు విడిచి పెట్టి దేశ రాజకీయాల్లో ప్రముఖ పాత్రపోషించారు. ముఖ్యంగా డాక్టర్లు, న్యాయవాదులు అనేక మంది గతంలో దేశ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు.ఒక డాక్టర్ గా, ఇంజనీర్‌గానే కాకుండా ఒక మంచి రాజకీయ నాయకు డుగా కూడా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవచ్చు అని యువత గ్రహించాలి. దేశంలో ఉన్న అవినీతి, అక్రమ సంపాదన, అఘాయిత్యాలు, అంతరాలు తగ్గించాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి.గుత్తాధిపత్యంగా ఉన్న, ఏకపక్షంగా ఉన్న రాజకీయ పార్టీలకు ధీటుగా యువత రాజకీయాల్లోకి రావాలి.యువత తలుచుకుంటే సాధించలే నిది ఏదీ లేదు అని గ్రహించాలి. రాజకీయాలు అంటే డబ్బులు సంపాదించడం కాదు అని తెలిపాలి. సమాజం సర్వతో ముఖాభివృద్ధి చెందాలని నడుం బిగించాలి. గత చరిత్ర తిరగేయాలి. స్ఫూర్తి పొందాలి. అమెరికా సహకారం తో ఇజ్రాయెల్, పాలస్తీనా, గాజా పై చేస్తున్న అమానుష దాడులకు వ్యతిరేకంగా ఒక విద్యార్థి చేసిన ప్రసంగం యావత్ ప్రపంచాన్ని ఆలోచింప చేసింది. ఆ విధంగా నేటి మన యువత దేశంలో ప్రస్తుతం ఉన్న రాజ కీయాల్లో అప్రజాస్వామిక విధానాలపై కలం, గళం విప్పాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా ప్రతినిధులుగా రావాలి. భారత రాజ్యాంగ నిర్మాతలు, సంఘసంస్కర్తలు, స్వాతంత్ర్యసమర యోధులు ఆశించిన సమసమాజ నిర్మాణానికి, అభ్యుదయ భావాలతో పారదర్శ కంగా పరిపాలన ప్రజలకు అందించడానికి యువత రాజకీయాల్లోకి రావాలిసిన అవసరం ఉంది. •

# కాగితాల్లోనే గిరిజన సంక్షేమం!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్య సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపు నిండా తిండి లేక, పౌష్టికాహారం లోపించి ఎందరో గిరిపుత్రులు క్రమేపీ కనుచూపు కోల్పోతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది గిరిజన బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఏ లోపంతో అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటి మానవుడు చేస్తున్న దోపిడీలతో నేటికీ గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న వేలాది కోట్ల నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా వారి కోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసినా ఆశించిన మేరకు ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా ఎన్నో వేలాది గిరిజన గ్రామాలకు, గూడాలకు రహదారి సౌకర్యాలు లేవు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామలు ఎన్నో ఉన్నాయి. ప్రాణాపాయ స్థితుల్లో కూడా డోలె కట్టి మోసుకుపోతున్న దృశ్యాలు నేటికీ కన్పిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా గిరిజన ప్రాంతాల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ముఖ్యంగా రోడ్లు లేకపోవడంతో వర్షాకాలంలో ఎలాంటి ఆపద వచ్చినా వైద్య సహాయం కోసం గ్రామాలు దాటలేని పరిస్థితి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రహదారులులేని గిరిజన గ్రామాలకు రోడ్లు వేయించే ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఇక ఆరోగ్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు, చేస్తున్నారనే చెప్పొచ్చు. ఎండాకాలం పోయి, వర్షాకాలం ఆరంభమైన సమయంలో పాత నీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా వంటి వ్యాధులు విజృంభించడంతో ఎందరో గిరిపుత్రులు అసువులు బాస్తున్నారు. వాస్తవంగా ఆదివాసుల ఆరోగ్యపరిస్థితి అధ్యయనం చేసేందుకు ప్రఖ్యాత గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అభయ్ బంగ్ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం కమిటీని నియమించింది. ఆ కమిటీ గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి సమగ్ర అధ్యయనం అనంతరం 2018లో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అందులో ఎన్నో విస్తుపోయే విషయాలు వెల్లడించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్పైశాతం ఆదివాసి ప్రాంతాల్లోనే వెలుగు చూస్తున్నాయని, ప్రతినలుగురు గిరిజనుల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని తెలిపింది. మరొకపక్క దేశంలో ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆదివాసుల్లో పొగాకు వినియోగం ఎక్కువగా ఉందని, దానివల్ల జరిగే హాని గురించి వారికి అంతగా అవగాహన కల్పించకపోవడంతో పదిహేనేళ్ల వయసు నుంచే దీనికి అలవాటుపడుతున్నారు. ఫలితంగా అధికశాతం క్షయవ్యాధిబారిన పడుతున్నట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు. ఇక ఐదేళ్లలోపు ఆదివాసి చిన్నారుల్లో నలభైశాతం పౌష్టికాహారం కొరవడి వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేక గిడిసబారిపోతున్నట్లు కమిటీ గమనించింది. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి దీనిని అధిగమించి వారికి కేటాయించిన నిధులు వారి సంక్షేమం కోసమే ఉపయోగించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అందులో భాగంగా 1970లో సాంఘిక సంక్షేమ శాఖ నుంచి విడదీసి ప్రత్యేక గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. అదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావు తొలిగిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిల ఏర్పాటుకు నాంది పలికారు. అప్పటి నుంచి రాష్ట్రంలో ఏర్పాటైన తొమ్మిది ఐటిడియేల ద్వారా వందలాది కోట్లు యేటా వెచ్చిస్తూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. భవనాలు నిర్మిస్తున్నారు. డాక్టర్లు కిందిస్థాయి ఉద్యోగులను నియమిస్తున్నారు. కానీ వారిని గిరిజన ప్రాంతాలకు పంపి సకాలంలో వైద్యసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. అందుబాటులో ఉండడం లేదనేది కాదనలేని వాస్తవం. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకం, నకిలీవి కావడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యంవైపు మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని కొందరు ఆరోగ్యం చెడగొట్టుకుంటుండగా మరికొందరు ప్రాణాలే తీసుకుంటున్నారు. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య, వైద్యం వంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

విషం ఒకసారి మాత్రమే పని చేస్తుంది. కానీ చెడు గ్రంథం నిరంతరాయంగా ప్రజల మనసుల్ని కలుషితం చేస్తూంటుంది.



జాన్ ముర్రే

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.



కాథరింగ్

# ప్రజావాక్కు



## షుగర్ మాత్రలు అందుబాటులో ఉంచాలి

రాష్ట్రవ్యాప్తంగా మధుమేహగ్రస్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ ఉంది. మారుతున్న జీవన శైలితో షుగర్ లెవల్స్‌కూడా రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 25ఏండ్ల వయస్సు దాటిన వారిలోనూ షుగర్ బయటపడుతోంది. ఈ క్రమంలో ఇన్సులిన్ వినియోగించే వారి సంఖ్య పెరిగింది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీలతోపాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియాలోనూ షుగర్ ఇన్సులిన్ నిల్వలు నిండుకున్నాయి. దాదాపు మూడు నెలలుగా సరఫరా నిలిచిపోవడంతో మధుమేహ బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక భారంతోబయటకొనలేక, సర్కార్‌ఆస్పత్రుల్లో అందుబాటులో లేక మరోవైపు రోగుల్లో షుగర్ లెవల్స్ పెరుగుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. కొన్ని ఆస్పత్రుల్లో నో స్టాక్‌బోర్డులు ఏర్పాటుచేయగా మరికొన్నిఆస్పత్రుల్లో నిల్వలు లేవని వెనక్కి పంపిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లా ఆసుపత్రుల్లో షుగర్‌ను తగ్గించే మందులు ఇంజెక్షన్‌లు అందుబాటులో ఉంచాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాల్ పల్లి జిల్లా

## ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నియంత్రించాలి

ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ యువతను వేగంగా ముప్పుతెచ్చే మాయా వలగామారాయి. క్రీడలు, ఫాంటసీ గేమ్స్ పేరిట నడుస్తున్న ఈ యాప్స్‌డబ్బు ఆశ చూపించి విద్యార్థులు, నిరుద్యోగులను అప్పులఊబిలోకి నెట్టేస్తున్నాయి. చాలాసందర్భాల్లో ఆర్థిక భారం భరించలేక యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రస్తుతంఉన్న చట్టాల్లో బెట్టింగ్‌కుసంబంధించిన నిర్వచనం స్పష్టంగా లేకపోవడం వల్ల ఈ యాప్స్ ఖిస్కిల్ గేమ్స్ పేరిట చట్టాలను దాటవేస్తున్నాయి. అయితే గేమ్‌లు పేరుకుగానీ, గెలుపోటములు పూర్తిగా డబ్బుపై ఆధారపడుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

## నైతిక విద్యను బోధించాలి

చదువుతోపాటు విద్యార్థులుమంచితనం,నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత వంటి నైతిక విలువలతో పెరుగుతుంటేనే సమాజానికి వారు ఆస్తిగా మారగలుగుతారు. పాఠశాల స్థాయిలోనుంచే నైతికబోధన కార్యక్రమాలను ప్రవేశపెట్టాలి.మంచి,చెడుమధ్యతేడావివరించేబోధన అవసరం.

- ఎమ్. రాజేష్, నల్గొండ

## కృత్రిమ మేధతో ఎన్ని లాభాలో అన్ని నష్టాలు

ఈ మధ్య అందరి నోట కృత్రిమ మేధ ఉపయోగం వలన ఎన్ని లాభాలు పొందవచ్చునో, ఎంతబాగా అన్నిరంగాలలో అభివృద్ధి చెందవచ్చునో దేశాధి, రాష్ట్రాల నేతలు ఈ సాంకేతిక విద్యకు ప్రథమ తాంబూలం ఇచ్చిగౌరవిస్తున్నారు.మోకాళ్ళ ఆపరేషన్లు, గుండె శస్త్రచికిత్సలు ఈ మేధ ఉత్పత్తి చేసిన రోబోలతో చేయిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ అనేకోర్సును అన్నిఇంజనీరింగ్ కాలేజీల్లోనూప్రవేశపెట్టారు.అంతా బాగానేఉంది.ఈ విజ్ఞానం ముదిరి అనేక ఆ సాంఘిక అరాచక విన్యాసాలకు దారితీస్తోంది. స్త్రీల ఫొటోలు తీసి వారిని అసభ్యంగా చూపిస్తున్నారు. ఈ మధ్య అమెరికా మాజీ ప్రెసిడెంట్ అయిన ఒబామాను ప్రస్తుత ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ సమక్షంలో చేతులు వెనక్కు కట్టి కారాగారంలో పెట్టినట్టు అన్ని రకాల మీడియాలలో విస్తృత ప్రచారంచేసారు. ఇది అత్యంత అవమానకరమైన సన్నివేశం. దీన్ని ప్రపంచ దేశాలన్ని చాలా సీరియస్‌గా భావించి ఖండించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## తెలంగాణకు నీళ్ల శాతం పెంచాలి

గోదావరి బనకచర్ల వివాదం ముదిరి పాకాన పడుతోంది. ఈ బేసిన్‌ల గురించి రైతులు కూడా తెలుసుకుంటున్నారు. చైతన్యవంతులుఅవుతున్నారు.అది తెలంగాణ ఉద్యమం ద్వారా వారికి వచ్చిన చైతన్యం ఎందుకంటే ఉద్యమ నినాదమే నీళ్ళు, నిధులు, నియామకాలు కావున ఈనీళ్లు తెలంగాణకే ప్రాణావసరం. తెలంగాణలో గోదావరి 79శాతం కృష్ణ 68శాతం పారుతుంది. పారకం ఆధారంగా నీళ్లు ఇచ్చిన తెలంగాణ లో గోదావరిలో నీటి వాటా ఎక్కువగా దక్కాలి. ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. మహబూబ్ నగర్ వలసలు తెలంగాణ ఉద్యమంలో ఒకప్రధానఅంశంగా ఉంది కావున కృష్ణనదినీళ్లు తీసుకరావాలి.

-భారత అవినాష్, జనగామ

## మీటింగ్‌లు పెట్టొద్దు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నఎస్సీ, ఎస్టీ, బీసీ, భవనాలలో, డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ భవనాలలో రాజకీయపార్టీల మీటింగ్స్ పెట్టొద్దు అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక ఆర్డర్ జారీ చేయాలి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ భవనంలో జాతీయ పార్టీలు, సీ.పీఐ. వంటి రాజకీయ పార్టీల మీటింగ్స్ పెట్టిన ఆపార్టీ నేతలపై చట్టరీత్య చర్య తీసుకోవాలి. కుల సంఘాల మీటింగ్ ఏర్పాటు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శాంతి చర్చలకు ఉక్రెయినే ముందడుగు వేయాలి


కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చే స్థితిలో ఉంది. రష్యా చేస్తున్న దాడులతో కుంగిపోయిన ఉక్రెన్‌కు అగ్రదేశం, జర్మనీ, నెదర్లాండ్ దేశాలు ముందుకు వచ్చాయి. వీటితోపాటు నాటో కూటమి తోడైందని భోగట్టా. రష్యా దాడులు అడ్డుకోవడంలో ఉక్రెయిన్‌కు అండగా ఈ దేశాలు రక్షణగా 'ప్యా ట్రియట్' క్షిపణులను అందిస్తోందని సమాచారం. ఈ ప్యాట్రియట్ క్షిపణులు రష్యా ప్రయోగించే డ్రోన్లు, విమానాలను అడ్డుకుంటుందని నాటో కమాండర్ క్రిస్టాఫర్ గ్రీన్ కెవిచ్ ప్రకటించారు. అయితే ఈ ప్యాట్రియేట్ క్షిపణులకు రుసుం చెల్లించాలని అగ్రరాజ్యం పేర్కొంది.సుమారు పది దేశాలు ఇటువంటి వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఏవి కలిగి ఉన్న అగ్రదేశానికి సాటి రావు. 60 నుంచి 160 కిలోమీటర్ల వరకు బాలిస్టిక్ క్షిపణులు నివారించడానికి ఇవి దోహదపడతాయి. రష్యా ప్రయోగించే కలిబర్, ఇస్కాండర్ క్షిపణులను నాశనం చేయగలవు. వీటి లక్ష్యలను చూసి రష్యా ఎటువంటి ఆందోళనకుగురికాలేదు. పై హెచ్చు మా ఆత్మ విశ్వాసమే మా బలం. అటువంటి వాటికి, మేము ఎన్నటికీ బెదరం వాటిని కూడా పతనం చేయగల సత్తా మా రక్షణ వ్యవస్థకు ఉంది. ఇలా పరస్పర మాటల ప్రచ్ఛన్న యుద్ధంతో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ఆగే దిశలో లేదు. శాంతికి కృషి చేయాలనే తలంపు లేకపోవడం, పైగా ఉక్రెయిన్‌కు తగిన సహాయం చేస్తామని యూరోపియన్ దేశాలు ప్రకటించడం యుద్ధం భీకరంగా కొనసాగే లక్షణాలు పొడచూపుతున్నాయి.విశ్వంలో భారత్ ఒక్కటే శాంతికి కృషి చేసే దేశంగా పేరుఉంది. భారత్, రష్యాను బుజ్జగిస్తే యుద్ధం ఆగి పోయే పరిస్థితి ఉంది. కాని భారత్‌కు ఆ అవకాశం దొరకలేదు. అవకాశం వచ్చినా రష్యా పర్యటనకు భారత్ ప్రధాని మోదీ వెళ్ళినా పుతిన్ తో భేటీ అవ్వడం, " ఇది యుద్ధల యుగం "కాదు. మీరు శాంతికి అడుగు వేయాలి అని చెప్పడం, అదే దిశలో ఉక్రెన్ అధ్యక్షుడు జెలెన్ స్కి ఒక యుద్ధ పిపాసి తో భారత్ ప్రధాని కలవడం విచార కరం అని యుద్ధం ఆగే మార్గాలు భారత్‌చేసే ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరు అయింది. వీటిమీద ఇక వ్యాఖ్యనించడం వృధా అని, జెలెన్ స్కి అగ్రదేశంపైనే నమ్మకం పెట్టుకోవడం, అగ్రదేశం పంపిణీ చేస్తున్న ఆయుధాలను వాడటం మాకే విజయం దక్కుతుందని అనుకోవడం భ్రమ. రష్యా దాడిలో అస్తవ్యస్తమైన ఉక్రెయిన్ ఎప్పటికీ రష్యాను గెలవలేదు. అందుకే ఉక్రెయిన్ అగ్రదేశం, యూరోపియన్ దేశాల మద్దతుపై ఆధారపడింది. ఉక్రెయిన్ అదుపులోకి వచ్చేందుకు, పూర్తిగా నాశనం చేసేంత వరకు రష్యా దాడులను ఉక్రెయిన్ అడ్డుకోలేదు. అందుకే ఉక్రెయిన్ 'ప్యా ట్రియేట్' క్షిపణులను ప్రయోగించడానికి సిద్ధమైంది. అందుకే రష్యా మేము దేనికి బెదరం అనే ధీమాతో ఉంది. యుద్ధంతో ఆర్థికంగా దేశాలు నష్టపోతాయి. వివిధ రాజకీయాలు దేశాలను చుట్టుముడతాయి. జెలెన్ స్కి ఇతర దేశాలపై ఆధారపడటం తప్పా ఏమి చేయలేని స్థితి. అతను అన్ని ఆలోచించి రష్యాతో శాంతికి బాటలు వేస్తే యుద్ధం ఆగుతుంది. పౌరుల కోసం, దేశ భద్రత కోసం, పురోభివృద్ధి కోసం జెలెన్ స్కి ఈ ప్రతిపాదన చేయాలి. ఒక అడుగు ముందుకు వేసి, ఒక దేశ అధ్యక్షుడిగా తన దేశాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే రష్యా దాడులతో ఉక్రెయిన్ ఎంతో నష్టాన్ని మూటగట్టుకుంది. అనేక అందమైన భవనాలుకూలిపోయాయి. వాటి పునర్నిర్మాణం బహుకష్టం. రష్యాకునష్టం వచ్చినా అది తట్టుకోగలదు. సామ్యవాదం అక్కడ ఉంది. ఉక్రెయిన్ ఇతర దేశాల ఆయుధాలతోనే రష్యాను ఢీ కొడుతోంది. తాజాగా ఆస్ట్రేలియా కూడా ఉక్రెయిన్‌కు సహాయం అందించటానికి ముందుకు వచ్చింది. ఇలా దేశాలుఉక్రెయిన్‌కు అండగా ఉంటున్నాయి. జెలెన్‌స్కి దేశాలపైఆధారపడటం మానుకోవాలి. తానే స్వయంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కావాలి. తన డిమాండ్లు ఆయన ముందుకు తేవాలి. ముఖ్యంగా ఉక్రెయిన్ అభివృద్ధికి మాట పొందాలి. తన స్వీయరక్షణకు అండగా ఉండాలని,ఉక్రెయిన్‌కు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందించాలని రష్యాను కోరాలి.సమస్యను అతనే పరిష్కారం చేయాలి. దేశాల అండనే ఉక్రెయిన్ కొంప ముంచింది. అదే అతను చేసిన తప్పు. ఎవరో ఏదో చేస్తాం అనే భ్రమలోనే జెలెన్ స్కి ఉన్నాడు. తనకు అండగాఉన్న దేశాలతోనే రష్యాతో పోరాడుతున్నాడు. అందరూ సహాయం చేస్తామని అంటున్నారే కాని యుద్ధం ఆపే మాటలు ఎవరు తీసుకురావడం లేదు. అందుకే ఉక్రెయిన్‌కు ఎంత సహాయం చేసినా రష్యాను ఏమిచేయలేదు. అనవసరంగా దేశ పౌరుల ప్రాణాలు పోతాయి, సైన్యం కూడా దీర్ఘకాల యుద్ధంతో నీరసపడి పోయింది. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం అయింది. బేషాజాలకు పోకుండా దేశ సంక్షేమం కోసం తన ప్రవర్తన మార్చుకోవాలి. రష్యాతో శాంతి చర్చలకు తానే ముందుకు రావాలి. •

# విద్యావ్యవస్థలో ప్రమాణాలు మెరుగుపడాలి..

డాక్టర్. వై. సంజీవ కుమార్

నాటి విద్యావ్యవస్థలో ఆధునిక వసతులు లేకున్నా, ఉపాధ్యాయులు, లెక్చెరర్లు, ప్రొఫెసర్లు నిజాయితీగా, నిబద్ధతతో ప్రతి విద్యార్థిపట్ల శ్రద్ధ తీసుకోని, నాణ్యమైన విద్యను అందించేవారు. అప్పటి చిన్నారులే నేడు అత్యున్నతమైన స్థానాలలో ఉన్నారు. కఠినమైన దండన విధించే స్వేచ్ఛ ఉండేది విద్యాపకులకు. నేటి విద్యా వ్యవస్థలో అన్ని ఆధునీకమే అయినా సరైన విద్యను అందించలేకపోతున్నారు. నేడు అన్ని హంగులు,ఆర్భాటాలే, ప్రచారంలో తల్లిదండ్రుల ఆలోచనలను, ఆశలను గాలిలో విహరింప చేస్తున్నారు. నాడు ఉన్నతమైన విద్యలోకి అడుగు వేయడానికి పిల్లల మైండ్ సర్దుబాటు అవుతుందా లేదా, ఆ చదువుకు తట్టుకోగలరా లేదా అనేవి అన్ని అలోచించి అడుగు ముందుకు వేసేవాళ్లు. నేడు ప్రతి తల్లిదండ్రి కోరిక పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు, పెద్ద ఉన్నతమైన స్థానంలోకి వెళ్ళాలి అనే ఆశలతోనే ఉంటున్నారు. వీళ్ల ఆలోచనలకూ తగ్గట్టు కార్పొరేట్ విద్యాసంస్థలు గాలిలో మేడలు కట్టిస్తున్నారు. తల్లిదండ్రులు తమ స్తోమతను మించి అడుగు ముందుకు వేస్తున్నారు. మరీ ముఖ్యంగా తమ పిల్లలు వత్తిడిని తట్టుకోగలరా లేదా అనేది ఆలోచించడం మానేశారు. ఉపాధ్యాయుల దండనకు కూడా తల్లిదండ్రులు యుద్ధానికి వెళ్తున్నారు. చదువుల్లో వెనకపడ్డాము అని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, చదువు అందరికి అవసరమే అలా అని ప్రాణాలు తీసుకునే చదువులు అవసరం లేదు. తల్లిదండ్రుల అత్యాశకు విద్యార్థులు వత్తిడికి లోనవుతూ బలిదానం చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు క్షేత్రస్థాయి పరిశీలన చేయడంలేదు. విద్యార్థులకు సరైన అవగాహనా కలిపించే వాళ్లు కరువైనారు.ప్రమాదం జరిగినప్పుడే హడావుడి చేసి మర్చిపోతున్నారు. నేటి విద్యావ్యవస్థలో వంద శాతంలో నుంచి 0.01 శాతం మంది మాత్రమే ఉన్నతచదువులో రాణిస్తున్నారు.మిగితా 99.99విద్యపట్ల అవాహనలేకపోవడం, వత్తిడికి లోనవడం, అనేక ఇతర కారణాల వలన మధ్యలో విఫలమవుతున్నారు. మరి కొందరు అన్నిట్లో ఉన్నతమైన మార్కులు వచ్చినా, చదివిన చదువులో ప్రాక్టికల్ నాలెడ్జి లేకపోవడం వలన కూడా విఫలమవుతున్నారు. పదవతర గతి తరవాత సరైన అవగాహనా లేకపోవడం వలననే అనేక మంది విద్యార్థులు వేసే తప్పటడుగు వాళ్ల జీవితాలలో భారీమూల్యం చెలించుకోవలసి వస్తుంది. పలానా వాళ్ల ఈ కోర్స్ తీసుకున్నారు మనము కూడా ఆ కోర్స్ తీసుకోవాలి. వాళ్ల ఈ పని



చేసారు, నేను ఈ పని చేయాలి. వాళ్ళు ఎంసెంట్‌కి ప్రిపేర్ అవుతున్నారు, నేను ప్రిపేర్ అవ్వాలి, వాళ్ళు పాలనా కాలేజీలో చేరినారు, మేము మా పిల్లలను అందులో చేర్పించాలి,అనే ఆలోచనల నుంచి బయటపడ్డప్పుడే విద్యావ్యవస్థలో వారికి ఏది అవసరం, ఏది చేయగలరు అనే మార్గం గోచరిస్తుంది. హంగు హార్బాటాలు ప్రచారం చేసుకునే విద్యాసంస్థలలో చేరాలి. అక్కడ చేరితేనే స్టేటస్ పెరుగుతుంది అనే ఆలోచనల నుంచి తల్లిదండ్రులు బయటకు రావాలి. ఎనిమిదవ తరగతి నుంచే ప్రతి విద్యార్థికి చదువులలో రకాలు, ఎం చదివితే ఏ వైపు వెళ్తే ఏవిధంగా జీవితం ఉంటుంది అనేది తెలియజేయగలిగితే పదవతరగతి వచ్చేసరికి వాళ్ల ఆలోచ నలు పరిణితి చెంది వాళ్ల విజయం సాధిస్తారు అనుకునే కోర్స్ లోనే చేరుతారు. అలానే కష్టపడతారు. విజయం సాధిస్తారు, చదువుతోపాటు చిన్నప్పటినుంచే విద్యార్థులకు ఆటల పట్ల అవగహన కలిపించే విధంగా ప్రతి శనివారం ఆటల రోజుగా నిర్ణయించి అన్ని రకాల ఆటలు ఆడిస్తే విద్యార్థులలో ఆత్మస్థైర్యంతోపాటు ఆటల్లో ప్రావిణ్యం పొందే అవకాశం ఉంటుంది. నచ్చిన ఆటను స్ఫూర్తిగా తీసుకోని ఆటలో రాణించడానికి అవకాశం ఉంటుంది. ఎప్పటికప్పుడు భవిష్యత్‌లో అన్ని రంగాలలో వచ్చే మార్పులను వివరించగలితే వాళ్ల మేధాశక్తి పెరుగుతుంది. ఉన్నతమైన ఆలోచనల తో ముందుకు సాగుతారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ విషయానికి వస్తే నేటికీమరుగుదొడ్లు, మూత్రశాలలు లేని పాఠశాలు దర్శనమిస్తాయి. ఉపాధ్యాయులు టెక్నాలజీ తగ్గట్టు విద్యార్థులకు నెరిపించే నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతిబడిలో ఉన్నతమైన ప్రమాణాలు పాటించినప్పుడే విద్యార్థులకు చిన్నప్పటినుంచే మంచి అవగాహనా అలవర్చుకోవడానికి అవకాశముంటుంది. విద్యా వ్యవస్థను ఎప్పటికప్పుడు ఆధునీకరించుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికుంది. తల్లిదండ్రులు కూడా పాఠశాలలో, కళా శాలల్లో చేర్పించాము, మా పనైపోయింది అనే భావననుంచి బయటకు వచ్చి వాళ్ళు ఎలా చదువుతున్నారు, వాళ్ల విద్యాప్రమాణాలు ఎంతవరకు మెరుగుపడ్డాయి, పిల్లల ప్రవర్తన ఎలాఉంది అన్ని గమనిస్తూ లోపాలను సరిచేస్తూ ఉన్నప్పుడే వాళ్ల ఉన్నతమైన చదువు చదవడానికి అవకాశం ఉంటుంది. ఉన్నతమైన స్థానాలను పొందేమార్గం ఏర్పడుతుంది. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాల నుంచి మినహాయింపు ఇచ్చి ఉపాధ్యాయులను ఉపయోగించుకోవడం తగ్గించి వాళ్ల పిల్లలకు బోధించే విద్యకు మెరుగైన ప్రమాణాలు జోడించి ప్రతి సంవత్సరం ఒక నెలరోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వగలిగితే ఉపాధ్యాయులు కూడా విద్యలో మెరుగవుతారు. విద్యార్థులకు మరింత సరికొత్త విద్యను అందించే అవకాశం ఉంటుంది.మార్పు ఒక్కరోజుతో సాధ్యంకాదు, నిరంతర ప్రక్రియ మార్పులు కొనసాగించినంతకాలం విద్యలో అనేక పెనుమార్పులు సంభవిస్తాయి.చదువును ఆధునీకరణ చేయడానికి అవకాశం ఉంటుంది. •

# థాయ్, కంబోడియా మధ్య 'వార్'!



## గ్యాస్‌స్టేషన్లపై రాకెట్లతో దాడులు.. 12 మంది మృతి

### ఆగ్నేయాసియాలో పరిస్థితులు ఉద్రిక్తం

**బ్యాంకాక్, జూలై 24:** రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్- ఇరాన్, ఇజ్రాయెల్-హమాస్ తర్వాత ఇప్పుడు మరో రెండు ఆసియా దేశాలు యుద్ధం బారిన పడ్డాయి. థాయ్‌లాండ్, కంబోడియా దేశాలమధ్య చాలా యేళ్లుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదం మళ్లీ తీవ్రమైంది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. రెండు దేశాల మధ్య సరిహద్దుల్లో కాల్పులు జరిగాయి. అదే సమయంలో థాయ్‌లాండ్ వైమానిక దళం కంబోడియాలోని రెండు సైనిక స్థావరాలపై దాడి చేసింది. ఈదాడుల్లో కంబోడియా సైనిక స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కంబోడియా దాడిలో థాయ్‌లాండ్‌లోని ఒక గ్యాస్‌స్టేషన్ ధ్వంసమైంది. దీని తర్వాత అనేక మీడియా నివేదికలలో థాయ్‌లాండ్ కంబోడియాపై వైమానికదాడులు చేసిందనికూడావార్తలు వస్తున్నాయి. థాయ్‌లాండ్‌లోని గ్యాస్‌స్టేషన్‌పై కంబోడియా బిఎం-21 రాకెట్‌తో దాడిచేసింది. దీంతో బ్యాంకాక్‌లో కలకలంరేగింది. ప్రాణలు కాపాడుకోవడానికి సైనికులు అనేక చోట్ల నేలపై పడుకని ఉన్నారు. ఈ సమయంలో చాలా మంది ప్రజలు గాయపడినట్లు నివేదికలు వస్తున్నాయి. ఇప్పటి వరకు అందిన ధ్రువీకరించని నివేదిక ప్రకారం.. ఈ ఘర్షణల్లో 12 మంది మరణించారు. చాలా మంది పిల్లలు, సాధారణపౌరులు గాయపడ్డారు.

**అమెరికా తన పౌరుల కోసం అడ్వైజరీ జారీ**

థాయ్‌లాండ్, కంబోడియా దేశాలమధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా రాయబార కార్యాలయం తన పౌరుల కోసం భద్రతా అడ్వైజరీని జారీ చేసింది. థాయ్‌లాండ్‌లోని అమెరికా కాన్సులెట్ తన పౌరులకు ఈ నెల 24న థాయ్‌లాండ్, కంబోడియాలో రాకెట్, అర్టిలరీ గన్‌లతో దాడులు జరిగినట్లు సమాచారం అందిందని వెల్లడించింది. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న అమెరికా పౌరులందరికీ ఆ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని, థాయ్‌లాండ్ ప్రభుత్వ అడ్వైజరీని పాటించాలని సలహా ఇచ్చారు. కంబోడియా రక్షణ ప్రతినిధి జనరల్ మాలి సోచెటా మాట్లాడుతూ.. థాయ్ సైనికుల చొరబాటు తర్వాత తాము ప్రతీకార చర్యలు తీసుకున్నామని చెప్పారు. కంబోడియా ప్రధాని మాట్లాడుతూ.. థాయ్‌లాండ్ తమ ఓదార్ మీంచే, ప్రేయ విహార్ ప్రావిన్స్‌లలోని ఆలయాలు, సైనిక స్థావరాలపై దాడి చేసిందని అన్నారు. తాము ఎల్లప్పుడూ శాంతియుత పరిష్కారాన్నే కోరుకుంటున్నామని ఆయన అన్నారు.అసలు ఈ సరిహద్దు వివాదంతోనే థాయ్ ప్రధాని ఏకంగా పదవిని కోల్పోయారు. ఉభయ దేశాల మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. ఇరు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటు టన్నప్పటికీ.. సరిహద్దులు మాత్రం తరచూ ఘర్షణలతోరగులుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్‌థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం ఈ పోరాటం జరుగుతోంది. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. దీనిని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌ల్యాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌ల్యాండ్ అంగీకరించింది. కానీ, ఆ దేవాలయం కేంద్రంగా స్థానిక సెంటిమెంట్లు తరచూ వివాదాలకు కారణమవుతున్నాయి.

# ముంబై పేలుళ్ల కేసుపై సుప్రీం స్టే!



### బాంబే హైకోర్టు తీర్పుపట్ల అభ్యంతరం

**న్యూఢిల్లీ,జూలై 24:** దాదాపు రెండు దశాబ్దాల క్రితం జరిగిన ముంబయి రైలు పేలుళ్ల కేసులో నిందితులుగా ఉన్న 12 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబేహైకోర్టు ఇటీవలఇచ్చిన తీర్పుపై తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది. అయితే హైకోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదలైన నిందితులను మళ్లీ అరెస్టు చేయాల్సి న అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం గురువారం ఉదయం వెల్లడించింది. మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌పై తమ స్పందన కూడా తెలియజేయాలంటూ నిందితులకు నోటీసులు జారీ చేస్తూ ఆదేశించింది. 2006 జులై 11వ తేదీన ముంబయి పశ్చిమ రైల్వేలైన్‌లోని పలు సబర్బన్ రైళ్లలో ఒక్కసారిగా వరుసగా బాంబు పేలుళ్లు చోటు చేసుకున్నాయి. దీంతో యావత్ దేశమంతా ఉలికిపడింది. ఆ మారణహోమంలో 189 మంది అమాయక పౌరులు ప్రాణాలు విడిచారు. మరో 800 మందికి పైగా గాయాలపాలయ్యారు. అయితే ఆ ఘటనపై సుదీర్ఘ దర్యాప్తు అనంతరం 2015 అక్టోబరులో ప్రత్యేక కోర్టు, 12 మంది నిందితులను దోషులుగా తేల్చింది. రైళ్లలో బాంబు అమర్చారన్న అభియోగాలపై ఐదుగురికి మరణశిక్ష విధించింది. మిగతా ఏడుగురికి జీవితఖైదు విధిస్తూ అప్పట్లో తీర్పు వెలువరించింది.

అయితే దోషుల్లో కమాల్ అన్సారీ అనే వ్యక్తి 2021లో కొవిడ్ కారణంగా నాగ్‌పుర్ జైల్లోనే చనిపోయాడు. ఆ తర్వాత ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పుపై దోషులు బాంబే హైకోర్టును కొన్నాళ్ల క్రితం ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘంగా విచారణ జరిపి ఉన్నత న్యాయస్థానం, ఆ 12 మందిని ఇటీవల నిర్దోషులుగా తేల్చింది. వారిపై ఉన్న అభియోగాలను నిర్ధరించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని పేర్కొంది. అదే సమయంలో ఘటనలో ఎలాంటి పేలుడు పదార్థాలు వాడారన్నది నిరూపించలేకపోయారని తెలిపింది. దీంతో వారిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తాజాగా స్టే విధించింది.



# లోయలో పడిన బస్సు

### ఏడుగురు మృతి, 20 మందికిపైగా గాయాలు

**సిమ్లా, జులై 24:** హిమాచల్‌ప్రదేశ్ మండీ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. గురువారం ప్రమాదవశాత్తూ ఒక బస్సు లోయలో పడింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రయాణికులు మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, జిల్లా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు మాండీ నుంచి సర్కాఘాట్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారని మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మండి జిల్లా ఎస్పీ సాక్షివర్మ వివరించారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు అన్వేషిస్తున్నామన్నారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది.

### భారతీయులను నియమించుకోవడం

# ఇక ఆపేయండి: ట్రంప్

**వాషింగ్టన్, జూలై 24:** గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం నిలిపివేసి అమెరికన్లపై ఫోకస్‌పెంచాలని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సందేశం పంపించారు. టెక్ కంపెనీల గ్లోబలిస్టు మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకుని చాలా టెక్ కంపెనీలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తనపాలనలో ఆరోజులు ముగుస్తాయని హెచ్చరించారు. చాలా భారీ టెక్‌కంపెనీలుచైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీయ ఉద్యోగులను నియమించుకుంటూ ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపిస్తూ స్వేచ్ఛను అనుభ వించాయని, ఇక్కడిప్రజల అవకాశాలను పట్టించుకోకపోవడం నిర్లక్ష్యంచేయడం వంటివి చేసారని ఇక నాపాలనలో ఆరోజులు ఉండవని, ఎఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరమని అన్నారు. ఇక్కడఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అదిచేయాలి. అదేనేను కోరుతున్నానని ట్రంప్‌అన్నారు.

# నటుడు దర్శన్‌కు బెయిల్ మంజూరు

### న్యాయాధికారం దుర్వినియోగమైందని వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు!



**బెంగళూరు, జులై 24:** రేణుకాస్వామి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కన్నడ నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్ మంజూరుచేయడంపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. న్యాయాధికారం దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. హైకోర్టుచేసిన తప్పునే తాముపునరావృతం చేయబోమని ఆగ్రహం వ్యక్తంచేసింది. దోషిగా లేక నిర్దోషిగా ప్రకటించేందుకు తాము ఎలాంటి తీర్పును ఇప్పుడే ఇవ్వబోమని ప్రధాన నిందితురాలు పవిత్రగౌడ తరఫు న్యాయవాదికి స్పష్టం చేసింది. అరెస్టుకు తగిన ఆధారాలు లేవని బెయిల్ ఇచ్చినప్పుడు తీర్పు కాపీలో హైకోర్టుపేర్కొన్న భాషపైనా విచారం వ్యక్తం చేసింది.'ట్రయల్ కోర్టు ఇలాంటి పొరపాటు చేసిందంటే దానిని పరిగణనలోకి తీసుకోవచ్చు. కానీ ఒక హైకోర్టు న్యాయమూర్తి అలా చేయడం ఆమోదయోగ్యమైంది కాదు' అని అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. వారం క్రితం కూడా ఈ కేసుపై సుప్రీంలో విచారణ జరిగింది. 'వాస్తవంగా చెప్పాలంటే హైకోర్టు తన విచక్షణాధికారం ఉపయోగించిన తీరుతో మేం ఏకీభవించలేకపోతున్నాం. బెయిల్ రద్దు చేయాలని వాళ్లు కోరుతున్నారు. మీ క్లయింట్ బెయిల్‌పై ఉన్నందున మీ వాదన వింటాం. హైకోర్టు ఇచ్చిన తీర్పును మీరు చూసే ఉంటారు' అని దర్శన్ తరఫు న్యాయవాది కపిల్ సిబాల్‌ను ఉద్దేశిస్తూ జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు.

# ఆస్ట్రేలియాలో జాత్యహంకారుల వెర్రి చేష్టలు

### ఆలయంపై పిచ్చి రాతలు



**కాన్‌బెర్రా, జూలై 24:** ఆస్ట్రేలియాలో ఓ భారతీయ విద్యార్థిపై ఇటీవల దాడి చేసిన కొందరు దుండగులు జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువకముందే ఆ దేశంలో మరో జాత్యహంకార ఘటన చోటుచేసుకుంది. మెల్‌బోర్న్‌లోని బోరోనియాలో ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాశారు. స్వామినారాయణ్ ఆలయం వద్ద ఈ నెల 21న ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. ఇక, ఇదే ప్రాంతంలోని ఆసియన్లు నడిపే హోటళ్లపై కూడా ఇలాంటి విద్వేషపూరిత రాతలే రాసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు మకరంద్ భగవత్ ఈ ఘటనను ధ్రువీకరిస్తూ ఓ ప్రకటనను విడుదల చేశారు. ఇది తమను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. దేవాలయాలు శాంతి, భక్తి, ఐక్యతకు నిలయంగా ఉంటాయని, అలాంటి వాటిని లక్ష్యంగా చేసుకొని ఇలా జాత్యహంకార చేష్టలకు పాల్పడటం సరైనది కాదన్నారు.

విక్టోరియా ప్రీమియర్ జసింత్ అల్లన్ దీనిపైస్పందిస్తూ.. ఈచర్యను ఖండిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులకు లేఖ రాశారు. అందులో విద్వేషంతో కూడిన ఈ జాత్యహంకార ఘటన తనను కలిచివేసిందన్నారు. ఇది కేవలం విధ్వంసంమాత్రమే కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన ద్వేషపూరిత చర్య అని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి దాడులకు విక్టోరియాలో చోటులేదన్న ఆమె.. జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈ విషయాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించి కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, ఈ ఘటనపై విచారణను ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# ఎయిరిండియా ప్రమాదం తర్వాత 112 మంది పైలట్లు సిక్‌లీవ్

**న్యూఢిల్లీ,జూలై 24:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం ఆ సంస్థకు చెందిన 100 మందికి పైగా పైలట్లు సిక్‌లీవ్‌తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది.

గత నెల 12న ప్రమాదం సంభవించిన తర్వాత ఎయిరిండియాలో సిక్ లీవ్‌ల సంఖ్య పెరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాలుగు రోజుల వ్యవధిలో సెలవులు తీసుకున్న వారి సంఖ్య 112కు చేరుకుందని వెల్లడించింది. సిక్‌లీవ్ తీసుకున్న వారిలో 51 మంది కెప్టెన్లు (పైలట్ ఇన్ కమాండ్), 61 మంది పైలట్లు (ఫస్ట్‌ఆఫీసర్లు) ఉన్నారని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ లోక్‌సభకు తెలియజేశారు. 2023లో విమాన యాన సంస్థలకు జారీ చేసిన నోటీసుల గురించి కూడా ఆయన లోక్‌సభకు వివరించారు. సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించే సమ యంలో మానసిక ఆరోగ్యాన్ని త్వరితగతిన అంచనా వేయడానికి అవసరమైన పద్ధతులు ఉండాలని ఆ నోటీసులలో పేర్కొన్నట్లు తెలిపారు.

# ధన్‌ఖడ్‌కు వీడ్కోలు సత్కారంపై ఎన్డీయే మౌనం

### అధికారిక నివాసాన్ని ఖాళీచేయనున్న ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ,జూలై 24:** ఉపరాష్ట్రపతిపదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ఘనంగా వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ పార్టీ కోరగా, కేంద్రం స్పందించలేదని సమాచారం. గురువారం రాజ్యసభలో ఏడుగురు సభ్యులకు వీడ్కోలు కార్యక్రమం ఉంది. ఈ నేపథ్యంలో బిఎసి సమావేశంలో కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేశ్ ధన‌ఖడ్‌కు కూడా వీడ్కోలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే దీనిపై కేంద్రం స్పందించలేదు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జెపి నడ్డాకూడా ఈ అంశంపై ఏమీ మాట్లాడలేదని అధికార వర్గాలు తెలిపాయి. అదే సమయంలో జైరాం రమేశ్ డిమాండ్‌కు మిగిలిన ప్రతిపక్ష నేతల నుండి కూడా మద్దతు లభించలేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో జైరాం రమేశ్ డిమాండ్‌పై కేంద్రం స్పందించకపోవడం గమనార్హం. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ సోమవారం ప్రకటించారు. ఆయన హఠాత్‌నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వ్యక్తిగత కారణాలవల్ల తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే ధన్‌ఖడ్ రాజీనామా వెనుక ఏదో పెద్ద కారణమే ఉందని ప్రతిపక్షాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదించారు.

**అధికారనివాసం ఖాళీచేస్తున్న ధన్‌ఖడ్**

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ త్వరలో తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేసే యోచనలో ఉన్నారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ధన్‌ఖడ్ తన వస్తువులను ప్యాక్ చేసుకోవడం ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ సమీపంలోని చర్చి రోడ్డులో నూతనంగా నిర్మించిన వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌కు ధన్‌ఖడ్ గత ఏడాది ఏప్రిల్‌లో మారారు. ఉప రాష్ట్రపతి అధికారిక నివాసం, కార్యాలయంగా ఉండే ఈ ఎన్‌క్లేవ్‌ను సెంట్రల్ విస్టా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. గత 15 నెలలుగా జగ్‌దీప్ ధన్‌ఖడ్ అక్కడే నివాసం ఉంటున్నారు.ధన్‌ఖడ్‌కు లుటియన్స్ ఢిల్లీలో టైప్ -8 లేదా మరో ప్రాంతంలో బంగ్లా ఇచ్చే అవకాశం ఉందని పురపాలక శాఖ అధికారులు చెబుతున్నారు.

# అనిల్ అంబాని కంపెనీల్లో ఇడి సోదాలు!




**ముంబయి,జూలై 24:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీని ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఫ్రాడ్ అని ప్రకటించిన రెండు రోజుల్లోనే ఆయనకు సంబంధించిన కంపెనీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలు చేపట్టింది. గురువారం ఢిల్లీ, ముంబయిలోని అనీల్ అంబానికి సంబంధించిన సంస్థల్లో ఇడి అధికారుల సోదాలు నిర్వహించారు. రూ.3 వేల కోట్ల రుణాలకు సంబంధించిన కేసులో అనీల్ అంబానీ కంపెనీల్లో పాటు ఎస్ బ్యాంకులోనూ సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ కేసులో భాగంగా 50 ప్రాంతాల్లో ఇడి సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఏకకాలంలోనే 35 ప్రదేశాల్లో ఇడి అధికారులు తనిఖీలు నిర్వహించారు. 25మందిని ప్రశ్నించారు. సిబిఐ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌లు, హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా సమర్పించిన నివేదికల ఆధారంగా సోదాలు నిర్వహించినట్లు ఇడి అధికారులు తెలిపారు. బ్యాంకులు వాటాదారులు, పెట్టుబడిదారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేయడం ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించడానికి చేసిన పథకం వేసినట్లు ఈడీ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. ఎస్ బ్యాంక్ ప్రమోటర్‌తోసహా బ్యాంకు అధికారులకు లంచాలు ఇవ్వడం వంటి విషయాలు కూడా పరిశీలనలో ఉన్నాయని పేర్కొన్నారు.

2017-19 మధ్య కాలంలో ఎస్ బ్యాంకు నుంచి అనధికారికంగా రూ.3వేల కోట్ల రుణాలను ఇతరత్రా మార్గాల్లో మళ్లించారని ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. రుణం మంజూరు చేయడానికి ముందు యాస్ బ్యాంక్ ప్రమోటర్లకు సంబంధిత సంస్థల్లో నిధులు బదిలీ అయి నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. అనిల్ అంబానీ సంస్థలకు ఎస్ బ్యాంక్ ఇచ్చిన రుణాల్లో క్రెడిట్ అప్రూవల్ మెమోరాండమ్‌లు పాతవి. ఎటువంటి ఆర్థిక విశ్లేషణ లేకుండా పెట్టుబడులు ప్రతిపాదించడం బ్యాంక్ క్రెడిట్ పాలసీని ఉల్లఘంటన వంటి విషయాలను ఈడీ గుర్తించింది. ఈ రుణాలను నిబంధనలను విరుద్ధంగా గ్రూప్ సంస్థలు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్థికంగా బలహీనంగా ఉన్న సంస్థలకు రుణాలు, వాటికి సరైన డాక్యుమెంటేషన్ లేకపోవడం, రుణ గ్రహీతలకి ఒకే చిరునామా, సాధారణ డైరెక్టర్లు, ప్రమోటర్ సంస్థలకు నేరుగా రుణాల మళ్లింపు, జీపీసీ రుణాలను ఎవర్ గ్రీనింగ్ చేయడం, ఒకే రోజున రుణం దరఖాస్తు, మంజూరు, రుణాల మంజూరుకు ముందే డబ్బులు విడుదల, ఆర్థిక వివరాలను తప్పుగా చూపించడం వంటివి ఉన్నాయి.

## బంగారం దుకాణంలో దొంగతనం.. పట్టిచ్చిన పావ్‌బాజీ

### కర్ణాటకలో ఘటన!



**బెంగళూరు, జులై 24:** ఒక్కోసారి చిన్న చిన్న పొరపాట్లే భారీ కుంభకోణాలను, దొంగతనాలను బయటపెడుతుంటాయి. కర్ణాటకలోని కలబురిగిలో ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. పావ్‌బాజీ తినాలన్న కోరిక దాదాపు రూ.2.15 కోట్ల దొంగతనాన్ని బయటపెట్టింది. జులై 11న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు తాజాగా వెల్లడించారు. కలబురిగిలోని మారాతుల్లా మాలిక్‌కు చెందిన బంగారు దుకాణంలో పట్టపగలే నలుగురు వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ప్రధాన సూత్రధారి ఫరూక్ అహ్మద్ మాలిక్ దుకాణం బయట గమనిస్తుండగా మిగతా ముగ్గురూ మాస్కులు ధరించి లోపలికి వెళ్లి యజమాని కాళ్లు, చేతులు కట్టేసి తుపాకీతో బెదిరించి బలవంతంగా లాక్ ఓపెన్ చేయించారు. డబ్బు, బంగారంతో అక్కడినుంచి పరారయ్యారు. మారాతుల్లా మాలిక్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దుకాణం ముందున్న సిసిటివి ఫుటేజీలను పరిశీలించగా లోపలి నుంచి వచ్చిన ముగ్గురు నిందితులు బయట ఉన్న ఫరూక్ అహ్మద్ దగ్గరికి వచ్చి ఏదో మాట్లాడారు. అక్కడి నుంచి నలుగురు కలిసి వెళ్లిపోయారు. కొంత దూరం వెళ్లిన ఫరూక్ మళ్లీ వెనక్కి వచ్చి ప్లేట్ పావ్‌బాజీ తిని దుకాణదారుకు రూ.30ఫోన్‌పే చేశాడు. అదే అతడిని పట్టించింది. ఆ లావాదేవీ ద్వారా ఫోన్ నెంబర్‌ను గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా దాదాపు 3 కిలోల బంగారం, కొంత నగదును దొంగిలించినట్లు అంగీకరించాడు. అయితే పోలీసులు మళ్లీ తన దుకాణంపైనే సోదాలు నిర్వహిస్తారేమోనన్న భయంతో కేవలం 805 గ్రాముల బంగారం, కొంత నగదు పోయినట్లు మారాతుల్లా ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## టాటాసన్స్ చైర్మన్ జీతం రూ.155.81 కోట్లు



**న్యూఢిల్లీ,జూలై 24:** టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 155.81 కోట్ల జీతం అందుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఆ మొత్తం 15 శాతం పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చంద్రశేఖరన్ వేతనంగా రూ. 135 కోట్లు అందుకున్నారు. కంపెనీ వార్షిక రిపోర్టు ద్వారా ఈ విషయం బయటకు వచ్చింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఆయన వేతనం రూపంలో రూ. 15.1 కోట్లు, ఇతర కమీషన్, లాభాల్లో భాగంగా రూ. 140.7 కోట్లు ఆర్జించారు. ఇక, టాటా సన్స్‌లో చేస్తున్న ఇతర ఉద్యోగుల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సౌరభ్ అగర్వాల్ 2025 వార్షిక సంవత్సరంలో రూ. 32.7 కోట్లు జీతంగా పొందారు. గతేడాదితో పోలిస్తే ఇది 7.7 శాతం అధికం. రతన్ టాటా మృతి తర్వాత టాటా సన్స్‌లో చేరిన నోయల్ టాటాకు రూ. 1.42 కోట్ల కమీషన్ వచ్చింది.

## మరోసారి రూ. లక్షదాటిన బంగారం

**ముంబయి,జూలై 24:** బంగారం, వెండి ధరలు తిరిగి పెరిగాయి. పసిడి ధర మరోమారు రూ. 1 లక్ష మార్కును అధిగమించగా, కిలో వెండి ధర రూ. 1.15 లక్షలకు చేరి సరికొత్త గరిష్ఠస్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయ పరిస్థితులు, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి కారణంగా వీటి ధరలు పెరిగాయి. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సమాచారం ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.99,508 నుండి రూ.1,00,533కు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా గణనీయంగా పెరిగింది. నిన్న రూ.91,149గా ఉన్న పసిడి ధర ఈరోజు రూ. 92,088కి చేరుకుంది. 10 గ్రాముల 18 క్యారెట్ల పసిడి ధర రూ. 74,631 నుండి రూ. 75,400కు పెరిగింది.

## దక్షిణాఫ్రికాలో ఏనుగు దాడి, సిఇఒ మృతి!

**న్యూఢిల్లీ, జులై 24:** ఏనుగు దాడిలో ఒక సంపన్న సిఇఒ ప్రాణాలు కోల్పోయారు. ఆయన దక్షిణాఫ్రికాలో విలాసవంతమైన గోండ్వానా ప్రైవేట్ గేమ్ రిజర్వ్‌కు సహ యజమానిగా వ్యవహరిస్తున్నారు. ఏనుగును పక్కకు తోలుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ గేమ్ రిజర్వ్ సిఇఒ పేరు ఎఫ్‌సి కాన్రాడీ(39). దక్షిణాఫ్రికా ఎకోటూరిజంలో ఆయన అందరికీ సుపరిచితులు. రోజులాగే కార్యకలాపాలు పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. టూరిస్టు లాడ్జిలకు దూరంగా ఏనుగుల గుంపును తోలుతుండగా ఒకటి మాత్రం విపరీతంగా ప్రవర్తించింది. తన దంతాలతో నెట్టి, పలుమార్లు తొక్కిందని, పక్కనే ఉన్న రేంజర్లు కాన్రాడీని రక్షించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని వెల్లడించారు.

## పాక్‌డ్రోన్లను కూల్చివేసిన సరిహద్దు భద్రతా దళం

**అమృత్‌సర్, జూలై 24:** పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బిఎస్‌ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు ఒక కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బిఎస్‌ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్‌ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది.

## కుప్పకూలిన మరో చిన్న విమానం, ఇద్దరు మృతి

**రోమ్,జూలై 24:** ఇటలీ ఉత్తరప్రాంతంలోని ఎ21 కోర్డామోల్లే ఓస్పిటేల్ హైవేపై తేలికపాటి చిన్నవిమానం కుప్పకూలి మొత్తం దగ్ధం అయిపోయింది. గురువారం ఉదయం జరిగిన ఈప్రమాదంలో విమానంలో ఉన్న ఇద్దరూ కూడా స్పాట్‌లోనే చనిపోయారు. అయితే హైవేపై కూలిపోయి మంటలు వ్యాపించడం రోడ్డుపై ఉన్న ఇద్దరుడ్రైవర్లు కూడా తీవ్ర గాయాలపాలయ్యారు. గాలిలోనే ఈ విమానానికి మంటలు వ్యాపించినట్లు చెపుతున్నారు. విమానంలో ఉన్న ఇద్దరు సెర్గియో రవాగ్లియా(75), అన్నా మారియా డి స్టెఫానో(50) అని గుర్తించారు. ఈ ప్రమాదంలో హైవేపై రెండు వాహనాలు దగ్ధం అయ్యాయి. ఒక డ్రైవర్‌ను ఆసుపత్రిలోచేరిస్తే మరో డ్రైవర్‌కు స్పాట్‌లోనే చికిత్సను అందిస్తున్నారు.

# యూరియా దారి మళ్ళిస్తే.... దుకాణ్ బంద్....

## ఎరువుల సరఫరాపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు, జూలై, 24.. ప్రభాతవార్త :** యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారిమళ్లిస్తే దుకాణా యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఎరువుల మ్యానిఫెక్చర్స్, హెూల్ సేల్ , రిటైల్ డీలర్లు, వ్యవసాయ, సహకార, మార్క్ ఫెడ్ , డిసిఎంఎస్ తదితర అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మేవారిపై, బ్లాక్ మార్కెట్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎరువుల దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు వ్యవసాయశాఖ అధికారులతో కూడిన బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అథరైజ్డ్ ఎరువులు, పురుగుమందులు కాకుండా నిషిద్ధ, అనాధికారి ఎరువులు, పురుగుమందులు దుకాణాల్లో నిల్వచేసేందుకు ఎంతమాత్రం వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాకు నిర్దేశించిన ఎరువులను దారిమళ్లించేందుకు ఎంతమాత్రం వీలులేదని ఈవిషయంపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. రైతుల అవసరాలకు ఎరువులు విక్రయించే సమయంలో సంబంధిత పత్రాలు పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా విక్రయించాలన్నారు. ఎరువుల మూమెంట్ ప్లాన్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిమితికి మించి ఎరువుల వినియోగం వల్ల తలెత్తే సమస్యలపై రైతులకు అవగాహన పరచాలన్నారు. నానో ఎరువులతో సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులను చైతన్యపరిచి నానో ఎరువులను ప్రోత్సహించాలన్నారు.




# మంత్రి నిమ్మల రామానాయుడుపై దాడి
# కేసు సిఐడికి అప్పగింత

- గత వైసిపి ప్రభుత్వంలో కేసు నమోదు చేయని పోలీసులు.
- నేడు లోతుగా దర్యాప్తుకి ఆదేశాలు.

**పాలకొల్లు ప్రభాతవార్త :** గత వైసిపి ప్రభుత్వంలో మంత్రి నిమ్మల రామానాయుడు పై జరిగిన దాడికి సంబంధించిన కేసును సిఐడికి అప్పగించారు. అప్పట్లో దాడి ఘటన పై పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా, వైసిపి రాజకీయ ప్రమేయంతో కేసు నమోదు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022 లో చేసిన ఫిర్యాదును కేసుగా నమోదు చేశారు. నర్సాపురం డిఎస్పి విచారణ నేపథ్యంలో తాజాగా దీనిపై లోతుగా దర్యాప్తు జరిపేందుకు సిఐడికి బదలాయిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ సిఐడి డిఎస్పీ మోహన్ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే 2022 లో వైసిపి ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీ వద్ద జరిగిన గృహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. అప్పటి మంత్రులు ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యన్నారాయణ, మరియు అప్పటి నర్సాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు గార్లు పాల్గొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం నాటి అధికారిక ఇళ్ళ పంపిణీ సభకు స్థానిక శాసన సభ్యుడు డాక్టర్. నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించవలసి ఉండగా, అధికారుల పిలుపు మేరకు సభాకార్యక్రమంలో పాల్గొనడానికి, సభావేదికపైకి అప్పటి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న నిమ్మల రామానాయుడు, అప్పటి ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ వేదిక పైకి ఎక్కుచుండగా, ప్రొటోకాల్ లేకుండా సభావేదిక కు సంబందం లేని, వైసిపి కార్యకర్తలు మరికొంతమంది కిరాయి మూకలను కుట్రపూరితంగా వేదికపై ఉంచి స్థానిక శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను, వేదిక పైకి వస్తుండగా, వారిని రాకుండా నిరోధించి వారిపై భౌతిక దాడికి పాల్పడ్డారు. అప్పట్లో ఈ సంఘటన తీవ్ర సంచలనం కలిగించింది. ఈ ఘటనలో నిమ్మల రామానాయుడుకు రక్షణగా నిలిచిన వారిపై కూడా భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈదాడిలో వైసిపి కార్యకర్తలు ఉపయోగించిన బటన్ నైఫ్ ను అప్పటి పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ కు, డిజిపి, డిఐజి, ఎస్పీ, కలెక్టర్ కు రామానాయుడు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి. నాటి శాసనసభ్యుడు డాక్టర్ నిమ్మల రామానాయుడు మరియు భాదితులపై దాడిని నిరసిస్తూ,నాటి ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు సైతం డిజిపి కి ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం, స్థానిక నాయకులు వత్తిడితో కేసు నమోదు చేయకపోగా, అప్పటి భాదితులపై ఎదురు కేసులు నమోదు చేసి, కోర్టుల చుట్టూ తిప్పుచున్నారని రామానాయుడు వర్గీయులు ఆరోపణ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2022 సంవత్సరంలో జరిగిన దాడిపై, అప్పటి ఫిర్యాదును కేసుగా నమోదు చేసి, నర్సాపురం డిఎస్పీ శ్రీ వేద విచారణ చేపట్టారు. అప్పట్లో శాసనసభ్యులు నిమ్మల రామానాయుదు పై పథకం ప్రకారం కుట్రపూరిత దాడికి పాల్పడ్డారని, ఆసమయంలో దాడిచేసిన వ్యక్తులు మారణాయుధాలు ధరించారని, విచారణలో పేర్కొన్నారు. దాడిని నిరోధించడానికి ప్రయత్నించిన వ్యక్తులపై కూడా భౌతిక దాడి చేసి, కులం పేరుతో దూషించారని, పోలీసు విచారణ లో సాక్ష్యులు తెలిపారని సమాచారం. ఈదాడిలో కొంత మంది మారణాయుధాలతో నిమ్మల రామానాయుడు పై దాడికి పాల్పడగా, తృటిలో తప్పించుకున్నారని,ఈ దాడిలో బలమైన కుట్ర ఉన్నట్లు, కుట్రకోణంపై లోతైన దర్యాప్తు జరపాలని, సిఐడి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేస్తూ సిఐడి డిజిపి ఆదేశాలు జారీచేశారు. కేసు ముందుకు వెళ్లాక గాని ఉచ్చు ఎవరికీ బిగిస్తుంది అనేది తెలియదు. అప్పుడు వైసీపీ ది పై చేయి. మరి ఇప్పుడు....

# చంద్రబాబు ఆధ్వర్యంలో నియంత పాలన

## - మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆరోపణ



తణుకు, జులై 24 ( ప్రభాత వార్త).: రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నియంత పాలనను సాగిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డిఆనేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక మాజీ మంత్రిగా పనిచేసిన నా కాన్వాయ్‌లోని ప్రచార రథంపై జనసేన మూకలు దారుణంగా దాడికి తెగబడ్డారంటే, ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీస్ వ్యవస్థను దారుణంగా నిర్వీర్యం చేసి రాచరిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి వెళ్తుండగా తణుకు ప్రధాన నడిబొడ్డున జనసేనకి చెందిన కొంతమంది రౌడీ మూకలు నా కాన్వాయ్ వాహనం పైకి ఎక్కి దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనంపైన ఉన్న మా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఫొటోలపైన నిలబడి హరి హర వీర మల్లు సినిమా జెండాలు, జనసేన పార్టీ జెండాలతో వీరంగం సృష్టించిన వైనం దుర్మార్గమన్నారు. దాదాపు 15 నిమిషాలకు పైగా రణరంగం సృష్టించారంటే తణుకులో శాంతిభద్రతలు ఏమేరకు నడుస్తున్నాయో తెలుస్తుందని విమర్శించారు. మంచి సినిమాలను తాను కూడా ఆస్వాదిస్తానని, సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చే సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తారని, కానీ ఏ హీరో సినిమాలకు ఇటువంటి వీరంగాలు ఉండవని కానీ పవన్ సినిమాకు జనసేన మూకలు ప్రజలకు విధ్వంసం ఏంటో చూపిస్తున్నారని మండిపడ్డారు. ఉన్మాదుల్లా వ్యవహరించారు..గతంలో ఎన్నో సినిమాలు రిలీజైనప్పటికీ ఏ హీరో అభిమానులు కూడా ఇలాంటి సైకో దుందుడుకు చర్యలకు దిగడం తణుకు చరిత్రలో ఎప్పుడూ జరగలేదన్నారు. జనసేన అల్లరి మూకలు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ చేసిన ఈ చర్యలకు సామాన్య ప్రజలు సైతం భయభ్రాంతులకు గురయ్యారని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదని హితవు పలికారు

# ఉవ్వెత్తున సముద్ర కెరటాలు – గోదావరిలోనూ అలల ఉధృతి

## భారీగా ఈదురు గాలులు - పలుచోట్ల విద్యుత్ అంతరాయం

**నరసాపురం ప్రభాతవార్త :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా వాయుగుండం బలపడుతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అందుకు తగ్గట్టుగానే నరసాపురం మండలంలోని బంగాళాఖాతం సముద్ర తీరం కెరటాల ఉధృతితో భీభత్సంగా ఉంది. వరద కూడా రావడంతో వశిష్ట నదిలోని అలలు కూడా ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి ఈదురుగాలులు కూడా బాగా పెరిగాయి. పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో విద్యుత్ తీగలు తెగి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గురువారం పలుచోట్ల భారీ గాను జిల్లాలో మరికొన్ని చోట్ల సాధారణంగా వర్షపాతం నమోదయింది. ఎగువ డెల్టాలో గత రెండు రోజుల నుంచి వర్షాలు భారీగానే కురుస్తున్నాయి. నరసాపురంలో గురువారం రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వాయుగుండం బలపడి తుఫానుగా మారి భారీ వర్షాలు కురిస్తే సార్వా వరి ఆకుకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు కూడా ఆటంకం ఏర్పడింది. జూలై నెలలో గత వారంలో కాసిన ఎండలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రోహిణి కార్తె ని మించి ఎండలు కాసాయి. ఆ పరిస్థితి నుంచి వాతావరణం చల్లబడడంతో చాలామంది సేదతీరారు. ముఖ్యంగా వృద్ధులు చల్లబరిచిన మేఘాలకు వెయ్యి దండాలు పెడుతున్నారు. ఆషాఢ వెళ్లి శ్రావణం రావడంతో ఇకనైనా వాతావరణం చల్లబడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# జబ్బులన్నీ ఖాళీ స్థలాల వల్లే....

నరసాపురం ప్రభాతవార్త :నరసాపురం పట్టణం లో ఖాళీ స్తలాల యజమానులు తమ స్థలలాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే సదరు స్థలలాలలో నరసాపురం పురపాలక సంఘము బోర్డులు ఏర్పాటు చేయాలని కమీషనర్ సిబ్బంది ని ఆదేశించారు. ఈరోజు ఉదయం నరసాపురం మున్సిపల్ కమీషనర్ అంజయ్య తమ రోజు వారీ పర్యటనలో భాగంగా పలు వార్డుల లో తదితర ప్రాంతాలలో పర్య టించి పారిశుధ్యం అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నివాసాల మధ్యలో ఖాళీ స్థలల అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలతో ఉండకూడదు అన్నారు నరసాపురం పట్టణం లో ఖాళీ స్తలాల యజమానులు తమ స్థలలాలను శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే సదరు స్థలలాలలో నరసాపురం పురపాలక సంఘము బోర్డులు



ఏర్పాటు చేయాలని కమీషనర్ సిబ్బంది ని ఆదేశించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబంది పాల్గొన్నారు

# డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి

ఏలూరు, జూలై , 24 : ప్రభాతవార్త : జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు నిర్దేశించిన మేర రుణ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు, ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్, తదితర అంశాలపై ఏలూరు కలెక్టరేట్ నుండి డిఆర్డిఏ ఏపిఎం లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. జిల్లాలో ఇంతవరకు 15 వేల 353 స్వయం సహాయక సంఘాలు 1145. 20 కోట్ల రూపాయలను రుణాలుగా మంజూరు చేసేందుకు అవసరమైన మైక్రో క్రెడిట్ ప్లాన్ లను బ్యాంకులకు అందించడం జరిగిందన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త


# మావుళ్లమ్మను దర్శించుకున్న

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం జులై 24 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం తన తల్లితో కలిసి మావుళ్లమ్మను దర్శించుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ స్వాగతంపలికారు. మంగళ వాయిద్యాలు మధ్య ఆలయ ప్రధాన అర్చకులు అంతరాలయానికి తీసుకొని వెళ్లారు. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, కలెక్టర్ కు ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆశీర్వచన మండపం నందు జిల్లా కలెక్టర్ ను ఆసీనులను చేసి వేద పండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు పలకగా, ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి ప్రకాష్, భీమేశ్వర స్వామి ఆలయం ఈవో



రామకృష్ణంరాజు, వివిధ దేవాలయాల ఈవోలు, ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# వెంకమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పణ

మొగల్తూరు జూలై 24 (ప్రభాతవార్త) కొత్తట గ్రామపంచాయతీ పరిధిలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ వెంకమ్మ అమ్మవారి ఆలయం నందు గురువారం ఆషాఢ మాసం చివరి రోజు కావడంతో గ్రామంలోని భక్తులు అమ్మవారికి చీరలు మరియు వివిధ రకాల స్వీట్స్ పళ్ళు పసుపు కుంకుమలు , సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దగ్గరుండి చూసుకున్నారు

# కలెక్టర్ నాగరాణి కృషితో జిల్లా ముందడుగు

## విప్ నాయకర్

**ప్రభాతవార్త నరసాపురం :** పశ్చిమ కలెక్టర్ చదలవాడ నాగరాణి జన్మదిన సందర్భంగా ఆమె నివాసానికి వెళ్లి నరసాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. పలు రంగాల్లో ఆమె చూపిస్తున్న ముందు చూపు చేస్తున్న కృషి జిల్లాను ముందుకు తీసుకెళు తున్నాయి అన్నారు. అందరికీ చేదోడుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు వాటిని నివృత్తి చేస్తూ జిల్లా ప్రజలకు ముఖ్యంగా పేదలకు రైతులకు మంచి సేవ అందిస్తున్నారని అభినందించారు. ఆమె కృషిని నాయకర్ ప్రశంసించారు. ఆమె కృషితో జిల్లా మరింతగా అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం



వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# కాలాన్ని మేల్కొల్పిన కవి గుర్రం జాషువా

భీమవరం జులై 24 ప్రభాతవార్త : తెలుగు కవి గుర్రం జాషువా సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎదుర్కొన్నారని కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్ అన్నారు. పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం భీమవరం వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో నవయుగ చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కాలాన్ని మేల్కొల్పిన కవి గుర్రం జాషువా అని, ఆయన రచనలతో సమాజంలో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్యక్షుడు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ సాహిత్యం నేటి యువతరానికి ఎంతో అవసరమని, జాషువా సాహిత్యం విశ్వజనీనమైనదని, జాషువా సాహిత్యం



పండితులకు, పామరులకు సరళంగా అర్థమయ్యేలా ఉంటుందని కొనియాడారు. గబ్బిలం, కాందిశీకుడు, బాపూజీ, నేతాజీ, ముంతాజ్ మహల్, ఫిరదౌసి వంటి కావ్యాలతో జాషువా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు మల్లుల సీతారామ్ ప్రసాద్, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రాణాలు కాపాడుకోండి

ఆగిరిపల్లి జూలై 24 ప్రభాతవార్త : మండల పరిధిలోని వడ్లమాను వద్ద ట్రాఫిక్ నిబంధన పై అవగాహన కార్యక్రమం గురువారం సాయంత్రం ఎస్సై కే శుభశేకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో ఎక్కువమంది కూలీలు ఎక్కటం అన్న అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. వాహనాలు వేగంగా నడుపుటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వేగం కన్నా ప్రాణం మిన్న అని గుర్తించి వాహనాన్ని నడపాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే పడిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన మత్స్యశాఖశాఖ అధికారి.జె.డి.నాగలింగాచారి మత్స్యశాఖ అధికారి రాజులు మర్యాదపూర్వకంగా చైర్మన్ కొల్లు పెద్ది రాజు ని కలవడం జరిగింది. ఆయనను బొకేతో అభినందించారు.
ప్రభాతవార్త నరసాపురం



# పి4 కార్యక్రమం పై గ్రామసభ

వేలేరుపాడు, జులై 24,ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్)కార్యక్రమం పై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెక్రెటరీ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ 2047 లో భాగంగా పేదరికం నిర్మూలన,ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.అదేవిధంగా రుద్రంకోట కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధి,పేదరికం నిర్మూలన ధ్యేయంగా పని చేయడం జరుగుతుంది అని అన్నారు.గ్రామంలో ప్రతిరోజూ స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ చేయడం జరుగుతుంది మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు సామాజిక పెన్షన్లు,తల్లికి వందనం, ఉచిత గ్యాస్,రేషన్



కార్డులు,త్రాగునీటి సమస్యలు, విద్యుత్ దీపాలు సమస్యలు గురించి తెలపడం జరిగింది అన్నారు.గ్రామస్తులు కూడా సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామస్తులంతా కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంకోట కూటమి నాయకులు కొవ్వాల క్రాంతి కుమార్,అమరవరపు వెంకన్న,కొతారి సత్యనారాయణ యతం సుబ్బారావు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల్లో ఆధార్ శిల, నవచేతన పుస్తకాలు

## - చిన్నారుల శారీరక,మానసిక ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమం

వేలేరుపాడు, జులై 24,ప్రభాత వార్త : పిల్లలలో విజ్ఞానాన్ని పెంపొందించడానికి తల్లులలో అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగా మండలంలోని 70 అంగనవాడి కేంద్రాల్లో ఆధార్ శిల, నవచేతన పుస్తకాలను పంపిణీ చేశారు . ఈ పుస్తకాలలోని కృత్యాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అవగాహనను అంగనవాడీల ద్వారా కల్పిస్తారు.బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుండి మూడు సంవత్సరాల వయసు వచ్చేవరకు ఎలాంటి కృత్యాలు చేయాలి, తల్లులు ఎలాంటి విషయాలపై అవగాహనా పరిజ్ఞానం కలిగి ఉండాలి అని తెలుసుకునేందుకు నవచేతన పుస్తకం, అదేవిధంగా మూడు ఏళ్ల నుండి 5 ఏళ్ల వయసు నిండే వరకు చిన్నారులకు ఏం చేయాలి వివరిస్తూ ఆధార్ శిల పుస్తకం ఉపయోగపడుతుంది.




వినూత్న కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొని వచ్చారని, అంగనవాడిలోని నవచేతన ఆధార్ శిల పుస్తకాల వలన పిల్లలకు మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయని అంగనవాడి టీచర్లు తెలియజేశారు.

# చండీ హోమం



భీమవరం జులై 24 ప్రభాతవార్త :భీమవరం పట్టణం లో వేయించేసి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం నందు అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు వేదపండితులు చండీహోమం నిర్వహించారు. 72 మంది దంపతులు ఈ హోమం లో పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు.

# పెన్షనర్ల సంఘ సమావేశం



అత్తిలి –జూలై 24 (ప్రభాత వార్త)( తాడేపల్లిగూడెం )తాడేపల్లి గూడెంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనము లో జరిగిన పెన్షనర్లకార్యవర్గ సమావేశం నకు బి.హరికుమార్ అధ్యక్షత వహించా రు . ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షన్ నర్స్ ఫెడరేషన్ కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ బిల్ తో పాటు ప్రవేశపెట్టిన వేలిడేషషన్ అమెండ్మెంట్ రద్దుచేయాలని ఈ ఫైనాన్స్ బిల్ అమలు లో నికి వస్తే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ నర్స్ కూడా నష్టపోయే అవకాశం ఉందని బిల్లు అమలు కాకుండా నిలువరించ వలసినదిగా ఇచ్చిన పిలుపు మేరకు 15న రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రప్రభుత్వ ద్యోగులు పే న్ష నర్స్ కేంద్ర రాష్ట్ర జిల్లా కేంద్రంలో లోని కార్యాలయంల వద్ద చేపట్టిన దర్నా కార్యక్రమంలోఎత్తున పాల్గొన్ని విజయవంతం చేసారని అన్నారు. జనరల్ శక్రటరీ వై.వీ.ఎ.ఎస్.మూర్తి, ముఖ్య సలహా దారు వి.కె.వీరారావు ప్రసంగం లో రాష్ట్రపతి సంతకం ముచేసిననూ పెన్షన్ వాలిడేషన్అమెండ్మెంటుఅమలురద్దు పై సుప్రీం కోర్టు ను ఆశ్రయించ వచ్చునని అభిప్రాయం వ్యక్తంచేశారు. పలు సమస్యలపై ప్రభుత్వానికి వినతులు అందజేశామని ఆర్గనైజింగ్ శక్రటరీ గరిక పాటి సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. సంఘ కోశాధికా వంగపండు రాంమోహన్ రావు ఇటీవల ఆకస్మికంగా మృతి చెంది సంఘ సభ్యలడు సూరంపూడి వెంకటరమణ కుటుంబ సభ్యులక ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఈనాడు దినపత్రిక విలేఖరిగా, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం లో మెంబర్ వుంటూ హాశ్య వల్లరి సాహిత్యం కార్యక్రమాలు చేపట్టారని కళాకారుల సంఘం అధ్యక్షులు తెలుగు సాహిత్యం సంఘాధ్యక్షులుగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. .ఎం డి.భాషా దాసం వెంకట రమణ .కె.సూరెడ్డి. పి.నాగరాజు.ఓ.క్రుష్ణకుమార్ ఎం అర్జునరావు. కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నాగరాణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు



భీమవరం జులై 24 ప్రభాతవార్త:పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జన్మదిన సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మి, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు కలెక్టర్ నాగరాణిని స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కూటమి నాయకులు ముందుగా నాగరాణికి పూల మొక్కలు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా నాగరాణి సమర్థవంతంగా పరిపాలన చేస్తూ జిల్లా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నందుకు అభినందించారు.

# ఇళ్లస్థలాల కోసం డబ్బులు వసూలు చేసిన వైసీపీ నేతలు:ఎమ్మెల్యే ఆరిమిల్లి.



అత్తిలి– జులై 24( ప్రభాతవార్త)( ఇరగవరం ): గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని లబ్ధిదారుల నుంచి వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇరగవరం మండలం అయితంపూడి, పేకేరు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంగా అందుతున్న సంక్షేమం, అభివృద్ధి అడిగి తెలుసుకున్నారు. కమిషన్ల కోసం ధనార్జనే ధ్యేయంగా అన్యాయంగా గత పాలకులు ఇళ్ల స్థలాలు కేటాయించారని చెప్పారు.

## 26న పారిజాత గిరిలో గిరిప్రదక్షిణ ప్రారంభం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పారిజాత గిరి కొండ చుట్టు మాజీ పార్లమెంట్ సభ్యులు లైలా గ్రూప్ చైర్మన్ గోకరాజు గంగరాజు సౌజన్యంతో నిర్మించిన సిమెంటు రహదారి( 2.5 కిలోమీటర్ల దూరం) ఈనెల 26వ తేదీ శనివారం ఉదయం 10:30కు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు ప్రారంభించబోతున్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులతో కొండ చుట్టు తిరు వీధి ఉత్సవం నిర్వహిస్తున్నారు. మంగళ వాయిద్యములతో భక్తుల గోవింద నామస్మరణలతో కోలాట బృందములతో జరిగే ఈ గిరి ప్రదక్షిణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ కూడా విశేష ప్రసాదం,అన్నప్రసాద వితరణ కార్యక్రమములు దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులు విశేష సంఖ్యలో ఈ గిరిప్రదక్షిణ మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం పొందవలసిందిగా కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



అచంట, జూలై-24, ప్రభాతవార్త: పోడూరు మండలం కొమ్ముచిక్కాల కార్యాలయంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 91 మంది బాధితులకు రూ.43,02,093/- నగదు విలువ గల చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటి అమలు చేస్తుందని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ లతో సైబర్ నేరాలు, భద్రత అంశాలపై చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్



చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న అన్ని బ్యాంకుల మేనేజర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా, పోలీసు అధికారులు బ్యాంక్ మేనేజర్లకు క్రింది అంశాలపై వివరమైన అవగాహన కల్పించారు సైబర్ నేరాల పెరుగుదల బ్యాంకింగ్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటూ జరుగుతున్న ఫిషింగ్, వోయిస్ ఫిషింగ్, ఫేక్ యాప్ లింకుల ద్వారా డబ్బుల మోసం వంటి నేరాలపై అవగాహన.బ్యాంక్ భద్రతపై తీసుకోవలసిన చర్యలు %-% సీసీ కెమెరాలు, అలార్మ్ సిస్టమ్స్, డేటా ప్రొటెక్షన్ మెజర్స్ ఉద్యోగులపై నిఘా తదితర భద్రతా చర్యలపై సూచనలు. ఖాతాదారులకు హెచ్చరికలు ఓటిపి లు, ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదనే విషయాన్ని ఖాతాదారులకు చెప్పే విధంగా మేనేజర్లు పనిచేయాలని సూచించారు.సంక్షిప్త నివేదికలు ఫిర్యాదుల పంపిణీ విధానం ఏదైనా అనుమానాస్పద లావాదేవీల పై వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశం ద్వారా బ్యాంకు మేనేజర్లకు నేర నిరోధనలో తమ పాత్రపై స్పష్టమైన అవగాహన కలిగి, ప్రజల డిజిటల్ ఆస్తులను కాపాడేందుకు సదుపాయాలు కల్పించేందుకు ఒక దిశగా ముందడుగు పడినట్లు ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.

# ఎముక సాంద్రత తక్కువగా ఉంటే వైద్యుడిని సంప్రదించాలి.



భీమవరం జులై 24 ప్రభాతవార్త : ఎముకల సాంద్రత తగ్గడం వల్ల బోలు ఎముకల వ్యాధి (ఆస్టియోపోరోసిస్) వస్తుందని, ఇది ఎముకలు బలహీనంగా, పెళుసుగా మారడానికి దారితీస్తుందని ప్రముఖ కేరళ ఆయుర్వేద వైద్యులు డా బి కృష్ణ చైతన్య అన్నారు. భీమవరం చంద్రిక రెస్టారెంట్ రోడ్డులోని శ్రీచరక సంజీవిని కేరళ ఆయుర్వేద హాస్పిటల్లో గురువారం వార్షికోత్సవం సందర్భంగా ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. సుమారు 180 మంది పరీక్షలను చేయించుకున్నారు. డా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మహిళల్లో ఋతుక్రమం ఆగిపోయిన తర్వాత ఎముకల సాంద్రత తగ్గుతుందని, ఎముకల సాంద్రతను పెంచడానికి బలోపేతం చేయడానికి కొన్ని మార్గాలున్నాయని అన్నారు. ఎముక సాంద్రత తక్కువగా ఉంటే వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని అన్నారు. అనంతరం 180 మందికి ఉచిత ఓపీ, బిపి షుగర్ పరీక్షలను నిర్వహించారు.

# శ్రీ మూల గూరమ్మకు పసుపు కుంకుమ నైవేద్యం,



పెనుమంట్ర, జులై-24, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు జిల్లా రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆషాఢమాసం పురస్కరించుకుని అమావాస్య సందర్భంగా రెడ్ల కులదైవం "శ్రీ మూల గూరమ్మ" అమ్మవారికి పసుపు కుంకుమ, నైవేద్యం, సారె భక్తి శ్రద్ధలతో సమర్పించడం జరిగింది.

# రైతుకు కోరమండల్ వారి టీవీఎస్ మోపెడ్ బహుమానం



పెనుమంట్ర, జూలై-24, ప్రభాతవార్త: మండలంలోని మల్లిపూడి గ్రామానికి చెందిన రుద్రుల రత్తయి అనే రైతుకు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నిర్వహించిన లాటరీలో భాగంగా ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసినందుకు ఈ బహుమతి లభించింది. ఈ బహుమతిని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో రైతుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు, కోరమండల్ ఏ జి ఎం విజయకుమార్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ గుప్తా, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గౌరీ శంకర్ కార్పెంటర్ యూనియన్ సంఘం సమావేశం



మొగల్తూరు జూలై 24 (ప్రభాతవార్త) గౌరీ శంకర్ కార్పెంటర్ యూనియన్ సంఘం వారు ప్రతి నెల అమావాస్య రోజు సంఘం సమావేశం ఏర్పాటు చేసుకుంటారు, దీనిలో భాగంగా గురువారం మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధిలో వన మల్లికార్జున స్వామి వారి ఆలయ ఆవరణలో గౌరీ శంకర్ కార్పెంటర్ యూనియన్ సంఘం మండలాధ్యక్షులు చింతోజు పాండురంగాచారి (చిన్న) ఆధ్వర్యంలో కార్పెంటర్ సంఘం సమావేశం నిర్వహించారు,

# డెంగు వ్యాధిపై అవగాహన ర్యాలీ



అత్తిలి –జూలై 24 ప్రభాతవార్త (గణపవరం)డెంగు వ్యాధిపై గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం 3 సచివాలయం నందు వైద్యాధికారి డాక్టర్.కే. ఓంకారనాథ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ మాసోత్స వాలు సందర్భంగా డెంగు వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామములో ఇంటింటా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సమిష్టి భాగ స్వామ్యముతోడెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చునని అన్నారు. దోమలు పెరగకుండా చూసుకోనుట, ప్రతి ఇంటి యజమాని బాధ్యత అని చెప్పారు..

# మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్.



అత్తిలి –జూలై 24( ప్రభాత వార్త) :అత్తిలి లో గల మండల పరిషత్తు బాలుర ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అత్తిలి తాసిల్దార్ దసిక వంశీ తనిఖీ చేశారు. భోజనం నాణ్యతగా ఉందా లేదా మెనూ ప్రకారం వంట చేస్తున్నారా తదితర విషయాలను ఆరా తీశారు. భోజనాన్ని రుచి చూశారు. భోజన పథకానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. తాసిల్దారు వెంట రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ డ్రైవర్ల కోసం దరఖాస్తు.


అత్తిలి –జూలై 24 (ప్రభాతవార్త ): తణుకు డిపో లో రోజువారి వేతనముతో అవుట్సోర్సింగ్ డ్రైవర్స్ గా పనిచేయుటకు డ్రైవర్స్ ను తీసుకో నున్నట్లు డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ తెలిపారు.హెవీ లైసెన్స్ వచ్చి కనీసం 18 నెలలు పూర్తి అయిన వారు అర్హులన్నారు.డ్రైవర్స్ బయోడేటా పరిశీలించి ఎటువంటి యాక్సిడెంట్ లేనట్లుగా బ్రేక్ ఇన్స్పెక్టర్ తో లెటర్ తో పాటు ఆధార్ కార్డు, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని రావాలెన్నారు. రికార్డు లు పరిశీలించి మెడికల్ చేయించి, ట్రైనింగ్ కు పంపించి ఎంపిక ఐన వారిని రోజువారి వేతనానికి తీసుకుంటామన్నారు. దరఖాస్తులు తణుకు డిపో అసిస్టెంట్ మేనేజర్ కార్యాలయం లో ఇవ్వాలన్నారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.7382908959 .

# తాగునీరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మొగల్తూరు జూలై 24 (ప్రభాతవార్త) కేపీ పాలెం నార్త్ పంచాయితీ పరిధిలో జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా 35 లక్షల రూపాయలు 100% నిధులతో తాగునీరు అభివృద్ధి పనులకు గురువారం ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లక్ష్యం గ్రామాలన్నింటికీ శుద్ధమైన త్రాగునీరును అందించడం, త్రాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలలో ప్రాధాన్యాత్మకంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, ప్రతి గ్రామంలోనూ సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలన్నింటిని శరవేగంగా పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి కృష్ణమోహన్ (సోంబాబు) ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్, నిప్పులేటి తారక రామారావు, టిడిపి బిజెపి జనసేన తదితర నాయకులు వీర మహిళలు స్థానికులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐశ్వర్య దుర్గకు అభిషేకం.



అత్తిలి– జూలై 24 (ప్రభాతవార్త )అత్తిలి శివారు రామన్నపేట లో ఉన్న ఐశ్వర్య దుర్గాదేవి ఆలయం లో అమావాస్య గురువారం సందర్భంగా రాహు గ్రహం అధిష్టాన దేవత అయిన ఐశ్వర్య దుర్గా దేవి కి అభిషేకం , కుంకుమపూజ , పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చేబోలు రామలింగేశ్వర శర్మ అద్వర్యం లో కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# గరుడ పంచమి అభిషే కాలు.

అత్తిలి– జూలై 24 (ప్రభాత వార్త) అత్తిలి శివారు గంటా వారి పంత లో గల కొండల రాయుడు ఆలయం వద్ద శ్రావణమాసం మంగళవారం గరుడ పంచమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హెూమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గొట్టుముక్కల సత్యనారాయణ రాజు తెలిపారు. తులా, విశాఖ, కర్కాటక, మీ న, ధనస్సు, మిధున రాశి వారు, అనురాధ నక్షత్రం వారు గరుడ పంచమి సందర్భంగా అభిషేకాలు చేయించుకోవడం ఎంతో శ్రేయస్కరమని ఆయన తెలిపారు. దీనివల్ల ఎంతో ఫలితం ఉ ంటుందని అన్నారు. భక్తులు గరుడ పంచమి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# మౌంజీపాడు లో సుపరిపాలన కార్యక్రమం.



అత్తిలి– జులై 24 ( ప్రభాత వార్త ): పెంటపాడు మండలం మౌంజీపాడు లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జీ, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులుపాతూరి రామ్ ప్రసాద్ చౌదరి, మండల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామస్తులకు వివరించారు.

# గుర్రం జాషువాకు ఘన నివాళి



చింతలపూడి.. ప్రభాత వార్త :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవిహొగుట్టం జాషువా (సెప్టెంబర్ 28, 1895- జూలై 24,1971). సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంగ భావించబడ్డహొకులంలోహొజన్మించినందు వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువాబీ ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాదాని, జాషువా రచనల గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ .జె .కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జాషువా రచనలో గబ్బిలం కావ్యం సర్వోత్తమైనదని వివరించారు. ఐక్యూ.ఎసి.కోఆర్డినేటర్ డా.సయ్యద్ మీర్ హాసీం మాట్లాడుతూ కవిత్వం ద్వారా సామాజిక విప్లవానికి బీజం వేసిన నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పోలవరం నిర్వాసితుల కాలనీల్లో సౌకర్యాలు కల్పించాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: పోలవరం నిర్వాసితులను రోడ్డున పడవేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలని, తక్షణమే నిర్వాసితుల కాలనీల్లో సకల సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జీవరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పోలవరం నిర్వాసితుల కాలనీల్లో పార్టీ నాయకులు పర్యటించారు. మండల కమిటీ సభ్యులు పఠాన్ మస్తాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీల్లో నిర్వాసితుల ఇళ్ళను పరిశీలించారు. కాలనీల్లో సమస్యలు పరిష్కారం కాకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యాచరణ చేపడతామని జీవరత్నం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందుగుల ప్రభాకర రావు, పోతురాజు చంటి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి గుండెల్లో చిరంజీవి ... అపర భగీరధుడు సరార్ధార్ కాటన్ దొర



భీమవరం జులై 24 ప్రభాతవార్త :గోదావరి గుండెల్లో చిరంజీవి .. అపర భగీరథుడిగా సర్ ఆర్థర్ కాటన్ చరిత్రలో నిలిచిపోయారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు అన్నారు. భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని కాటన్ విగ్రహం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ ధవళేశ్వరం ఆనకట్టతో గోదావరిజిల్లాలకు పునరుజ్జీవనం ప్రసాదించి ఆరాధ్య దైవం కాటన్ అని, గోదావరి జిల్లాల ప్రదాత, ఉభయ గోదావరి జిల్లాల ప్రజల ఆశాజ్యోతి, అపర భగీరథుడు కాటన్ దొర అని అన్నారు. అటువంటి మహానుభావులకు నివాళులర్పించడం గొప్పధన్యమని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, కేజీఆర్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ తరాలు మారినా గోదారి గుండె చప్పుడు ఆ దొరే అని, భగీరథుని మించిన మహనీయుడు కాటన్ దొర అని, గోదావరి గల గలలు ఎక్కడ ఎలా ఉన్నా గోదావరి జిల్లా వాసుల గుండెల్లో మాత్రం కాటన్ గుండె చప్పుడులా వినిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ మురళి మోహన్, యువి ప్రసాద్, కొండ్రు శ్రీనివాస్, ముంతి గణపతి, గొలగని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తిలి లో కాటన్ వర్ధంతి.

అత్తిలి– జూలై 24 (ప్రభాత వార్త ):అపర భగీరథుడు, గోదావరి జలాలు వృధా కాకుండా బ్యారేజ్ కట్టి లక్షలాది ఎకరాలు సస్య శ్యామలం చేసి కోట్లాది మది లో దేవుడు లా నిలిచిన కాటన్ దొర వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. టీడీపీ నాయకుడు పుష్పాల అర్జునరావు తదితరులు కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# కోదండ రామాలయంలో పంచామృత అభిషేకములు




జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని రామచంద్ర పురంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయ స్వామి వారి దేవస్థానంలో గురువారం స్వామివారి జన్మనక్షత్రం పునర్వసు అయిన సందర్భంగా పంచలోహ ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మద్దూరి వంశీకృష్ణ శర్మ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోతుకూరి నారాయణరావు సరోజినీ దంపతులు,ఉపాధ్యక్షులు వరికూటి ధర్మారావు,కార్యదర్శి కోరా రఘురాం,కొప్పరపు సురేష్, సత్య,రాము,ప్రమీల,సందీప్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెర



## సలసల మరిగే...

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా చిత్రం హరిహర వీరమలు గురువారం జనం ముందుకొచ్చింది. ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో ఒక రోజు ముందే రాత్రి ప్రీమియర్ షోస్‌నూ వేశారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన హరిహర వీరమల్లు సినిమాను క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేశారు. 17వ శతాబ్దానికి చెందిన కథతో రూపుదిద్దున్న హరిహర వీరమల్లుఖికు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించారు. ఈ సినిమా నుండి తాజాగా మరో లిరికల్ వీడియో విడుదలైంది. సలసల మరిగే.. అంటూ సాగే ఈ అర్థవంతమైన పాటను ప్రముఖ గీత రచయిత చైతన్య ప్రసాద్ రాశారు. దీనిని సాయిచరణ్ భాస్కరుని పాడారు. అతనితో పాటు లోకేశ్వర్ ఈదర, హౌమత్ మహమ్మద్, పీవీఎన్ఎస్ రోహిత్ తదితరులు గానం చేశారు. నప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. రూ. 250 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ప్రీమియర్ షోకు కలెక్షన్ల వర్షం కురిసి నట్లుగా తెలుస్తోంది. ప్రీమియర్స్ ద్వారానే సినిమా రూ. 11 కోట్లకు పైగా కలెక్ట్ చేసినట్లుగా చెబుతున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో రూ. 7 కోట్లు, ఓవర్సీస్‌లో రూ. 4 కోట్లు రాబట్టి నట్లుగా సమాచారం. అలాగే సినిమా మొదటి రోజే రూ. 80 కోట్లకు పైగా కలెక్ట్ చేస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



### కొల్లాగొట్టినాదిరో..

వారం రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా నిధి అగర్వాల్ హవానే కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ సరసన నిధి నటించిన హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయింది. దీంతో వారం రోజులుగా ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది నిధి. ఇక ఎక్కడికి వెళ్లినా సరే

పాపలకే పాప నిధి పాప అంటూ హీరోయిన్‌ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు ఫ్యాన్స్. పవన్ కళ్యాణ్ కూడా వీరమల్లు ప్రమోషన్స్‌ని నిధి తన భుజాలపై మోసిందంటూ కొనియాడారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డార్లింగ్ ప్రభాస్ ఇలా ఇద్దరూ బడా స్టార్లతో వర్క్ చేసే అవకాశం కొట్టేసి శభాష్ అనిపించుకుంది ఈ ముద్దుగుమ్మ.

కెరీర్‌లోనే అతి పెద్ద ప్రాజెక్టులైన ఈ రెండింటిలో హరిహర వీరమల్లు చిత్రంలో కొల్లగొట్టినాదిరో అంటూ కుర్రాళ్ల గుండెల్ని నిజంగానే కొల్లగొట్టేసింది నిధి. సినిమాలోనే కాకుండా బయట సోషల్ మీడియాలో కూడా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇస్తుంది. తాజాగా ఆమె తన ఫొటోలను షేర్ చేసింది.

## ఏదీ శాశ్వతం కాదు



తాజాగా రష్మీ పంచుకున్న ఓ పోస్ట్ అభిమానులకు షాక్ ఇచ్చింది. మళ్లీ కలుద్దాం అంటూ ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆమె ఇలా ఎందుకు పోస్ట్ పెట్టిందని అంతా ఆశ్చర్యపోయారు. రష్మీ గౌతమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లితెరపై ట్రెండీ యాంకర్‌గా, అప్పుడప్పుడు సినిమాల్లో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తను చెప్పాలనుకున్న విషయాన్ని సోషల్ మీడియా వేదికగా సూటిగా చెబుతుంటారు. నెగటివ్ కామెంట్స్ చేసే వాళ్లపై ఆమె మాటలు కాస్త ఘాటుగానే ఉంటాయి. అలాగే హాట్‌హాట్ లుక్స్‌తో ఎంటర్‌టైన్ చేయడంలోనే ముందుంటారు. తాజాగా ఆమె పంచుకున్న ఓ పోస్ట్ అభిమానులకు షాక్ ఇచ్చింది. ఏదీ శాశ్వతం కాదు. ఈ కాలం కూడా గడిచిపోతుంది. మళ్లీ కలుద్దాం అంటూ ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అయితే ఆమె ఇలా ఎందుకు పోస్ట్ పెట్టిందని అంతా ఆశ్చర్యపోయారు. ఆ పోస్ట్‌లోనే అసలు విషయం ఏంటో కూడా చెప్పారు. ఇక సోషల్ మీడియాకు గుడ్ బై అనేది రష్మీ పోస్ట్ సారాంశం. హాలో ఆల్.. ఒక నెల రోజులపాటు డిజిటల్ డీటాక్స్ పాటించాలనుకుంటున్నా. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా కొన్ని ఒడుదొడుకులను ఎదుర్కొం టున్నాను. సోషల్ మీడియా కూడా అందులో ఓ భాగమే. కొన్నిసార్లు అది మన ఆలోచనలను చాలా ప్రభావితం చేస్తుంది. ఒక విషయంలో మాత్రం మాట ఇస్తున్నా. కచ్చితంగా నేను డబుల్ ఎనర్జీతో తిరిగి వస్తా. నా శక్తియుక్తులను రీ బిల్ట్ చేసుకోవాలి. ఎలాంటి ప్రేరణ, డిజిటల్ ఎఫెక్ట్ లేకుండా నాకు నేను ఆత్మ పరిశీలన చేసుకోవాలి. నేనెప్పుడూ బలంగా ఉంటానని అందరూ అనుకుంటారు. కానీ కొన్నిసార్లు నేనూ కుంగిపో తున్నాను. కొన్ని విషయాలను సరిదిద్దుకోవడానికి ఇది నాకు సరైన సమయం. అభిమానులకు అందుబాటులో ఉన్నా లేకపోయినా మీ ప్రేమ మద్దతు కంటిన్యూ అవుతుందని ఆశిస్తున్నాన్ను అని అన్నారు. ఉన్నటుండి రష్మీ ఇలాంటి పోస్ట్ పెట్టడంతో ఫ్యాన్స్ తనకు ఏమైందంటూ ఆరాలు తీస్తున్నారు.



## వార్ 2లో.. ఆల్ఫా బ్యూటీస్

బాలీవుడ్ స్పై యాక్షన్ మూవీస్‌లో మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోంది వార్ 2 మూవీ. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ , హృతిక్ రోషన్ కలిసి తెరపై సందడి చేయనున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఇది ఆగస్టు 14న థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఇద్దరు సూపర్‌స్టార్ల కలయిక కారణంగా ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

మరోవైపు జూలై 26న మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. టీజర్‌లో కనిపించిన భారీ యాక్షన్ సన్నివేశాలు, ఎన్టీఆర్ హృతిక్ మధ్య జరిగే హైఇంటెన్సిటీ ఫైట్ సీక్వెన్సెస్ ప్రేక్షకులను థ్రిల్‌కు గురిచేశాయి. ఇదిలా ఉంటే ఆస్ట్రేలియా మెల్ బర్న్‌లో యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఆకాశంలో స్మోక్‌తో ఎన్టీఆర్ వార్ 2 అంటూ రాసిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

ఇదే సమయంలో మేకర్స్ మరో భారీ సర్‌ప్రైజ్‌ను ప్లాన్ చేస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

వార్ 2 సినిమా క్లైమాక్స్ తర్వాత, యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న మరో స్పై యాక్షన్ చిత్రం ఆల్ఫాకు సంబంధించిన ఒక సీక్వెన్స్‌ను స్క్రీన్‌పై చూపించనున్నారట. అలియా, శార్వరీ వార్ 2 చివరిలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెన్స్ ప్రేక్షకులను థియేటర్లలో కేరింతలు కొట్టించేలా ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆల్ఫా మూవీ రెండు వేర్వేరు నేపథ్యాల నుంచి వచ్చిన యువతులు స్పై ఏజెంట్లుగా చేసే హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.

ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదల కానుంది. అంతకు ముందు, వార్ 2లో షారుఖ్ ఖాన్ గెస్ట్ రోల్‌లో కనిపిస్తాడని లేదా క్లైమాక్స్ తర్వాత ఓ సీక్వెన్స్ ఉంటుందని ఊహాగానాలు వచ్చాయి. అయితే... ఇప్పుడు ఆల్ఫా సీక్వెన్స్‌తో సినిమాకు శుభం కార్డు పడుతుందని అంటున్నారు. వార్ 2 తర్వాత స్పై యూనివర్స్ నుండి వచ్చేది ఆల్ఫానే అని యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సీన్స్‌తో చెప్పకనే చెబుతునట్టు అవుతోంది. వార్ 2 చూసి థియేటర్ల నుండి బైటకు వెళ్ళే ప్రేక్షకుల మనసుల్లో ఆల్ఫాను చూడాలనే కోరిక కలిగేలా యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ నిర్ణయం తీసుకుందని అంటున్నారు.



## పొలిటికల్ గ్రౌండ్ వర్క్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా రాజకీయాల వైపు ఆసక్తి కనబరుస్తున్నాడని సమాచారం. అభిమానులందరినీ క్రోడీకరించి, వారిని పార్టీ కార్యకర్తలుగా మార్చే వ్యూహానికి ధనుష్ శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలుస్తోంది. నిజానికి తమిళనాడు రాజకీయాలు, సినిమా రంగం చెట్టపట్టాలేసుకునే కొన్ని దశాబ్దాలుగా తిరుగుతున్నాయి. కరుణానిధి, ఎంజీఆర్, జయలలిత వీళ్లంతా ముఖ్యమంత్రులు కాకముందు... రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించిన వారే. అలానే ఎంజీఆర్ భార్య జానకీ రామచంద్రన్ తో పాటు శివాజీ గణేశన్, టి. రాజేందర్, శరత్ కుమార్ వంటి వారు కొన్ని పార్టీలలో ప్రధాన పదవులను నిర్వహించారు. మరి కొందరు సొంత పార్టీలు పెట్టారు. చిత్రం ఏమంటే... రజనీకాంత్ వంటి సూపర్ స్టార్ పాలిటిక్స్‌లోకి అడుగుపెడతానని, సొంత పార్టీ పెడతానని చెప్పి... చివరకు యూ టర్న్ తీసుకున్నారు. అందరితో మంచిగా ఉండాలనుకునే రజనీకాంత్ లాంటి వారికి పాలిటిక్స్ పడవని సన్నిహితులు చెబుతుంటారు. అయితే... రజనీకాంత్ సమకాలీనుడైన కమల్ హాసన్ మాత్రం సొంత పార్టీ పెట్టాలనే కోరికను తీర్చుకున్నారు. రాజకీయ నేతగా గొప్ప విజయాలను అందుకోలేకపోయినా, ఎదురు దెబ్బలు తగిలినా... ఇప్పటికీ పార్టీని నిర్వహిస్తున్నారు. ఆ మధ్య జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడులో అధికార డీఎంకెకు మద్దత్తు పలికాడు కమల్ హాసన్. దాంతో తాజాగా ఆయనను డీఎంకే పార్టీ రాజ్యసభకు పంపింది. ఇదే సమయంలో స్టార్ హీరో విజయ్ పార్టీ పెట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. జయలలిత మరణానంతరం అన్నా డీఎంకే చీలిపోవడంతో దానిని భర్తీ చేసే క్రమంలో తాను పార్టీ పెట్టి లబ్ది పొందొచ్చని విజయ్ భావించి ఉండొచ్చు. ఈసారి జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని విజయ్ చెబుతున్నారు. అందుకే పొంగల్ కానుకగా రాబోతున్న జన నాయగన్ తర్వాత ఇక సినిమాలు చేయనని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో రజనీకాంత్ చేయని పనిని ఆయన మాజీ అల్లుడు ధనుష్ చేయబోతున్నాడని సమాచారం. ధనుష్‌కు సైతం రాజకీయాల మీద ఆసక్తి ఉందని, అందుకే అతను అందుకోసం ఇప్పటి నుండే రంగాన్ని సిద్ధం చేసుకుంటున్నాడని వార్తలు వస్తున్నాయి. సహజంగా హీరోలు తమ అభిమానులను తరచూ కలుసుకోవడం, వారి అవసరాలను తీర్చడం అనేది చేస్తూనే ఉంటారు. అయితే కొందరు మాత్రం ప్రత్యేకంగా వారికోసం కొంత సమయం కేటాయించి ఫోటోలు దిగుతుంటారు. తమ సినిమాల విడుదల సమయంలో ఇలా హీరోలు చేయడం పరిపాటి. కానీ ధనుష్ మాత్రం ఇందుకు భిన్నంగా ఇకపై 25 వారాల పాటు ప్రతి ఆదివారం అభిమానులను కలుసుకుని, వారితో చర్చించి, ఫోటోలు దిగాలనే నిర్ణయం తీసుకున్నాడట. ప్రతి వారం 500 మంది అభిమానులతో ఆయన ఇంటరాక్ట్ కాబోతున్నాడట. ఈ కార్యక్రమానికి గత ఆదివారమే శ్రీకారం చుట్టాల్సి ఉన్నా... ధనుష్ కాలికి దెబ్బ తగలడంతో దానిని 27వ తేదీకి వాయిదా వేశాడట. కేవలం సినిమాలు, వాటి ప్రమోషన్స్ కోసమైతే... ఇంత సమయం వెచ్చించాల్సిన పనిలేదని, ధనుష్ రాబోయే రోజుల్లో రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే ఆలోచనతోనే ఇంత గ్రౌండ్ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. గతంలోనూ కొందరు స్టార్ హీరోలు ఫోటోల పేరుతో అభిమానులకు ఎర వేసి ఆ తర్వాత వారిని పార్టీ కార్యకర్తలుగా మార్చేసిన వైనాలు తమిళనాట ఉన్నాయి.



## కింగ్డమ్‌కీ హైక్

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ కింగ్డమ్. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోంది. మరో వారం రోజుల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. జులై 31న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ నెల 26న ట్రైలర్‌ను రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకి ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ రేట్లు పెంచుకోడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. కింగ్డమ్ సినిమాకి టికెట్ రేట్స్ హైక్ కోరుతూ చిత్ర బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దీనికి గవర్నమెంట్ సానుకూలంగా స్పందించింది. సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు ధరల పెంపునకు పర్మిషన్ ఇచ్చింది. ఈ మేరకు జీవో జారీ చేసింది. జీఎస్టీతో కలిపి సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.75 పెంచుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. దీంతో భారీ ఓపెనింగ్స్ తెచ్చుకోడానికి ఈ సినిమాకి అవకాశం కలుగుతుంది.

## సైకో కిల్లర్..

ఎప్పటిలాగే ఈ శుక్రవారం (జూలై 25) కూడా పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు ఓటీటీలోకి రానున్నాయి. తెలుగుతో పాటు ఇతర భాషలకు చెందిన సినిమాలు, సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. ఇందులో ఇటీవలే థియేటర్లలో రిలీజై సూపర్ హిట్‌గా నిలిచిన ఓ సినిమా కూడా ఉంది. క్రైమ్ థ్రిల్లర్ అండ్ ఇన్వెస్టిగేషన్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ చిత్రం



ఆడియెన్స్‌ను బాగా మెప్పించింది. బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరు వసూళ్లు రాబట్టింది. అయితే నెల తిరక్కుండానే ఓటీటీలోకి రానుంది. సినిమా కథ విషయానికి వస్తే.. ఇదొక డిఫరెంట్ క్రైమ్ థ్రిల్లర్. అమ్మాయిల హత్యల చుట్టూ తిరిగే స్టోరీ. రమ్య అనే అమ్మాయి హత్యతో ఈ సినిమా కథ మొదలవుతుంది. గుర్తు తెలియని వ్యక్తి ఓ మండే స్వభావం ఉన్న డ్రగ్‌ను ఆమెలోకి ఇంజెక్ట్ చేసి చంపేస్తారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీస్ ఆఫీసర్ ధృవ రంగంలోకి దిగుతాడు. పదేళ్ల క్రితం అతని కూతురు కూడా ఇలాగే హత్యకు గురవడంతో ధ్రువ ఈ కేసును పర్సనల్‌గా తీసుకుని ఇన్వెస్టిగేట్ చేస్తారు. అలా తనకు దొరికిన ఆధారాలతో అరవింద్ అనే యువకుడిని అదుపులోకి తీసుకుంటాడు. అతడిని విచారిస్తే.. ఎవరూ ఊహించలేని కొన్ని సంచలన నిజాలు బయటకు వస్తాయి. అరవింద్ వింత ప్రవర్తన, అతీంద్రయ శక్తికి ధృవ ఆశ్చర్యపోతాడు. మరి అరవింద్ కు, అమ్మాయిల హత్యలకు సంబంధమేంటి? ధృవ కూతురిని చంపింది ఎవరు? అసలు కిల్లర్ మోటివ్ ఏంటి? ధ్రువ ఈ కేసును సాల్వ్ చేయగలిగాడా? కిల్లర్‌ను పట్టుకున్నాడా? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ క్రైమ్ థ్రిల్లర్ పేరు మార్గన్. బిక్షగాడు ఫేమ్ విజయ్ ఆంటోని హీరోగా నటించాడు. అజయ్ దిశాన్, బ్రిగిడా, దీప్శిఖ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

## అతడిని క్షమించకూడదు..

బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ తాజాగా జాన్వీ కపూర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరలవుతోంది. మహారాష్ట్రలోని ఠాణె జిల్లాలోని ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై ఓ వ్యక్తి అమానుషంగా దాడి చేసిన ఘటనపై ఆమె రియాక్ట్ అయ్యింది. అతడి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అతడిని ఎప్పటికీ క్షమించకూడదని రాసుకొచ్చారు. ఇలాంటి ప్రవర్తన సరైందని ఎవరైనా ఎందుకు అనుకుంటారు ? ఎదుటివాళ్లపై చేయి ఎలా వేస్తారు. ? మానవత్వం లేకుండా చేసిన ఈ పనిపై కనీసం పశ్చాత్తాపం, అపరాధభావం ఉండదా.. ?



ఇలాంటి మీ ప్రవర్తన చూసి ఎవరైనా మీతో కలిసి ఉండాలనుకుంటారా..? ఇది చాలా అవమానకర చర్య. ఇలాంటి ప్రవర్తనను మనం ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను ఖండించి అతడిని శిక్షి ంచకపోతే అది మనకే సిగ్గుచేటు. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే " అంటూ తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశారు. ఈ క్రమంలో ఘటన విషయానికి వస్తే.. ఠాణె జిల్లాలోని శ్రీబాల చికిత్సాలయంలో సోమవారం ఓ వ్యక్తి తన బిడ్డను డాక్టర్ కు చూపించేందుకు క్యూ పద్ధతి పాటించకుండా ముందుకు వెళ్లేందుకు ట్రై చేశాడు. దీంతో రిసెప్షనిస్ట్ అతడిని అడ్డుకుని అపాయింట్‌మెంట్ లేకపోతే లైనులో రావాలని సూచించారు. దీంతో ఆగ్రహించిన ఆ వ్యక్తి ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమెను కాలితో తన్నడమే కాకుండా జుట్టు పట్టుకొని నేలపై ఈడ్చుకుంటూ వెళ్లాడు. ఇందుకు సంబంధించిన విజువల్స్ సిసి కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. జాన్వీ కపూర్ ఇప్పుడు తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చిన దేవర సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఫస్ట్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న జాన్వీ.. ఇప్పుడు రామ్ చరణ్ జోడిగా పెద్ది చిత్రంలో నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.

## రావణాసురుడిగా టాలీవుడ్ విలన్

రామాయణంపై ప్రస్తుతం పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు తెరకెక్కుతున్నాయి. అందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవిల రామాయణ్. ఇందులో కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నాడు. అయితే ఇదే రామయాణాన్ని ఆధారంగా చేసుకుని మరికొన్ని భాషల్లో సినిమాలు, వెబ్ సిరీస్ లు తెరకెక్కనున్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ ప్రముఖ నటుడు రావణాసురుడి గెటప్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు తెలుగు సినిమాల్లో నటించి మెప్పించారాయన. అలాగే హిందీ సినిమాల్లోనూ మెరిశారు. తెలుగులో అయితే పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, రవితేజ, కళ్యాణ్ రామ్, నాగ చైతన్య తదితర హీరోల సినిమాల్లో నటించాడు. కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగానూ మెరిశాడు. తమిళం, కన్నడ, మరాఠీ భాషల్లోనూ నటించి అక్కడి ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు ఏకంగా రావణాసురుడిగా కనిపించి ఫ్యాన్స్‌కు షాక్ ఇచ్చారు. ఆయన మరెవరో కాదు అశుతోష్ రాణా. మాస్ మహారాజ్ హీరోగా చేసిన వెంకీ సినిమాలో విలన్ రోల్‌తో ఆయన బాగా ఫేమస్ అయ్యారు. అంతకు ముందు పవన్ కళ్యాణ్ నటించిన బంగారం సినిమాలో భూమారెడ్డి పాత్రలోనూ అదరగొట్టారు.



## వచ్చే యేడాది మైఖేల్ బయోపిక్

గ్లోబల్ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ ఖిమైఖేల్. పాప్ మహారాజు మైఖేల్ జాక్సన్ జీవిత కథను వెండితెరపై ఆవిష్కరించనున్న ఈ భారీ చిత్రం 2026 ఏప్రిల్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అనేక విశేషాల సమహారంగా రూపొందుతూ ఆసక్తిని రేపుతోంది. మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ తన మామ పాత్రలో నటిస్తుండటం ఈ సినిమాకు హైలెట్ గా నిలవనుంది. నటులు కోల్మన్ డొమింగో, నియా లాంగ్ మైఖేల్ తల్లిదండ్రులుజో, కాథరిన్ జాక్సన్ పాత్రల్లో కనిపించబోతున్నారు. మైల్స్ టెల్లర్.. జాన్ బ్రాంకాగా, లారెంజ్ టేట్ బెర్రీ... గోర్డీగా, లారా హారియర్... సుజాన్ డి పాస్‌గా, కాట్ గ్రాహం... దయానా రాస్‌గా, జెస్సికా సులా.. టోయా జాక్సన్‌గా కనిపించబోతుండడం ఈ సినిమాకు అడ్వాంటేజ్‌గా మారుతోంది.

మైఖేల్ జాక్సన్ బాల్యం నుంచి ప్రపంచ స్థాయి పాప్ సింగర్‌గా ఎదిగిన ప్రయాణాన్ని మైఖేల్ మూవీలో చూపించబోతున్నారు.

# రైల్వేలో ఆమె పాత్ర కీలకం !




**రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)... ఇప్పటి వరకూ ఈ మగవారిదే అధిపత్యం..** ఆ చరిత్రను తిరగరాశారు సీనియర్ ఐపిఎస్ అధికారిణి సోనాలీ మిశ్రా. తాజాగా ఆర్‌పిఎఫ్‌నకు డైరెక్టర్ జనరల్‌గా నియమితులై, ఘనత సాధించిన తొలి మహిళగానూ నిలిచారు. ప్రయాణికుల భద్రత, రైల్వే ఆస్తులను చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్న నేరస్థులను విచారించడం, అరెస్టు చేయటం... ఇలా కీలక బాధ్యతలెన్నో అందులో ఉంటాయి. మధ్యప్రదేశ్ పోలీస్ స్పెషల్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తూ సోనాలి... 1993 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. తన మూడు దశాబ్దాల అనుభవంలో ఎన్నో కీలక నాయకత్వ స్థానాల్లో పనిచేశారు. 2021లో పంజాబ్‌లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో... సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఏర్పాటుకు నాయకత్వం వహించారు. ఈ బాధ్యత స్వీకరించిన మొదటి మహిళా కమాండర్ కూడా బిఎస్ఎఫ్ నిఘా నాయకత్వం వహించడంతోపాటు, ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉంటుంది, కశ్మీర్ లోయలో ఫోర్స్ ఏర్పాటుకీ నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు, ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టిన్‌గ్విష్‌డ్ సర్వీస్ (పీపీఎంఎస్), పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ (పీఎమ్ఎస్ఎమ్ఎస్) మెడళ్లు అందుకుంటారు. జులై 31న పదవీ విరమణ చేయనున్న మనోజ్ యాదవ్ ఈమె 2026 అక్టోబర్ 31 వరకు ఈ పదవిలో కొనసాగనుంది.

# సకల శుభప్రదం శ్రావణం



**పరమ పవిత్రం శ్రావణ మాసం. శ్రావణ మాసము తెలుగు సంవత్సరంలో ఐదవ నెల పౌర్ణమి రోజున శ్రవణ నక్షత్రము (అనగా చంద్రుడు శ్రవణ నక్షత్రంతో కలిసిన రోజు) కావున ఆ నెల శ్రావణము. వర్షఋతువు మూలంగా విరివిగా వర్షాలు పడతాయి.**

స్థితికారుడు అయిన శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైనది ఈ శ్రావణమాసం. ఈనెలలో వ్రతములు నోములు పూజలు చేయడం వలన విశేష ఫలితాలను సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తుందని అందుకనే ఈ శ్రావణ మాసం ఆధ్యాత్మిక మాసం అని అంటారు. అంతేకాదు శ్రామణమాసం మహిళలకు ఎంతో పవిత్రమైన మాసం. కనుక ఈ నెలలో చేసే పూజలు అత్యంత విశిష్టమైనవి అని హిందువుల నమ్మకం. శివ కేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం,శ్రావణ



మంగళవారం, శ్రావణ శుక్ర, శని వారం ఇలా నెలలో ప్రతి రోజూ విశిష్టత గలవే. ఈ నెలలో చేసే పూజలు అనంత పుణ్యములను ఇస్తాయని నమ్మకం. . ఈ నెలలో వ్రతములు, నోములు పూజలు ఆచారించడం వలన విశేష ఫలితాలను, సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తుందని అందుకనే మాసం అని అంటారు. అంతేకాదు శ్రావణ మాసం మహిళలకు ఎంతో పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలలన్నింటిలో ఎక్కువ వ్రతాలు ఈ నెలలో ఉంటాయి. కనుక ఈ నెలను వ్రతాలమాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని శాస్త్ర వచనం. ఈమాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణలు చెబుతున్నాయి. గొప్ప పవిత్ర మాసం. అంతేకాకుండా విశిష్ట పండుగలు కూడా వస్తాయి. వాస్తవానికి 'శ్రావణ' మనే ఈ పేరులోనే వేదకాలమనే అర్థం ఉంది. శ్రవణం అంటే వినుట అని అర్థం. వేదం గ్రంధమువలె పఠనం చేసేది కాదు. విని నేర్వదగినది. కనుక వేదాన్ని వినిపించే వారు గురువు. విని నేర్చుకొని వారు శిష్యుడు. వేదాధ్యయనం చేసి వ్యక్తికి మోహం తొలగి బ్రహ్మ స్వరూపం అర్థమౌతుందని రామాయణం ఉవాచ. కనుక శ్రావణ మాసం వేదాధ్యయన సమయమని త్రేతాయుగంలోనే పేర్కొన్నారు. పురుషులతో పాటు స్త్రీలకూ వేదపఠనంతో సమానమైన లలితా సహ స్రనామాది స్తోత్ర పఠనాలు, నోములు, వ్రతాలు, మోహమును తొలగించి సౌభాగ్యము నిచ్చేవి. శ్రావణ మాసంలో ఆచరించాల్సి న వ్రతాలలో ప్రధానమైనవి మంగళగౌరీ వ్రతం. శ్రాణమాసంలో వచ్చే 4 మంగళ వారాలపాటు ఈ మంగళగౌరీ వ్రతం పెళ్ళయిన మహిళలు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల తమ కుటుంబం భోగభాగ్యాలతో తులతూగుతుందని పురాణాల్లో పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీకృష్ణుడు తన సోదరీ అయినా ద్రౌపదిని ఈ వత్రం గురించి చెప్పినట్లు మహాభారతంలో కూడా ప్రస్తావన ఉంది. ఇక ఈ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం అత్యంత ముఖ్యమైనది. శ్రావణ శుక్రవారం పూట మహిళలంతా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతం ఆచరిస్తారు. ముఖ్యంగా మహిళలు తమ చుట్టూ ఉన్న ముత్తైదువులను ఆహ్వానించి పేరంటం నిర్వహిస్తారు. అలాగే శ్రావణ మాసంలో నూతన గృహప్రవేశలు, వ్యాపార ప్రారంభం, వంటివి కూడా నిర్వహించడం ద్వారా ఆయా రంగాల్లో విజయం సాధించవచ్చు అని పండితులు చెబుతున్నారు.

### ముహూర్తాల తేదీలు ఇవే..

ఈ నెలలో 26, 30, 31 తేదీలో ఆగస్టులో 1, 3,5,7,8,9,10,11, 12, 13, 14, 17 తేదీల్లో ముహూర్తాలున్నాయి. అలాగే, ఆగస్టు 21 నుంచి సెప్టెంబరు 21 వరకూ భాద్రపద మాసం. ఇది శున్యమాసం కావడంతో ముహూర్తాలు లేవు. ఆ తర్వాత సెప్టెంబరులో 23 నుంచి ప్రారంభమై 24, 26, 27, 28 తేదీల్లో.. అనంతరం అక్టోబరు, నవంబరు నెలల్లో కూడా ముహూర్తాలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ మాసాల్లో ఏకంగా 13 రోజుల చొప్పున శుభ ముహూర్తాలు ఉండటం విశేషం. అక్టోబరులో 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22 24,29, 30, 31 తేదీలు: నవంబరులో 1, 2, 7, 8, 12, 13, 15, 22, 23, 28, 27, 29, 30 తేదీల్లో శుభ ఘడియలున్నాయి. అనంతరం డిసెంబరు 8 నుంచి ఫిబ్రవరి ఆరో తేదీ వరకూ ఇంచుమించు రెండు నెలలపాటు ముహూర్తాలు లేవు.

# తేగలు తిందామా !



తేగంటి బిడ్డ అంటే తెగ కావాలన్నాడట అనేది సామెత. అందుకే పిల్లల్ని ఎప్పుడంటే అప్పుడు తేగలతో పోల్చకూడదు. ఇవి చలికాలంలోనే దొరుకుతాయి మరి. తెగలెంత కమ్మగా ఉంటాయో మాటల్లో చెప్పలేం.. తిని ఆనందించాలంటే! అయితే.. సమంగా కాలిపోయినవాటిని ఎంచుకోవాలి.

ఐరన్, ఒమేగా ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్, క్యాల్షియం, పొటాషియం, పొటాషియం, మెగ్నీషియం, విస్తారంగా. తేగలు తినడం వల్ల రోగనిరోధక శక్తి. నోటిపూతకు విరుగుడుగా. జీర్ణప్రక్రియ జీర్ణప్రక్రియ. శరీరంలో చేరిన మలినాలు. ఎముకలు, దంతాలు దృఢంగా. రక్తంలో చక్కెర స్థాయి. రక్తహీనత సమస్య. గర్భిణులు, వృద్ధులకు ఇవెంతో. తెల్లరక్త మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

# డైనింగ్ టేబుల్‌పై అందంగా..



వంటంతా ఎంతో శ్రద్ధగా, రుచికరంగా వండుకుంటాం. మరి ఆ వంటకాలన్నింటినీ చూడచక్కగా సర్దుకుంటేనే కదా మనసుకీ తృప్తి. అందుకే ఇప్పుడు డైనింగ్ టేబుల్ కోసమే ప్రత్యేకించి రకరకాల వస్తువులు మార్కెట్లోకి వచ్చేశాయి. వాటిలోకొన్నే ఈ టేబుల్‌వేర్ స్పూన్ హోల్డర్లూ, స్టాండింగ్ గరిటెలూ, రైస్ కుకర్లు.. వంటివి. సాధారణంగా మనం వండడానికి ఉపయోగించిన కుకర్లను అట్టే టేబుల్ మీద ఉంచలేం. మళ్లీ వండిన ఆహార పదార్థాలను వేరే



గిన్నెలోకి తీసుకున్న పెట్టుకోవడం అదనపు పని. అలాకాకుండా ఈ కుకర్లయితే నేరుగా టేబుల్‌మీద పెట్టేసుకోవచ్చు. అలానే వడ్డించుకున్న గరిటెలనూ పెట్టుకునేందు వీలుగా స్పూన్ హోలనదర్లూ, స్టాండింగ్ గరిటెలూ అందుబాటులో ఉన్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్,



నాన్‌స్టిక్, గోల్డ్ కోటింగ్.. లాంటి అనేక రకాల మెటీరియళ్లతో తయారుచేసిన ఇవి, విభినన రూపాల్లో లభిస్తున్నాయి. వీటివల్ల మనం తీనేటప్పుడు టేబుల్ మీద ఉన్న వస్తువులన్నీ క్రమపద్ధతిలో ఉండడమే కాకుండా, చూడ్డానికీ అందంగా, ఆకర్షణీయంగా అనిపిస్తాయి. అంతేకాదు, వీటిని మీ బంధువులూ, స్నేహితుల గృహప్రదేశం, పుట్టినరోజు, పండుగల వంటి ప్రత్యేక సందర్భాల్లో కానుక గానూ ఇవ్వొచ్చు. మీకూ నచ్చా యా మరి!

# గోరుమిటీలు..



**కావాల్సినవి :** మైదా-కప్పు, ఉప్మా రవ్వ-పావు కప్పు, ఉప్పు-చిటికెడు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు, పంచదార-కప్పు, ఇలాచీ-అర చెంచా, నూనె-సరిపడా.

**తయారీ :** గిన్నెలో మైదా, ఉప్పు, రవ్వ, కరిగించిన నెయ్యి వేసి ఉండలు లేకుండా కలపాలి. దీంట్లో కొన్ని నీళ్ల పోసి చపాతీ పిండిలా కలపాలి. ఈ పిండి ముద్దను బొటనవేలి గోరుతో నొక్కుతూ చిన్న చిన్నగా చేసుకోవాలి. ఆ తర్వాత నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. బాండీలో చక్కెర, యాలకుల పొడి వేసి తగినన్ని నీళ్ల పోసి పొయ్యి మీద పెట్టి తీగపాకం వచ్చేవరకు కలుపుతూ ఉండాలి. ఈ పాకంలో వేయించిన గోరుమిటీలను వేసి కాసేపు నానబెట్టాలి.


# మీ అంచనాలకు తగ్గట్టు లేరా?

**ఆలుమగల మధ్య అనుబంధానికి ప్రత్యేకమైన నిబంధనలేమీ ఉండవు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, పొరబాట్లు సరిదిద్దు కుంటూ,** ఒకరికొకరు చేయూత నిచ్చుకుంటూ సాగాలి. అప్పుడే ఆ బంధం కలకాలం నిలుస్తుంది. మీరే నేర్పిచండి.. మీరు చిన్నప్పటి నుంచి తక్కువ ఖర్చు, పొదుపు చేసే కుటుంబం నుంచి వచ్చి ఉండొచ్చు. ఎదుటివాళ్లలో నిర్లక్ష్యం, దుబారా కనిపించొచ్చు. మీరు పెరిగిన వాతా వరణం లోని పద్ధతు లు ఒకలా ఉండొచ్చు. మీ భాగస్వామి ఆ పనుల్ని మరోలా చేయొచ్చు. అలాగని మీరే కరెక్టనీ, వారిని ఎత్తిచూపడమే పనిగా పెట్టుకుంటున్నారా? ఇలా చేస్తే అవతలివారు మారడం సంగతి అలా ఉంచితే, మీ వల్ల వారు బాధపడే ప్రమాదం ఉంది. మీకు నచ్చినట్లు చేయాలంటే నెమ్మదిగా చెప్పి అలవాటు చేయించడమేసరైన పని. అలానే ప్రతి పనిలోనూ భాగ స్వామ్యం చేయడం వల్ల ఈ సమస్యను అధిగమించొచ్చు.



**మనసు విప్పి మాట్లాడండి...** కాపురంలో కలతలు సహజమే. అలాగని రోజూ గొడవపడుతుంటే ఎవరూ సంతోషంగా ఉండలేరు. కలతలకు కారణం దాపరికాలు, నిజాయతీ లేకపోవడం, అబద్ధాలు.. వంటివే కాదు.. సరైన సమయం ఇవ్వక పోవడం అని కూడా గుర్తించండి. అది మరిన్ని సమస్యలకు దారితీసి మీ బంధాన్ని చీల్చే యొచ్చు. దీన్ని పోగొట్టు కోవాలంటే భాగ స్వామితో మనసువిప్పి మాట్లాడడమే పరిష్కారం. అప్పటికీ అది సాధ్యం కాకపోతే నిపుణుల సాయం తీసుకోండి. కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లండి. మీ భాగస్వామిపై ప్రేమను వ్యక్తం చేసే తీరు ఒకలా ఉండొచ్చు. అవతలివారు మీపై చూపించే అప్యాయత మరోలా ఉండొచ్చు. కానీ అది తమ అంచనాలకు తగ్గట్లు లేనప్పుడు తీవ్రంగా కుంగిపోతారు. తమ ఉద్వేగాలతో ఎదుటివాళ్ల కాళ్లకు బంధం వేయాలనుకుంటారు. ఇది క్రమంగా మీ మధ్య అనుబంధానికి పెనుప్రమాదంగా మారొచ్చు. అలాంటప్పుడు కలిసి కూర్చుని మాట్లాడుకోండి. మా ఆలోచనల్ని స్పష్టంగా చెప్పగలిగితే సమస్య సద్దుమణిగిపోతుంది.

# మందుల విషయంలో, సొంత నిర్ణయాలు వద్దు!



**వైద్యులు రాసిచ్చిన మందులు ఎలా వాడాలో ఒకటికి రెండుసార్లు అడిగి తెలుసుకుంటాం.. పరగడుపున వాడాలా? లేదంటే భోజనం తర్వాత వేసుకోవాలా? అనేదీ నోట్ చేసుకుంటాం. ఇంత జాగ్రత్తగా ఉండే మనం కొన్నిసార్లు 'ఏం కాదులే' అన్న నిర్లక్ష్యంతో, ఏమరపాటుతో ఏమీ తినకుండా ఖాళీ కడుపుతోనే వీటిని తీసుకుంటుంటాం. అయితే ఈ అలక్ష్యమే ప్రాణాల మీదికి తీసుకొస్తుందని బాలీవుడ్ నటి షెఫాలీ జరీవాలా మరణం హెచ్చరిస్తోందంటున్నారు నిపుణులు. ఆమె రోజంతా ఉపవాసం ఉండి ఏం తినకుండానే యాంటీ-ఏజింగ్ మందులు ఇంజెక్షన్లు తీసుకున్నట్లు, దీంతో బిపి పడిపోయి గుండె పోటుకు గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో వివిధ రకాల మందులు వేసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరమంటున్నారు. నిపుణులు.**

**ఈ దుష్ప్రభావాలు తప్పవ!** సాధారణంగా చాలావరకు మందులను ఏదైనా తిన్న తర్వాత మాత్రమే తీసుకుంటారు! అయితే కొన్ని రకాల మందులను మాత్రం పరగడుపునే డాక్టర్ వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల శరీరం వాటిని త్వరగా గ్రహించి, సత్వర అవి పనిచేస్తాయని చెబుతారు. నిజానికి కొన్ని మాటలకే ఈ నియమం వర్తిస్తుందన్న నిపుణులు. అదే నొప్పి నివారిణులు, వాపు తగ్గించే మందులు, జ్వరాన్ని తగ్గించే మందులు, గుండె సమస్యల కోసం వాడే మందులు.. వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల కొన్నిసార్లు శరీరంలో ఇవి దుష్ప్రభావం చూపుతాయ! కడుపు ఖాళీగా ఉన్నప్పుడు వాటిని తీసుకోవడం వల్ల జీర్ణాశయ గోడలపై ప్రతికూల ప్రభావం పడుతుంది! అలాగే ఈ మందు శరీరం త్వరగా శోషించుకోవడం వల్ల.. బీపీ తగ్గడం, చక్కెర స్థాయుల్లో హెచ్చుతగ్గులు, హార్ట్‌బీట్ మార్పులు, నీరసం, అలసట, గుండె సంబంధిత సమస్యలు.. వంటి లక్షణాలు సడన్‌గా తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఇక యాంటీ ఏజింగ్ చికిత్సలు తీసుకునే వాడే మందులు, ఇంజెక్షన్లను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల వారు గుండెపోటుకు దారితీసే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాదు.. ఒక్కటి కంటే ఎక్కువ మందులను, ఇంజెక్షన్లను ఒకేసారి తీసుకోవడం కూడా ప్రమాదకరమే అంటున్నారు నిపుణులు.




**ఈ జాగ్రత్తలతో...** మనం తీసుకునే ఆహారం మన శరీరంలోని పీహెచ్ స్థాయుల్ని బ్యాలన్స్ చేస్తుంది. అలాగే మనం తీసుకున్న మందుల్ని శరీరం నెమ్మదిగా గ్రహించేలా.. ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురవకుండా రక్షిస్తుంది. అందుకే చాలావరకు మందుల్ని భోజనం చేశాకే వేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

- ఇక థైరాయిడ్ మాత్రలు మొదలైన వాటిని ఖాళీ కడుపుతో వేసుకోవడమే శ్రేయస్కరమని, అవి శరీరానికి చక్కగా పడతాయని సలహా ఇస్తున్నారు.
- అలాగే ఇష్టం వచ్చినట్లుగా కాకుండా రోజూ నిర్ణీత వేళకు మందులు వేసుకోవడమూ ముఖ్యమే!
- ఇకపై ఒక చికిత్స కోసం మందులు వాడుతూ, మరో చికిత్స తీసుకోవడం, థెరపీలు చేయించుకోవడం వల్ల వారు వాడే మందుల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపకుండా వాటిని ఎలా బ్యాలెన్స్ చేయాలో వైద్యులను అడిగి తెలుసుకోవాలి.
- ఏ ఆరోగ్య సమస్యకైనా సొంత వైద్యం పనికిరాదు. సంబంధిత డాక్టర్ను సంప్రదించి వాళ్ల సూచనలు పాటించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలూ ఎదురుకాకుండా జాగ్రత్తపడచ్చు.
- అలాగే మందులు వాడే విషయంలో కూడా సొంత నిర్ణయాలు కాకుండా. వాటిని ఎప్పుడు, ఎలా తీసుకోవాలి అనేది సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకోవాలి . వారి సలహాలను తప్పనిసరిగా పాటించాలి.

# నిద్ర కాదు కునుకు

**ఉద్యోగినుల పరిస్థితి భలే** విచిత్రంగా ఉంటుంది కదూ! మిగిలినరోజుల్లో ఇల్లు, ఆఫీసు పనులతో అలసిపోతాం. పోనీ నెల రోజుల్లో ఏమైనా విశ్రాంతి దొరుకుతుందా ఏంటి? మరుసటి వారానికి సిద్ధమవడం, ఇల్లు సర్దుకోవడం, కావాల్సినవి తెచ్చుకోవడం.. ఈ పరుగుల మధ్య సెలవు ఎలా వచ్చి పోయిందో కూడా అర్థమవడం. ఇంత ఉరుకుల పరుగుల మధ్య నిద్ర మాత్రం ఏం సరిపోతుంది. దీంతో భోజనం చేసాకో, పనితో అలసి పోయాకో ఆఫీసులో అప్పుడప్పుడూ కళ్లు మూతలు పడటం మామూలే. అలాగని నిద్రపోలేం. ఎలాగోలా ప్రయత్నిద్దామన్నా నిద్రను అపుకొంటూ చేద్దామన్నా పనీ ముందుకు సాగదు. అలాంటప్పుడు జపనీయులు ఏం చేస్తారో తెలుసా? 'ఇనెమురి'ని ప్రయత్నించారు. అంటే పడుకోవడమే కానీ ప్రస్తుతం ఉండటమని అర్థమట. అదెలాగంటారా? అలసటగా అనిపించినప్పుడు నిద్ర వస్తున్నప్పుడు కుర్చీలో వెనక్కి వాలో, ముందుకు వంగి బల్లమీద తల అన్చో పడుకోవడమే. అలాగని గాఢ నిద్రలోకి జారకూడదు. విశ్రాంతి తీసుకున్నా... పక్కనవాళ్లు పిలవగానే పలికే స్థితిలో ఉంటారు. దీన్నే ఇనెమురి అంటారు. ఈ చిన్న కునుకు మెదడుకు విశ్రాంతిని ఇవ్వడమే కాదు. ఉత్పాదకతను పెంచుతుందట. అందుకే అక్కడి కళాశాలలు, ఆఫీసుల్లో ఎవరైనా ఇలా చిన్న కునుకు వేస్తుంటే పనిచేయట్లేదు. బద్ధకి స్తున్నారు అనుకోరట. కష్టపడ్డారు. విశ్రాంతి తీసుకుంటున్నారనారట.



# జ్ఞాపకశక్తి పెరగాలంటే..



**ఒకప్పుడు పెద్దవాళ్లు** మాత్రమే మతిమరపుతో బాధపడేవారు. ఇప్పుడలా కాదు. అందరికీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దీనికి ఒత్తిడీ, ఆందోళనే ముఖ్య కారణం. యోగా, వ్యాయామాలతో చాలావరకూ ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఉత్సాహంగా పనిచేయాలంటే.. జీవనశైలి కూడా సరిగ్గా ఉండాలి. రాత్రి పదింటిలోపు పడుకుని ఉదయం ఐదింటికల్లా నిద్ర లేవాలి. దాంతో పాటు ఈ ఆహార పదార్థాలనూ క్రమం తప్పకుండా తింటుండాలి.

✦ ఆకలి తీరితే చాలనుకుని అన్నంలో పచ్చడో, రసమో కలిపి తినడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. ప్రొటీన్లు ఉన్న పప్పుధాన్యాలు తినాలి. మంచి పోషకాహారం అందితే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ✦. ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్, యాటీ ఆక్సిడెంట్స్ ఉన్న బాదం, పిస్తా, వాల్‌నట్స్, జీడిపప్పు లాంటివి తినడం వల్లమెదడులో కణాలు పాడుకావు. దాని పనితీరూ మెరుగవుతుంది. ✦. బ్రొకోలీలో మెదడుకు చాలా అవసరమైన కె-విటమిన్ విస్తారంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి తగ్గకుండా కాపాడుతుంది. ✦. నేరేడు, స్ట్రాబెర్రీస్, రేగుపండ్లు, ఉల్లి, వెల్లుల్లి, అవొకాడోల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరు బాగుండేలా చేస్తాయి. అప్పుడప్పుడూ డార్క్ చాక్లెట్ తిన్నా మెదడు పనితీరులో సమస్య రాదు. ✦ చివరగా మరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏదో తప్పదన్నట్టుగా కాకుండా. ఆస్వాదిస్తూ తినడం వల్ల ఆహారం చక్కగా వంటబడుతుంది.




## ఆసియా స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# స్వర్ణంతో చరిత్ర సృష్టించిన శ్రేయసి

**న్యూఢిల్లీ:** ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశంలోని అగ్రశ్రేణి ఇన్‌లైన్ స్కేటర్లలో ఒకరిగా ఎదిగిన శ్రేయసి జోషి సంచలన ప్రదర్శన చేసింది. దక్షి ణ కొరియాలో గురువారం జరిగిన ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇన్‌లైన్ ఫ్రీస్టైల్‌క్లాసిక్ స్లాలోమ్ ఈవెంట్‌లో శ్రేయసి జోషి స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించింది. సీనియర్ బాలికల విభాగంలో ఆమె 83.33 పాయింట్లతో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఫలితంగా 21 ఏళ్ల ఈ స్కేటర్ ఆసియా టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయురాలిగా నిలిచింది. కాగా పూణేలో జన్మించిన శ్రేయసి మరియు 9 సార్లు జాతీయ ఛాంపియన్ అయిన ఆమె సోదరి స్వరాలి చిన్న వయసులోనే స్కేటింగ్ ప్రారంభించారు. ఆరేళ్ల వయసులోనే ఈ జంట జాతీయ స్థాయిలో విజయం సాధించింది. 10 సార్లు జాతీయ ఛాంపియన్ అయిన శ్రేయసి, 2022 హాంగ్‌జౌ ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన పూణే నుండి ఏడుగురు స్కేటర్లలో ఒకరుగా ఉంది. 12 సంవత్సరాల వయస్సులో, శ్రేయసి చైనాలోని నాన్జింగ్‌లో జరిగిన 2017 ప్రపంచ రోలర్ క్రీడలలో ఫ్రీస్టైల్ మరియు స్పీడ్ స్లాలోమ్‌లలో పోటీ పడింది. ఆమె వరుసగా 20వ మరియు 22వ స్థానాల్లో నిలిచింది. శ్రేయసి మరియు ఆమె సోదరి స్వరాలి ఆగస్టు 7-17 తేదీలలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలోని చెంగ్డులో జరగనున్న 2025 ప్రపంచ క్రీడలపై దృష్టి సారించారు.



## వరల్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్..
# అనాహత్ వరుసగా మూడో విజయం

న్యూఢిల్లీ: ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ క్రీడాకారిణి అనాహత్ సింగ్ దూసుకుపోతోంది. ఈజిప్టులోని కైరోలో జరిగిన ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో అనహత్ తన ఆధిపత్య ప్రదర్శనను కొనసాగించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో సీడ్ భారత క్రీడాకారిణి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన లారా డా సిల్వాను 11-5, 11-2, 11-6 తేడాతో ఓడించి, టోర్నమెంట్‌లో వరుసగా మూడో గేమ్ విజయాన్ని నమోదు చేసింది. అంతకుముందు 17 ఏళ్ల భారత క్రీడాకారిణి మరో స్ట్రెయిట్‌గేమ్ మ్యాచ్‌లో ఫ్రెంచ్ క్రీడాకారిణి ఇనెస్ గుయోట్‌తో (11-1, 11-6, 11-1) తన రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌ను గెలుచుకుంది. మహిళల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16లో మిగిలి ఉన్న ఏకైక భారత ప్రతినిధి ఆమె. మిగిలిన నలుగురు పోటీదారులు అనికా దుబే, రుద్ర సింగ్, ఆరాధ్య పోర్వాల్ మరియు నవ్య సుందరరాజన్ రెండవ రౌండ్‌లోనే ఓడిపోయారు. అనాహత్ ఇప్పుడు పతకానికి కేవలం ఒక అడుగు దూరంలో ఉంది, ఆమె ఈజిప్టుకు చెందిన మలికా ఎల్కరాక్సీ మరియు అమెరికాకు చెందిన సమంతా జాఫీ మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడనుంది. మరోవైపు మూడో రౌండ్ మ్యాచ్‌లలో అరిహంత్ కెఎస్, యుషా నఫీస్, ఆర్యవీర్ దివాన్ అనే ముగ్గురు ఆటగాళ్లు ఓడిపోవడంతో భారత పురుషుల సింగిల్స్ ప్రచారం ముగిసింది.

# ఆసియాకప్‌లో హైవోల్టేజ్ మ్యాచ్

## పాకిస్థాన్‌తో భారత్ ఢీ.. తటస్థ వేదికల్లో ఆడేందుకు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఆసియా కప్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉండొచ్చని తెలుస్తున్నది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికలో నిర్వహించడానికి అంగీకరించింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నుంచి ఉటంకిస్తూ బీసీసీఐ సెప్టెంబర్‌లో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆసియా కప్‌ను నిర్వహించే అవకాశం ఉంది. టోర్నీలో భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉంటే ఆసియా కప్‌కు సంబంధించి కొద్దిరోజుల్లే ప్రకటన వెలువడే అవకాశం ఉందని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఆసియా కప్‌ను యూఏఈ నిర్వహిస్తున్నందున భారత జట్టు పాక్‌తోను బీసీసీఐ ఆడుతుందని ఏసీసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. ఆసియా కప్ వేదికపై చర్చించేందుకు ఏసీసీ సభ్యదేశాలన్నీ సమావేశమైన




విషయం తెలిసిందే. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్నారు. సెప్టెంబర్‌లో పక్షం రోజుల పాటు ఈ టోర్నీ జరుగనున్నది. ఇదే నెల చివరి వారం నుంచి వెస్టిండిస్‌తో భారత్ టెస్ట్ సిరీస్ ఆడనున్నది. ఢాకాలో ఏసీసీ చైర్మన్, పాకిస్తాన్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ కూడా ఈ కాంటినెంటల్ ఈవెంట్‌లో ఇండోపాక్ మ్యాచ్‌పై ప్రశ్నించగా త్వరలోనే వివరాలను ప్రకటిస్తామన్నారు. బీసీసీఐతో చర్చలు జరిపామని కొన్ని సమస్యలు త్వరలోనే కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. 25 మంది సభ్యుల్లో డైరెక్టర్‌గా కొందరు, మరికొందరు వర్చువల్‌గా పాల్గొన్నారని నఖ్వీ తెలిపారు. అయితే బీసీసీఐ ఒత్తిడి నేపథ్యంలో ఎజెండాలోని పది అంశాల్లో కేవలం రెండింటిపై మాత్రమే చర్చించినట్లు సమాచారం.




# సన్‌రైజర్స్ హైదరాబాద్ విస్తరణ

## నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ కొనుగోలు
## వరల్డ్ క్రికెట్‌లో తదుపరి అడుగు
## ఇప్పటికే సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు యజమానిగా ఉన్న కావ్య మారన్ ప్రస్తుతం తన సామ్రాజ్యాన్ని ఇంగ్లాండ్ వరకు విస్తరించారు. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు నిర్వహించే "ది హండ్రెడ్" క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ జట్టును సన్ టీవీ నెట్‌వర్క్ అధికారికంగా కొనుగోలు చేసింది. ఈ మెగా ఒప్పందం విలువ సుమారు 100.5 మిలియన్ పౌండ్లు అంటే భారత విలువలో దాదాపు రూ.1.161 కోట్లు. ఈ అతిపెద్ద కొనుగోలు ద్వారా సన్‌రైజర్స్ గ్రూప్ ప్రపంచ క్రికెట్ రంగంలో తన తదుపరి అడుగు వేసింది. నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్ జట్టు గత ఆర్థిక సంవత్సరం ఆదాయం కేవలం రూ.22 కోట్లు ( 1.89 మిలియన్లు) మాత్రమే. అయితే, సన్ టీవీ గ్రూప్ అంతకంటే 53 రెట్లు ఎక్కువ ధర చెల్లించి, అంటే రూ.1,161 కోట్లకు కొనుగోలు చేసింది. ఇది చాలామందికి ఆశ్చర్యం కలిగించినప్పటికీ, దీని వెనుక ఒక బలమైన కారణం ఉంది. ఈ జట్టు ఇప్పటికే లాభాల్లో నడుస్తోంది. అంతేకాకుండా, 100 బంతులు మాత్రమే ఉన్న "ది హండ్రెడ్" టోర్నమెంట్, ప్రపంచ వ్యాప్తంగా అభిమానులలో వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. దీని భవిష్యత్ వృద్ధిని పరిగణనలోకి తీసుకునే సన్ టీవీ ఈ పెట్టుబడిని పెట్టింది. ఈ ఒప్పందానికి సంబంధించిన అన్ని పనులు డిసెంబర్ 31, 2025 లోపు పూర్తవుతాయని ఆశిస్తున్నారు. కాగా సన్ టీవీ గ్రూపునకు క్రికెట్ జట్లను నిర్వహించడం కొత్తేమీకాదు. ఇప్పటికే ఐపీఎల్ టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును, దక్షిణాఫ్రికాలో జరిగే ఎస్ఏ20 టోర్నమెంట్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టును విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం మూడో ఖండంలో మూడో జట్టుగా నార్తర్న్ సూపర్ ఛార్జర్స్ జట్టును కొనుగోలు చేసింది. ఈ విషయంపై స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందించిన నివేదికలో క్రీడా రంగంలో మా ప్రపంచ స్థానాన్ని విస్తరించే లక్ష్యంతో ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో భాగంగా ఉన్ననార్తర్న్ ఛార్జర్స్ క్లబ్‌లో పెట్టుబడిపెట్టాం అని సన్‌టీవీ పేర్కొంది.

# చైనా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ

## క్వార్టర్ ఫైనల్స్‌కు సాత్విక్-చిరాగ్

**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్-2025 టోర్నమెంట్‌లో హెచ్ఎస్ ప్రణయ్ మళ్ళీ అస్థిరతతో ఇబ్బంది పడ్డాడు. మొదటి రౌండ్‌లో కష్టపడి గెలిచినా రెండో రౌండ్‌లో పోరాడి ఓడి నిష్క్రమించాడు. చైనాలోని చెంగ్జౌలో జరిగిన గురువారం జరిగిన రెండవ రౌండ్‌లో ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన చౌ






టియెన్ చెన్ చేతిలో 21-18, 15-21, 8-21 తేడాతో ఓడిపోయాడు. మొదటి గేమ్‌లో ప్రణయ్ బలంగా ఆడి ప్రారంభంలో 4 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించాడు, చౌ ఆలస్యంగా ఆధిక్యంలోకి వెళ్ళినప్పటికీ అతను దానిని అంతటా కొనసాగించాడు మరియు మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ గేమ్‌లో అతను చాలా గట్టి ఆరంభాన్ని పొందాడు, ఇద్దరు ఆటగాళ్లు దగ్గరగా ఉండటంతో స్కోరు 13-13తో సమంగా ఉంది. అయితే, ప్రణయ్ ఆ తర్వాత వరుసగా ఆరు పాయింట్లు కోల్పోయాడు. ఇది ఆట వేగాన్ని పూర్తిగా మార్చివేసింది. ఈ మ్యాచ్ నిర్ణయాత్మక మ్యాచ్‌లోకి ప్రవేశించింది, ప్రపంచ 6వ నంబర్ ఆటగాడు చౌ, రెండు తీవ్రమైన మరియు హోరాహోరీగా జరిగిన ఆటల తర్వాత ప్రణయ్ ఇబ్బందులు పడటంతో అతనిపై సులభంగా గెలిచాడు. ఇక చివరి సూపర్ 1000 టోర్నమెంట్ ఆఫ్ ది ఇయర్, చైనా ఓపెన్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. 16వ రౌండ్ పోరులో సాత్విక్ మరియు చిరాగ్ ద్వయం 21-19, 21-19 తేడాతో ఇండోనేషియాకు చెందిన ఉన్నత శ్రేణి జంట లియో కర్నాండో మరియు బాగాస్ మోలానాపై వరుస గేమ్‌లను గెలుచుకుంది. గత నెలలో ఇండోనేషియా ఓపెన్ మొదటి రౌండ్ మ్యాచ్‌లో లియో మరియు బాగాస్‌లపై విజయం సాధించిన తర్వాత భారత జంటకు ఇది వరుసగా రెండో విజయం.



# ఇండో-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

## ఫార్మా, వ్యవసాయం, వస్త్ర పరిశ్రమకు ఎంతోమేలు!

**లండన్,జూలై 24:** బ్రిటన్ భారత్‌లమద్య జరిగిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో వ్యవసాయం, ఫార్మారంగాలకు మంచి బూస్ట్ లభిస్తుందని మార్కెట్‌నిపుణుల అంచనా. రెండుదేశాలమధ్య ఆర్థికపరస్పర భాగస్వామ్యంకోసం స్వేఛ్ఛా విపణి వాణిజ్యఒప్పందంపై ఇరువురుప్రధానులు నరేంద్రమోడీ,కీర్ స్టార్మర్లు సంతకాలుచేసారు. అధికారికంగా గురువారమే ఈ పత్రాలు విడుదలయ్యాయి. కొన్నేళ్లపాటు సమగ్ర చర్చలు సంప్రదింపులు జరిపిన తర్వాత నరేంద్రమోడీ చొరవతో ఈ ఒప్పందం కార్యరూపంలోకి వచ్చింది. భారత ఫార్మారంగం ఈ ఒప్పందంతో భారీ ప్రయోజనాలు రాబట్టుకుంటుందని అంచనా.

స్వల్పస్థాయిలో మాత్రమే సుంకాలుంటాయి. భారత ఫార్మా ఎగుమతులు ప్రస్తుతం బ్రిటన్‌కు 100 కోట్ల డాలర్లుగా ఉనానయి. అలాగే యుకె దిగుమతులు 30 బిలియన్ డాలర్ల విలువైనవి ఉన్నాయి. జనరిక్స్, మెడ్‌టెక్ విభాగాల్లో ఈసుంకాల తొలగింపులవల్ల ఫార్మారంగానికి భారీ ప్రయోజనం చేకూరుతుందని అంచనా. ఇక వ్యవసాయ రంగం పరంగా 95శాతం డ్యూటీ ఫ్రీ విభాగంలోకి వస్తాయి. ఆహార గింజ ఉత్పత్తులు అంటే పసుపు, మిరియాలు, యాలకులు, మామిడి గుజ్జు, జలచరాల ఉత్పత్తులు ష్రింప్, తునా రొయ్యలు, చేపల ఉత్పత్తులకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. ఈ ఒప్పందం వల్ల భారత్‌నుంచి వ్యవసాయ ఎగుమతులు పెరుగుతాయి. వచ్చే మూడేళ్లలోనే 20శాతంపెరుగుతాయని అంచనా. అంతేకాకుం బనారసి, చందేరి వారసత్వ ఉత్పత్తులు, వస్త్రాలు వంటివాటికి పూర్తి స్థాయిలోమేలుజరుగుతుంది. చేతివృత్తులు, హస్తకళల తయారీలకు మంచి ప్రయోజనమని చెపుతున్నారు. ఇక వస్త్రపరిశ్రమలకు ఈ సుంకాల భారం తగ్గుతుంది. అంతకుముందు 12శాతంగా ఉన్న సుంకాలు పూర్తిగా తొలగించారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు కొంతమేర పోటీ ఇచ్చినప్పటికీ ఈ సుంకాల తొలగింపుతో భారత్‌కు ఎంతోమేలు జరుగుతున్నది. అలాగే ఆభరణాల రంగానికి భారీ ఊతం లభించింఇ. భారత జ్యూయెలరీ రంగానికిసుంకాల సడలింపులు ఉన్నాయి. వచ్చే రెండుమూడేళ్లకుగాను ఎగుమతులు రెట్టింపు అవుతాయని అంచనా. 3బిలియన్ డాలర్ల ఆభరణాలను సాలీనా యుకె దిగుమతిచేసుకుంటున్నది. ప్రస్తుతం 941 మిలియన్ డాలర్లుగా ఈ ఆభరణాల ఎగుమతులు ఉంటాయని అంచనా. ఇక స్కాచ్ విస్కీ ధరలు కూడా తగ్గుతాయి. భారత్‌కు ఎక్కువగా బ్రిటన్‌తయారీ స్కాచ్ వస్తుంది. దీనివల్ల భారత్‌లో ధరలు తగ్గే అవకాశం ఉంది. అలాగే ఎక్సైజ్ రాబడులుకూడా పెరుగుతాయని అంచనా. వచ్చే 12 నెలల్లో వీటి ధరలు తగ్గి అన్ని వర్గాలకు స్కాచ్ అందుబాటులోకి వస్తుందని అంచనా. ఇక భారత్ ఎగుమతిమార్కెట్‌కు బ్రిటన్ కూడా తోడు కావడంతో సేవలరంగానికి మంచి ఊతం లభిస్తుంది. భారతీయ ఐటి, ఫైనాన్స్, విద్య ఇతర సేవారంగా నిపుణులకు యుకెలో మంచి మార్కెట్ లభిస్తుంది. డిజిటల్ సేవల్లో భారత్ ఇప్పటికే ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది. భారతీయ చెఫ్‌లు, యోగా శిక్షకులు, సంగీతకారులు యుకె జాబ్ మార్కెట్‌కు సులువుగా చేరుకోగలుగుతారని నిపుణుల అంచనా.

## బజాజ్ ఫైనాన్స్‌కు నికరవడ్డీ
# ఆదాయం బూస్ట్!

**ముంబయి,జూలై 24:** బజాజ్‌ఫైనాన్స్‌కు తొలిత్రైమాసికంలో నికరవడ్డీ ఆదాయం భారీవృద్ధిని నమోదుచేసింది. 22శాతం వృద్ధితో మొత్తం నికర లాభం రూ.4765 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ గురువారం ప్రకటించింది. మార్చితోముగిసిన తొలిత్రైమాసికంలో గత ఏడాది 3940 కోట్లుమాత్రమే ఆర్జించింది. అదే జూన్‌త్రైమాసికంలో 22శాతం పెరిగి 10,227 కోట్లు ఆర్జించింది.గత త్రైమాసికంలో 8910 కోట్లు ఆర్జించింది. స్థిరాస్తిప్రమాణాలు మాత్రం క్షీణించాయి. స్థూల నిరర్థక ఆస్తులు 1.03శాతంగా ఉంటే గత త్రైమాసికంలో 0.96శాతం మాత్రమే ఉన్నాయి. నికర నిరర్థక ఆస్తులు 0.5శాతంగా ఉన్నాయి. గత త్రైమాసికంతోపోలిస్తే స్వల్పంగాపెరిగాయి. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన బజాజ్‌ఫైనాన్స్ ఈ త్రైమాసికంలో కేటాయింపులు 26శాతంపెరిగి 2120 కోట్లుగా ఉన్నాయి. క్రమానుగతంగా 2300 కోట్లవరకూ ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది.




ప్రస్తుత నిర్వహణలో ఉన్న బజాజ్‌ఫైనాన్స్ ఆస్తులు 25శాతంపెరిగి 4.41 లక్షలకోట్లకు పెరిగాయి. పెరుగుదలకు ఎక్కువగా తనఖా ఆస్తులు వాటా ఎక్కువ ఉంది. 1.09 లక్షలకోట్లు ఇవే ఉన్నాయి. పట్టణ బిజినెస్ రుణాలు 29శాతంపెరిగి 71,628 కోట్లకు చేరాయి. ఎస్ఎంఇ రుణపరపతి కూడా 29శాతంపెరిగి 40,791 కోట్లకు చేరింది. త్రీవీలర్‌ఫైనాన్స్ 20శాతం క్షీణించి 19,689 కోట్లుగా ఉంటే గ్రామీణప్రాంతాల్లో బి2సి రుణాలు 20శాతంపెరిగి 17,770 కోట్లకు చేరాయి. కార్లరుణాలు 44శాతంపెరిగి 8710 కోట్లకు చేరాయి. బంగారం తాకట్టు రుణాలుకూడా 82శాతంపెరిగి 5494 కోట్లవరకూ ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. నాన్‌బ్యాంక్ సంస్థ అయిన బజాజ్‌ఫైనాన్స్‌లో డిపాజిట్లు కూడా 15శాతంపెరిగి 72,109 కోట్లకు చేరాయి.

## వాణిజ్యం




# కేంద్రానికి ఎల్ఐసి డివిడెండ్ రూ.7324 కోట్లు

**న్యూఢిల్లీ,జూలై 24:** ప్రభుత్వరంగంలోని జీవితభీమా సంస్థనుంచి కేంద్ర ప్రభుత్వానికి ఈఏడాది 7324 కోట్లరూపాయలు డివిడెండ్‌రూపంలో అందుతున్నది. దేశంలోనే అతిపెద్ద బీమా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఈమేరకు ప్రబుత్వంనికి ప్రతి వాటాకు 12రూపాయలుచొప్పున డివిడెండ్ ఇవ్వాలనినిర్ణయించింది. 2025 మార్చి 31వ తేదీతోముగిసే ఆర్తికసంవత్సరానికిగాను ఈ డివిడెండ్ అందుతుంది. అయితే కార్పొరేషన్ సర్వసభ్యసమావేశంలో ఆమోదం పొందాల్సి ఉంది.

ఆగస్టు 26వ తేదీ ఎల్ఐసి సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదికి చ్చింది. అలాగే అర్హులైన వాటాదారులకు జులై 25వతేదీ గడువుతేదీగా డివిడెండ్‌చెల్లింపునకు నిర్ణయించింది. అర్హులైన వాటాదారులందరూ ప్రతి వాటాకు 12రూపాయలుచొప్పున డివిడెండ్ పొందుతారు. బిఎస్ఇవద్ద అందుబాటులో ఉన్న గణాంకాలను పరిశీలిస్తే కేంద్రానికి ఎల్ఐసిలో 96.50శాతం షేర్లు ఉన్నాయి. అంటే 6,10,36,22,781 ఈక్విటీ వాటాలు కేంద్రానికి ఉన్నట్లు తెలిసిందే. ఇపుడు ఈ వాటాలన్నింటినీ కలిపి గణించి మొత్తం డివిడెండ్‌రూపంలో రూ.7324 కోట్లు అందించేందుకు ఎల్ఐసి నిర్ణయించింది.

# ది ఎగ్జిక్యూటివ్ ఇండియా రూ.2600 కోట్ల నిధుల సమీకరణ

**బెంగళూరు,జూలై 24:** బెంగళూరుకేంద్రంగాపనిచేస్తున్న ది ఎగ్జిక్యూటివ్ సెంటర్ కంపెనీ తాజాగా 2600 కోట్లరూపాయలు నిధులు సమీకరటించాలని నిర్ణయించింది. ఈమేరకు సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో లిస్టింగ్‌చేసేందుకు కూడా కంపెని నిర్ణయించింది. టెక్ అబూదాబిలో ఈ నిధులను పెట్టుబడులుగాపెట్టాలని, కంపెనీకి అనుబంధంగా దుబాయి యూనిట్ పనిచేస్తున్నందున మరింత విస్తరణకు ఈనిధులు వెచ్చించాలని నిర్ణయించింది. టిఇసి సింగపూర్(ఎస్‌జిపి), టెక్‌దుబాయి, రెండు అనుబంధ సంస్థలు కూడా ముందు టెక్ సింగపూర్‌పరిధిలోనే పనిచేస్తున్నాయి. కోటక్ మహీంద్ర క్యాపిటల్‌కంపెనీ, ఐసిఐసిఐ సెకూనయరిటీస్, నోమురా ఫైనాన్షియల్ అడ్వయిజరీ సెక్యూరిటీస్, సంస్థలు బుక్‌రన్నింగ్ లీడ్‌మేనే జర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఆఫర్‌ఫర్‌సేల్ కంపెనీపరంగా ఇప్పటివరకూ వెల్లడికాలేదు. అయితే సెబీకి మాత్రం దరఖాస్తుచేసింది. కొన్ని ప్రత్యేక సెక్యూరిటీలనున జారీచేసి ప్రాధాన్యతా ఆఫర్ లేదా నిర్దేశిత మరే ఇతర విధానం లో అయినా సరే 5200 మిలియన్ రూపాయలు సమీకరిం చేందుకు నిర్ణయించింది. అయితే డిఆర్ఎహెచ్‌పితోపాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలవద్దకూడా దాఖలుచేసింది. ఐపిఒ ప్లేస్‌మెంట్‌కకు ముందస్తుప్రక్రియగానే కంపెనీ చెపుతోంది. కంపెనీ ఎండి మనిష్ ఖేడియా మాట్లాడుతూ వచ్చే మూడేళ్లలో గణనీయమైన వృద్ధిని సాధిస్తామని, 25నుంచి 30 శాతం సిఎజిఆర్‌సాధించగలమని చెపుతున్నారు. ప్రస్తుతం 18నుంచి 20శాతం వృద్ధిసాధించామని, అదనంగా మా పెట్టుబడులను ఈ కాలంలో మరింతగా పెంచుకుంటామని ఎండి వెల్లడించారు. కంపెనీ ప్రీమియం ఫ్లెక్సిబుల్ స్పేస్ సొల్యూషన్స్‌ను అందిస్తోంది. భారత్; సింగపూర్; మధ్యప్రాచ్యం, దుబాయి, అబూదుబాయి, యుఎఇ, ఆసియా, ఇండోనేసియాలోనిజకార్తా, వియత్నంలోని హోచిమిన్‌సిటీ, ఫిలిప్పైన్స్‌లోని మనిలా, శ్రీలంకలోని కొలంబో నగరాల్లో ప్రీమియం స్పేస్ వాణిజ్యకార్యకలాపాలునిర్వహిస్తోంది.





# అదానీ నికరలాభం రూ. 512.48 కోట్లు

**ముంబయి,జూలై 24:** ఆదానిఎనర్జీ సొల్యూషన్స్ తొలిత్రైమాసికంలో 512.48 కోట్ల నికరలాభం నమోదుచేసింది. గత ఏడాది ఇదేకాలానికి 823.92 కోట్లునష్టం చవిచూసిన కంపెనీ క్రమేపీ కోలుకుంది. అయితే లాభం మాత్రం వార్షిక పద్ధతిలోచూస్తే 20.8శాతం తగ్గింది. నాలుగోత్రైఆమిసంలో 647.15 కోట్లుగా ఉన్నట్లు తేలింది. లావాదేవీలద్వారా కంపెనీల రాబడులు 26.78శాతంపెరిగి 6819.28 కోట్లకు చేరాయి. ఇదే తొలిత్రైమాసికం వరకూ చూస్తే 5378.55 కోట్లుగా ఉంది. గతనాలుగోత్రైమాసికంలో 6347.58 కోట్ల నుంచి 7.4శాతంపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ ఖర్చులు తొలిత్రైమాసికంలో 32శాతంపెరిగి 5863.55 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదేకాలంలోచూస్తే 4443 కోట్లు కాగా నాలుగోత్రైమాసికంలో 5411.6కోట్లుగా ఉన్నాయి. అంటే 8.35శాతంపెరిగాయి. పన్నులచెల్లింపులకు ముందు రాబడులు 14శాతంపెరిగి 2017 కోట్లుగా ఉన్నాయి. తొలిత్రైమాసికంలో ఆదాని ఎనర్జీ మూడు ట్రాన్స్‌మిషన్‌ప్రాజెక్టులను ప్రారంభించింది. ఖావ్‌డా ఫేజ్2 పార్ట్-ఎ గురజాత్, ఖావ్‌డా పూలింగ్‌స్టేషన్‌వన్; కెపిఎస్‌వన్, సంగోడ్ (రాజస్థాన్)లలో ప్లాంట్లను ప్రారంభించినట్లు వెల్లడించింది. అలాగే తాలేగాంవ్‌లైన్‌లో కొత్త ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకూడా ప్రస్తుతం పూర్తికావచ్చే దశలో ఉంది. దీనితో కంపెనీ ఆర్డర్‌బుక్ 59,304 కోట్లుగా ఉంది. ఆదాని ఎనర్జీ సొల్యూషన్స్ 849.4 చొప్పున బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. ప్రతిషేరుకు రాబడి రూ.4.27గా కంపెనీ గణించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.